నవతెలంగాణ
హైదరాబాద్
మంగళవారం 06 జూన్ 2023

కథా తిలకం గ్రంథావిష్కరణ



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

సాహితీ భారతికి నుదుట దిద్దిన తిల కంలా కథా తిలకం గ్రంథం ఉందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు డాక్టర్ కేవీ.రమణాచారి అన్నారు. సుల్తాన్ బజార్ లోని శ్రీకృష్ణ దేవరాయ తెలుగు భాషా నిలయంలో నవ్య సాహితీ సమితి నిర్వహణలో జరిగిన ప్రముఖ రచయిత కుంతిపురం కౌడిన్య తిలక్ రచించిన కథా తిలకం గ్రంథావిష్కరణ కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా కేవీ రమణాచారి హాజరై గ్రంథాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. కథా తిలకం గ్రంథంలో గాఢిత, సాంద్రత వస్తు వైవిధ్యంతో పాటు రచయిత కథా కథనం చాలా గొప్పగా ఉందన్నారు. డాక్టర్ ఆచార్య ఫణీంద్ర, నవోదయ విద్యాలయాల సంస్థల డిప్యూటీ కమిషనర్ గోపాల కృష్ణ, దత్తాత్రేయ శర్మ, జానకి, శైలజ, విజయ్కు మార్, లక్ష్మీమానస, హరినాథబాబు పాల్గొన్నారు.

రవీంద్రనగర్‌లో కార్పొరేటర్ పర్యటన



నవతెలంగాణ-ఓయూ

హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ డివిజన్ సాయి చిత్ర నగర్ రవీంద్ర నగర్‌లో సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా డివిజన్‌లో జరుగుతున్న మంచినీటి పైపులైను, రోడ్డు పనులు సాయిచిత్ర నగర్‌లోని వరదనీటి కాలువను పరిశీలించారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని పనులను త్వరగా పూర్తి చేయాలనీ, ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలనీ, నాణ్యతా ప్రమాణాలు పాటించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎండబ్ల్యూఎస్ ఏఈ ఆసిఫ్ అలీ, జీహెచ్ఎంసీ ఏఈ సాయి కిరణ్, బీజేపీ సీనియర్ నాయకులు సంజయ్ పటేల్, వేములకొండ వెంకన్న గౌడ్, స్థానికులు పాల్గొన్నారు.

ఇన్సెంటివ్ ఇస్తలేరు

- పాడి రైతుల ఆందోళన



నవతెలంగాణ-ఓయూ

రాష్ట్ర ప్రభుత్వం పాడి రైతులు, పాల ఉత్పత్తిదారులపై వివక్ష చూపుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక పక్క రాష్ట్ర ప్రభుత్వం గొప్పగా అవతరణ దినోత్సవం జరుపుకుంటున్న వేళ పాడి రైతులు ధర్నాకు దిగటం శోచనీయం. రాష్ట్ర ప్రభుత్వం ఇన్ సెంటివ్ కొన్నేండ్లుగా చెల్లించక పోవడంతో గత్యంతరం లేక ధర్నా చేపట్టామని పాడి రైతులు చెబుతున్నారు. రాష్ట్రంలో సుమారు 25.82 లక్షల కుటుంబాలు విజయ డెయిరీపై ఆధారపడి జీవనోపాధి పొందుతున్నారు. గతంతో పోలిస్తే మార్కెట్‌లో ధరలు పెరిగాయి. పశుపోషణ, దాణా ఖర్చులు విపరీతంగా పెరిగాయి. దీంతో విజయ డెయిరీకి పాలు సరఫరా చేస్తున్న పాడి రైతులకు పెట్టుబడి పెద్ద సమస్యగా మారింది.

ఇన్ సెంటివ్స్ లేదు

మారిన పరిస్థితుల నేపథ్యంలో తాము సరఫరా చేస్తున్న పాలపై ప్రోత్సహకాలను పెంచాలని రైతులు ఆందోళనలు చేపట్టగా లీటరు పాలపై రూ.4 ఇన్సెంటివ్ ఇస్తామని 2014లో సీఎం కేసీఆర్ ప్రకటించారు. ఇది కేవలం రెండేళ్ల వరకు అనగా 2016 వరకు మాత్రమే కొనసాగింది. 2016 వరకు విజయ డెయిరీ ప్రతి 15 రోజులకోసారి పాల బిల్లుతో కలిపి రైతులకు చెల్లించింది. తర్వాత నెలకోసారి రైతులకు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమచేస్తామన్న విజయ డెయిరీ అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోలేదు. దీంతో ప్రోత్సాహకాలు నిలిచిపోయాయి. దీనిపై పాడి రైతులు పలుమార్లు అధికారులను విన్నవించినా ఫలితం లేకపోవడంతో ఆందోళనకు దిగారు. ఈ ఆందోళనకు స్పందించిన అధికారులు 2016 నుంచి 2020 డిసెంబరు వరకు కొద్ది మంది రైతుల ఖాతాల్లో మాత్రమే ఇన్సెంటివ్ డబ్బులు జమచేశారు. ఇన్సెంటివ్ డబ్బులు తమ బ్యాంకు ఖాతాల్లో జమ కాని రైతులు ఆయా జిల్లాల్లోని విజయ డెయిరీ పాల సేకరణ కేంద్రాలకు ఫిర్యాదు చేశారు. పాల కేంద్రాల వద్దకు వెళ్లి అడిగితే బ్యాంకు ఖాతాలో ఇన్సెంటివ్ డబ్బులు జమ అయ్యాయని అధికారులు చెబుతూ రైతులను తిరిగి పంపించేశారు. అధికారుల చుట్టూ నెలల తరబడి ప్రదక్షిణలు చేసినా ఫలితం రాలేదు. ఎవరెవరికి ఎన్ని డబ్బులు బ్యాంకు ఖాతాల్లో జమ చేశారనే సమాచారంతో కూడిన జాబితాను ఇవ్వాలని అధికారులను కోరినా ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 2021 జనవరి నుంచి ఇప్పటి వరకు రైతులకు ఇన్సెంటివ్ చెల్లించడం లేదు. దీంతో చాలా మంది రైతులు గత్యంతరం ప్రయివేటు డెయిరీలను ఆశ్రయిస్తున్నట్టు చెప్పారు. ప్రయివేటు డెయిరీలతో పోలిస్తే ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహకాలు తక్కువే అని రైతులు చెబుతున్నారు. విజయ డెయిరీ పాడి రైతులకు లీటరుపై రూ.4 ఇన్సెంటివ్ ఇస్తుంటే అదే ప్రయివేటు డెయిరీలు రూ.7 ఇన్సెంటివ్ చెల్లిస్తున్నాయి. ప్రయివేటు డెయిరీలు గేదెలు, ఆవులను కొనుగోలు చేసేందుకు అవసరమైన రుణ సదుపాయాలు కల్పిస్తుండగా, విజయ డెయిరీలో మాత్రం ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవడం లేదంటున్నారు. పాడి రైతులకు ప్రయివేటు డెయిరీలలో రూ.10లక్షల బీమా సదుపాయం ఉంటే ఇక్కడ మాత్రం ఆ సదుపాయాల్లేవని రైతులు చెబుతున్నారు. తమకు కూడా "రైతుబీమా" సౌకర్యంతో పాటు" ప్రమాద బీమాకు రూ.10 లక్షల సౌకర్యం" ఎక్కువగా పాలు పోసే రైతులకు బోనస్ కల్పించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. అవసరం ఉన్నచోట పాల సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని పాడి రైతులు కోరుతున్నారు. వీటితో పాటు పశువుల ఆరోగ్య సమస్యల తక్షణ పరిష్కారానికి వెటర్నరీ అంబులెన్స్, డాక్టర్స్ సేవలను కల్పించాలని కోరారు. ఈ సౌకర్యాలు లేకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నామనీ, సుదూర ప్రాంతాలకు వైద్యం కోసం వెళ్తున్నట్టు రైతులు చెబుతున్నారు.

ఇన్‌సెంటివ్ వెంటనే విడుదల చేయాలి



2020 డిసెంబరు నుంచి మాకు రావాల్సిన ఇన్‌సెంటివ్ ఇవ్వడం లేదు. పశువులు, పాడి రైతులకు ఇన్సూరెన్స్ సౌకర్యం, పాడిరైతు బీమా కల్పించాలి. **వి.రాజయ్య, మంచిర్యాల జిల్లా, రామకృష్ణాపురం, పాడి రైతు**

ప్రభుత్వం స్పదించకకుంటే ఉద్యమిస్తాం



రాష్ట్ర ప్రభుత్వం ఇక జాప్యం చేయకుండా వెంటనే పాడి రైతులకు రావాల్సిన ఇన్‌సెంటివ్స్ ఇవ్వాలి. పశువులకు 50శాతం సబ్సిడీతో పాటు పాడి రైతులకు సబ్సిడీలు ఇవ్వాలి. తగిన సంఖ్యలో పాల సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేయాలి. పెండింగ్‌లో ఉన్న బిల్స్ వెంటనే విడుదల చేయకుంటే ఉద్యమిస్తాం.
తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి టి.సాగర్

కాలేజీ బీసీ విద్యార్థులకు పూర్తి ఫీజుల స్కీం పునరుద్ధరించాలి



- ఫీజు బకాయిలు రూ.5 వేల కోట్లను వెంటనే విడుదల చేయాలి
- కార్పొరేట్ కాలేజీలను నిషేధించాలి
- బీసీ కాలేజీ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలి
- రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్

నవతెలంగాణ-అంబర్‌పేట

ఇంజినీరింగ్, మెడిసిన్, పీజీ కోర్సులు చదివే బీసీ విద్యార్థుల మొత్తం ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కీంను పునరుద్ధించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో సోమవారం కాచిగూడలో విద్యార్థి సంఘం కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ రెండేండ్లుగా ఫీజుల బకాయిలు రూ.5 వేల కోట్లు వెంటనే విడుదల చేయాలనీ, కాలేజీ కోర్సులు చదివే బీసీ విద్యార్థుల ఫీజు స్కీంను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. 2008లో బీసీ సంక్షేమ సంఘం పోరాడి ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కీంను ప్రవేశపెట్టినప్పుడు కాలేజీ కోర్సుల మొత్తం ఫీజును మంజూరు చేసే విధంగా ప్రభుత్వం జీఓ నెం.18 జారీ చేశారని ఆయన గుర్తు చేశారు. 2013 వరకు పూర్తి ఫీజులు మంజూరు చేశారనీ, ఇంజినీరింగ్, మెడిసిన్, ఎంబీఏ, ఎంసీఏ, పీజీ, డిగ్రీ తదితర కోర్సుల మొత్తం ట్యూషన్, స్పెషల్ ఫీజులు ప్రభుత్వం భరించేదనీ, 2014లో ప్రభుత్వం పూర్తి ఫీజు స్కీముకు పరిమితులు విధిస్తూ ఇంజినీరింగ్ కు రూ.35 వేలు మాత్రమే మంజూరు చేస్తామనీ, ఇతర కోర్సులకు పరిమితి విధిస్తూ జీఓలో మార్పులు చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇంజినీరింగ్, ఎంబీఏ, ఎంసీఏ కాలేజీల్లో రూ.35 వేల కంటే ఎక్కువ, పీజీకి రూ.20 వేల కంటే ఎక్కువ, డిగ్రీకి రూ.10 వేల కంటే ఎక్కువ ఫీజు పెంచారని తెలిపారు. పెంచిన ఫీజు చెల్లించలేక బీసీ విద్యార్థులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంజినీరింగ్‌లో రూ.35 వేల కంటే ఎక్కువ ఉన్న ఫీజును చెల్లించే ఆర్థిక స్తోమత లేక, అప్పులు పుట్టక వేలాది మంది బీసీ విద్యార్థులు చదువు మానుకుంటున్నారని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు పూర్తి ఫీజు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తుందనీ, మైనార్టీ ముస్లింలకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి ఫీజు మంజూరు చేస్తూ జీఓ జారీ చేశారని గుర్తు చేశారు. బీసీలు ఉద్యమాలు చేస్తుంటే బీసీ విద్యార్థులకు పూర్తి ఫీజు మంజూరు చేయడానికి ప్రభుత్వం ముందుకు రావడం లేదనీ, పూర్తి ఫీజు మంజూరు చేస్తే అదనంగా రూ.150 కోట్ల కంటే ఎక్కువ ఖర్చు రాదన్నారు. ఇతర కులాలకు పూర్తి ఫీజు మంజూరు చేస్తూ కేవలం బీసీ విద్యార్థులకు మంజూరు చేయకపోవడం అన్యాయం అన్నారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, తెలంగాణ నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీల వెంకటేష్, విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల రామకృష్ణ, సంఘం నాయకులు జి.అంజి, సతీష్, సుధాకర్, మోడీ రాందేవ్, నరసింహ, నిఖిల్, నరేష్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

మేలు చేయాలనే ఆలోచన ఉంటే ఏదైనా సాధ్యమే

- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



నవతెలంగాణ-అంబర్‌పేట

ప్రజలకు మేలు చేయాలనే ఆలోచన పాలకులకు ఉంటే ఏదైనా సాధ్యమేననీ, ఈ విషయాన్ని సీఎం కేసీఆర్ రుజువు చేశారని రాష్ట్ర పశుసంవర్థక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సోమవారం అంబర్‌పేట నియోజకవర్గ పరిధిలోని క్రౌన్ ఫంక్షన్ హాల్‌లో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అమోస్ కుమార్‌తో కలిసి పాల్గొన్నారు. ముందుగా మంత్రి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సమావేశానికి ముందు ఆదివారం ఒడిస్సాలో జరిగిన రైలు ప్రమాదంలో మృతి చెందిన వారికి సంతాప సూచకంగా 2 నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యుత్ సమస్య తీవ్రంగా ఉన్నప్పటికీ పరిష్కరించాలనే ఆలోచన చేయలేదన్నారు. ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తర్వాత సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో ఒక విజన్‌తో అనేక చర్యలను చేపట్టి రాష్ట్ర అవసరాలకు సరిపడా విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తూ రాష్ట్రంలో విద్యుత్ సమస్య లేకుండా చేసినట్టు తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా వ్యవసాయానికి 24 గంటల పాటు ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తున్నట్టు తెలిపారు. రాష్ట్రం, దేశంలో వనరులు ఉన్నప్పటికీ 65 ఏండ్ల కాలంలో ఉన్న పాలకులకు ప్రజా సమస్యలపై కనీస అవగాహన, పట్టింపు లేని కారణంగానే ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. వృథాగా సముద్రంలో కలుస్తున్న గోదావరి జలాలను సద్వినియోగం చేసుకోనేందుకే దేశంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కాళేశ్వరంను నిర్మించినట్టు చెప్పారు. ఈ ప్రాజెక్టుతో లక్షలాది ఎకరాల భూమి సాగులోకి వచ్చిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్‌లు విజయ్ కుమార్ గౌడ్, దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్, ఆర్డీఓ వెంకటేశ్వర్లు, ట్రాన్స్ కో సీజీఎం నరసింహ స్వామి, ఎస్ఈ బ్రహ్మం, డీఈ కమల్ కుమార్, ఏడీ శ్రీనివాస్, ఏఈలు సంతోష్, శ్రీనివాస్, స్థానిక నాయకులు పులిజాల గెల్వయ్య, మొర శ్రీరాములు ముదిరాజ్, నరసింహారెడ్డి, కనివేట నర్సింగ్ రావు, రమేష్ నాయక్, మహేష్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

రేషన్ కోసం ఎదురు చూపులు



నవతెలంగాణ-ధూల్‌పేట్

నెల ప్రారంభమై 5 రోజులు కావస్తున్నా రేషన్ దుకాణాల తెరుచుకోవడం లేదు. రేషన్ బియ్యంపై ఆధారపడే వారు రేషన్ కోసం ఎదురుచూస్తున్నారు. రోజూ రేషన్ దుకాణం తీరుస్తారెమోనని వినియోగదారులు దుకాణాల చుట్టూ ప్రదర్శణలు చేస్తున్నారు. రేషన్ డీలర్లకు అడిగితే స్ట్రైక్‌లో ఉన్నామని చెబుతున్నారు. ప్రభుత్వం రేషన్ డీలర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సమ్మె చేస్తున్నట్టు పలువురు డీలర్లు పేర్కొంటున్నారు. రేషన్ సరఫరా ఆన్‌లైన్‌లో సరఫరా చేస్తున్నా ప్రభుత్వం డీలర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని ప్రకటించి నేటికీ పట్టించుకోవడం లేదన్నారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా డీలర్లు ఏకమై గత నెలలో తమ సమస్యలు పరిష్కరించకపోతే జూన్ లో సమ్మెకు వెళ్తామని సమ్మె పత్రాన్ని ప్రభుత్వానికి అందజేసినట్టు డీలర్లు పేర్కొంటున్నారు. డీలర్ల సమ్మెతో రేషన్ వినియోదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. వెంటనే రేషన్ సరుకులు ఇచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వినియోదారులు కోరుతున్నారు.

'డయాబెటీస్ కేర్ ఎట్ హెూమ్ ప్రారంభించడం హర్షనీయం'



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

మధుమేహం ఉన్న వ్యక్తుల కోసం ఐడియా క్లినిక్స్ డయాబెటీస్ కేర్ ఎట్ హెూమ్‌ను ప్రారంభించడం శుభ హర్షనీయం అని మాజీ ఎమ్మెల్యే, లోక్ సత్తా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ జయప్రకాష్ నారాయణ అన్నారు. సోమవారం ఇనిస్టిట్యూట్ ఫర్ డయాబెటిక్ ఎండోక్రినాలజీ అండ్ అడిపోసిటీ (ఐడిఇఎ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సదస్సులో ఆయన మాట్లాడారు. హైదరాబాద్ నగరంలో ఐడియా క్లినిక్స్ వైద్యుల ఈ వినూత్న విధానంతో మధుమేహ సంరక్షణలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడం శుభ పరిణామం అన్నారు. ప్రభుత్వాల నిర్లక్ష్య ధోరణి వల్ల దేశంలో చాలా మంది రోగులకు ఆరోగ్య సంరక్షణ అంతు చిక్కనిదిగా మారుతోందన్నారు. ఐడియా ప్రతినిధులు మాట్లాడుతూ భారత్‌లో చాలా మంది మధ్య తరగతి ప్రభుత్వ హాస్పిటళ్లను వదిలి వేస్తున్నప్పటికీ, ప్రైవేట్ హాస్పిటల్ కేర్ ఎక్కువ మంది ఆరోగ్య బీమా లేకుండా తక్కువ ఖర్చుతో కూడుకుందన్నారు. ఐడియా క్లినిక్స్ వైద్యుల గృహ సంరక్షణ బృందం ఖచ్చితమైన రోగ నిర్ధారణలను అందిస్తుందన్నారు. మందులను సూచించి, నిపుణులైన వైద్య సలహాలను అందజేస్తుందన్నారు. మధుమేహం, హైపర్‌టెన్షన్ వంటి దీర్ఘకాలిక వ్యాధులు, జ్వరాలు, గ్యాస్ట్రో ఎంటిరైటీస్, ఆర్థరైటిస్, పోస్ట్-ఆపరేటివ్, పాలియేటివ్ కేర్‌తో సహా ఇతర బాధాకరమైన పరిస్థితులను పరిష్కరించేందుకు వైద్య బృందం సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ రామాంజనేయులు, ప్రొఫెసర్ డాక్టర్ రాకేష్ సహాయ, డాక్టర్ శ్యామ్ కలవలపల్లి పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎంపీ బ్రిజ్ భూషణ్ సింగ్ శవయాత్ర



నవతెలంగాణ-ముషీరాబాద్

బీజేపీ బ్రిజ్ భూషణ్ శరన్ సింగ్‌ను వెంటనే అరెస్టు చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు శనిగారపు రజనీకాంత్ డిమాండ్ చేశారు. సోమవారం ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ శవయాత్ర నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన శనిగారపు రజనీకాంత్ మాట్లాడుతూ రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడుతూ మహిళా క్రీడాకారులను అగౌరవపరుస్తున్నారని ప్రధానమంత్రి మోడీకి క్రీడాకారులు విన్నవించుకున్నా కనీస చర్యలు తీసుకోవట్లేదని మండిపడ్డారు. బ్రిజ్ భూషణ్ పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేసి అయనపై కఠిన చర్యలు తీసుకొని, ఢిల్లీ సరిహద్దుల్లో పోరాటం చేస్తున్న క్రీడాకారులకు రక్షణ కల్పించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం బీజేపీ ఎంపీపై చర్యలు తీసుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కే అశోక్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు తారా సింగ్, భరత్, వెంకటేష్, ఆది, సతీష్, లెనిన్ రమేష్, నాయకులు రమాదేవి, మమత, స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.



మొక్కలు నాటి సంరక్షించాలి : ఎంపీ

నవతెలంగాణ-బంజారాహిల్స్

మొక్కలు నాటి వాటిని సంరక్షించాల్సిన బాధ్యత అవసరం ఎంతైనా ఉందని గ్రీన్ ఇండియా ఛాలెంజ్ వ్యవస్థాపకులు ఎంపీ సంతోష్ కుమార్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఖైరతాబాద్ నియోజకవర్గంలోని సోమాజిగూడ డివిజన్ పరిధిలోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ జెనెటిక్స్ సెంటర్‌లో సోమవారం ఎంపీ జోగిన పల్లి సంతోష్, స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్, కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్, డైరెక్టర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు.



ఓయూలో పర్యావరణ అవగాహన రన్

నవతెలంగాణ-ఓయూ

పర్యావరణ పరిరక్షణలో అందరూ చురుగ్గా పాల్గొనాలనీ, రీ సైక్లింగ్ పరిజ్ఞానాన్ని వినియోగించుకుని ప్లాస్టిక్ ఉత్పత్తులను తిరిగి వినియోగించుకోవాలని ఓయూ రిజిస్ట్రార్ ప్రొ.పప్పుల లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. ఒకేసారి వినియోగించే ప్లాస్టిక్ ఉత్పత్తులకు దూరంగా వినియోగదారులు దూరంగా ఉండాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ రీసైక్లింగ్ సహా అనుబంధ విభాగాల్లో రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా నిలిచిందని గుర్తు చేశారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఓయూలో ఏర్పాటు చేసిన రన్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆర్ట్స్ కళాశాల నుంచి ఇంజినీరింగ్ కళాశాల వరకు పర్యావరణ అవగాహన రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్, డైరెక్టర్లు, అంబేద్కర్, బద్రుకా, ఆర్జీ కేడియా డిగ్రీ కళాశాలల విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు. ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొ.శ్రీరాం వెంకటేష్, ఓయూ మౌళిక వసతుల డైరెక్టర్ ప్రొ.నవీన్ కుమార్ ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. యునెస్కో ప్రపంచ మిల్లెట్స్ ఏడాదిగా గుర్తించినందున ఈ కార్యక్రమంలో పాల్గొన్న 400 మందికి మిల్లెట్ అల్పాహారం అందించిన నయా మిల్లెట్స్ సంస్థ యజమాని అమర్‌కు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

మాలలకు జరుగుతున్న అన్యాయంపై 8న నిరసనలు



నవతెలంగాణ-బంజారాహిల్స్

రాష్ట్రంలోని మాల సామాజిక వర్గానికి జరుగుతున్న అన్యాయాలపై ఈ నెల 8వ తేదీన ఇందిరాపార్క్ వద్ద భారీ నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్టు మాల సంఘాల జేఏసీ చైర్మెన్ చెన్నయ్య తెలిపారు. సోమవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాల ప్రజాల సంఘాల జేఏసీ చైర్మన్ జి.చెన్నయ్య, వర్కింగ్ చైర్మన్లు బూరుగుల వెంకటేశ్వర్లు, మంచాల లింగస్వామి, కరణం కిషన్, గద్ద శ్రీనివాస్, అనంత రాములు, పేరోజు మహేశ్వర్, కె.ఇందిరా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దళితబంధులో మాలలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. 98 శాతం ఇతర వర్గానికే ప్రాధాన్యత ఇస్తూ తమ వర్గానికి నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే నగర శివారులలో మాల భవన నిర్మాణానికి స్థలాన్ని కేటాయిస్తూ నిర్మాణానికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ రెండు డిమాండ్ల సాధన కోసం ప్రభుత్వానికి ఈనెల 8 తేది రాత్రి 12 వరకు అవకాశం ఇస్తున్నామనీ, లేని పక్షంలో 8న ఇందిరాపార్క్ వద్ద వేలాది మందితో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేక వెంకన్న, జంగ శ్రీనివాస్, గాజుల నాగరాజు, మన్నె శ్రీధర్ రావు, బైండ్ల శ్రీనివాస్, కపాకర్, బింగి ఆనందరావు, శశికాంత్, గోకుల కళ్యాణ్, శివకుమార్, రామాంజనేయులు, కమల్, నరేష్ పాల్గొన్నారు.

ప్రభుత్వ మార్పు కోరుకుంటున్న ప్రవాస భారతీయులు

- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి డా.కోట నీలిమ



నవతెలంగాణ-అంబర్‌పేట

విభజన రాజకీయాలు, మత విద్వేషాలతో నిరంకుశంగా పాలనా కొనసాగిస్తూ కేంద్రంలోని బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వం శాంతి, సామరస్య దేశంగా ఉన్న భారత్ ప్రతిష్టను దెబ్బతీస్తుందనీ, వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని ఓడించి, మార్పు తీసుకవచ్చి "నిజమైన ప్రజాస్వామ్యాన్ని" పునరుద్ధరించాలని అమెరికాలోని ప్రవాస భారతీయులు కోరుకుంటున్నారని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి డా.కోట నీలిమ ఒక ప్రకటనలో తెలిపారు. స్వేచ్ఛపై దృష్టి సారించి నిజమైన ప్రజాస్వామ్యం భాగస్వామ్య విలువలు, దృక్పథాన్ని ప్రోత్సహించడానికి కాంగ్రెస్ అగ్ర నేత, మాజీ ఎంపీ రాహుల్ గాంధీ తోపాటు అమెరికాలో పర్యటిస్తున్న డా.కోట నీలిమ అమెరికన్ చట్టసభ సభ్యులను, భారతీయ ప్రవాసులతో సహా వివిధ వ్యక్తులు, సంస్థలు, మీడియాతో సమావేశమయ్యారు. అమెరికాలోని వివిధ నగరాలకు చేరుకున్నప్పుడు రాహుల్ గాంధీకి ప్రవాస భారతీయులు ఘన స్వాగతం పలికారనీ, ప్రతి సమావేశంలో వేలాదిమంది హాజరై ఓపికతో అయన ప్రసంగాలను విన్నారని ఆమె తెలిపారు. న్యూ యార్క్‌లో రాహుల్ గాంధీతో కలసి ఆదివారం కొంతమంది ప్రవాస భారతీయులతో ప్రత్యేకంగా సమావేశమైన అనంతరం డా.కోట నీలిమ మాట్లాడుతూ కులం, జాతి, మతం, భాష లేదా ప్రాంతంతో సంబంధం లేకుండా అన్ని వర్గాల ఆర్థిక ఎదుగుదలకు, శాంతియుత సహజీవనానికి రాజకీయ, సామాజిక స్థిరత్వం తప్పనిసరి అనీ, అది కాంగ్రెస్‌తోనే సాధ్యమౌతుందని ప్రవాస భారతీయులు అభిప్రాయపడ్డారని వెల్లడించారు. దేశంలో రోజురోజుకూ పెరుగుతున్న మత హింస, అణిచివేతలు, హక్కుల ఉల్లంఘనలు, అశాంతిపై ప్రవాస భారతీయులు ఆందోళన చెందుతున్నారని ఆమె చెప్పారు. స్వేచ్ఛ, న్యాయం, శాంతి, మెరుగైన జీవన స్థితిగతులు కల్పించడం కోసం జాతీయ స్థాయిలో కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తుందని అమెరికన్ భారతీయులు ఆకాంక్షించారని తెలిపారు.

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి



నవతెలంగాణ-సిటీబ్యూరో

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని ఐఏఎస్, ఎన్ఐ ఆర్డీ డైరెక్టర్ జి.నరేందర్ కుమార్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఖైరతాబాద్‌లోని విశ్వేశ్వరయ్య భవన్‌లో సోమవారం పర్యావరణంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రగతి సుధామాలో వేల రకాల ఔషధ మొక్కలు ఉన్నాయన్నారు. అక్కడ రకరకాల ఔషధ మొక్కలు ఉండటం వల్ల ఆహ్లాదకరమైన వాతావరణం ఉంటుందన్నారు. అలాంటిది కూడా హైదరాబాద్‌లో చేస్తే చాలా బాగుంటుందన్నారు. వృక్షో రక్షతి రక్షిత్ల తల్లి ఆకలి తీర్చును.. చెట్టు అలసట తీర్చును అన్నారు. పద్మశ్రీ డాక్టర్ కార్తికేయన్ మాట్లాడుతూ పచ్చని చెట్టును నాటుదాం ప్రాణ వాయువును పొందుదామన్నారు. వనాలు మానవాళికి వరాలని తెలిపారు. రోజు రోజుకూ పెరిగిపోతున్న భూతాపాన్ని అరికట్టాలంటే విరివిగా మొక్కలు నాటాల్సిన అవశ్యకత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. వృక్ష సంరక్షణే ఈ పుడమిని కాపాడుతుందని చెప్పారు. పర్యావరణాన్ని కాపాడాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పుడమి తల్లిని కాపాడుకోవాలంటే హరిత రాష్ట్రాన్ని నిర్మించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతి గ్రూప్ ఆఫ్ చైర్మెన్ జీబీకే రావు, డాక్టర్ ఖాదర్ వల్లి, పద్మశ్రీ వనజీవి రామయ్య శ్యాంప్రసాద్, గేర్త్ వెన్ని తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యుత్ పంపిణీలో దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్



నవతెలంగాణ-ముషీరాబాద్

నాణ్యమైన విద్యుత్ పంపిణీలో తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్ అని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ పేర్కొన్నారు. సోమవారం ముషీరాబాద్ నియోజకవర్గం విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్యుత్ విజయోత్సవ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతినా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. వృత్తినే ఉపాధిగా చేసుకుని జీవనం కొనసాగిస్తున్న వారికి ప్రతి నెలా 250 యూనిట్లు ఫ్రీ కరెంట్ అందిస్తున్న ఘనత రాష్ట్ర ప్రభుత్వానిదే అని కొనియాడారు. వ్యవసాయ రంగానికి 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్ సర ఫరాను అందిస్తూ దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కరెంటు ఎప్పుడు ఉంటుందో.. ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితిలో ఉండేదని గుర్తు చేశారు. అప్పుడు కరెంటు ఉంటే వార్త నేడు కరెంటు పోతే వార్త అన్నట్టుగా ఉందన్నారు. కార్యక్రమంలో డీఈ వెం కట్రావు, ఏడీఈలు పాపయ్య, మక్షుద్, ట్రాన్స్ కో ఏడీఈ రజిత, ముషీరాబాద్ ఎమ్మార్వో అయ్యప్ప, ముషీరాబాద్ కార్పొరేటర్ సుప్రియ నవీన్ గౌడ్, బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు జై సింహ, మోజస్, దామోదర్‌రెడ్డి, మురళి, పెంటరెడ్డి పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లను రెగ్యులర్ చేయాలి



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా యూనివర్సిటీలో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు తమను రెగ్యులర్ చేయాలని సోమవారం ఓయూ ఆర్ట్స్ కళాశాల నుంచి ఎన్సీసీ గేట్ వరకు ఓయూ కాంట్రాక్టు అధ్యాపకులు బైకు ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టు జూనియర్ లెక్చరర్లను డిగ్రీ కాలేజ్ లెక్చరర్‌లను పాలిటెక్నిక్ లెక్చర్లను పర్మినెంట్ చేసే విధంగానే తమను కూడా పర్మినెంట్ చేయాలని కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. తమకు యూజీసీ నిబంధనల ప్రకారం అన్ని అర్హతలు ఉంటే వెంటనే రెగ్యులర్ చేయాలని కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్స్ సూచించారు. తాము ఏండ్లుగా యూనివర్సిటీకి బోధన పరిశోధన పరిపాలన రంగాల్లో పని చేస్తూ రాష్ట్రంలోని 12 యూనివర్సిటీల్లో సుమారు 1500 మంది కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్స్‌గా సేవలు అందిస్తున్నామనీ, ఇప్పటికైనా తమ సర్వీసును గుర్తించి రెగ్యులర్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ జేఏసీ చైర్మన్ డా.డి.ధర్మతేజ, ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ నేతలు డాక్టర్ వేల్పుల కుమార్, డాక్టర్ ఉపేందర్, డాక్టర్ డి.తిరుపతి, డాక్టర్ కల్వపల్లి వెంకటేష్, డాక్టర్ ఆనంద్, డాక్టర్ ప్రేమయ్య, డాక్టర్ విజయేందర్ రెడ్డి, డాక్టర్ సీహెచ్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి



నవతెలంగాణ-అంబర్‌పేట

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలంగాణ బీసీ జాగృతి మహిళా నాయకురాలు రాధ అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్లాస్టిక్‌ని పూర్తిగా నిషేధించాలనీ, ప్లాస్టిక్ వస్తువులను వాడరాదన్నారు. ప్లాస్టిక్ వాడకం వల్ల వన్యప్రాణులు భూగర్భ జలాలు తగ్గిపోతాయని తెలిపారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం 129 డివిజన్ పరిధిలోని టీఎస్ఐఐసీ కాలనీలో రూ. 32 లక్షలతో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... పనులు సకలంలో నాణ్యతతో చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం డివిజన్ల అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తుందని చెప్పారు. ఈ మేరకు నిధులు మంజూరు చేస్తూ రోడ్లు , డ్రయినేజీల నిర్మాణం చేపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ చెక్క సురేష్, కమిటీ సభ్యులు , స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

గీతం గ్లోబల్ స్కూల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ 131 డివిజన్ పరిధిలోని పద్మనగర్ ఫేస్ - 2 లో నూతనంగా ఏర్పాటు చేసిన " గీతం గ్లోబల్ స్కూల్" ను సోమవారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని మాజీ కార్పొరేటర్ బొడ్డు వెంకటేశ్వర రావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్కూల్ యజమాన్యంకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలి యజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సూర్యప్రభ, నియోజకవర్గం బీఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ సోమేశ్ యాదవ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి ,స్థానిక బీఆర్ఎస్ నాయకులు, యాజమాన్యం పాల్గొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణలో తెలంగాణ పోలీస్ నెంబర్ వన్

- క్రైమ్ రేటును పూర్తిగా తగ్గించేందుకే నూతన పోలీస్ స్టేషన్లు : మంత్రి మల్లారెడ్డి
- పేట్ బషీరాబాద్ లో మేడ్చల్ ట్రాఫిక్ జోన్ కాంప్లెక్స్, సూరారం పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించిన మంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

పేట్ బషీరాబాద్ లో నూతనంగా ఏర్పాటు చేసిన "మేడ్చల్ ట్రాఫిక్ జోన్ కాంప్లెక్స్" సూరారంలో నూతనంగా ఏర్పాటు చేసిన" సూరారం పోలీస్ స్టేషన్ " ను సోమవారం మంత్రి మల్లారెడ్డి , ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు.

అనంతరం మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ మేడ్చల్ జిల్లాలో కొత్తగా 9 పోలీస్ స్టేషన్ లు, 2 డీసీపీ ఆఫీసులు , 3 ఏసీపీ ఆఫీసులు ఇచ్చినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ , హెూంమంత్రి మహమ్మద్ అలీకి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రం ఏర్పడక ముందు కేవలం 60 -70 పోలీస్ స్టేషన్ లు మాత్రమే ఉన్నాయని, తెలంగాణ వచ్చిన తర్వాత కొత్తగా 70 పోలీస్ స్టేషన్ లను ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. దశాబ్ది ఉత్సవాల సందర్భంగా నూతన పోలీస్ స్టేషన్ లను ప్రారంభించుకుంటున్నమన్నారు. క్రైమ్ రేట్ తగ్గించేందుకే నూతన పోలీస్ స్టేషన్‌లను ఏర్పాటు చేస్తున్నామన్నారు.

ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ మాట్లాడుతూ పరిపాలనా సౌలభ్యం కోసం కొత్త పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేసుకుంటున్నమన్నారు. సూరారం పోలీస్ స్టేషన్ ఏర్పాటుతో ఈ పరిధిలో పూర్తిగా క్రైమ్ రేటును కంట్రోల్ చేసి నేర నియంత్రణలో పోలీస్ వ్యవస్థను కట్టుదిట్టం చేయాలని అన్నారు. సైబరాబాద్ లోనే ఈ నూతన పోలీస్ స్టేషన్ ఉత్తమ పోలీస్ స్టేషన్ గా ఎదగాలని ఎమ్మెల్యే అన్నారు. తెలంగాణ పోలీసులు శాంతి భద్రతల పరిరక్షణలో దేశంలోనే టాప్ లో ఉన్నారని అన్నారు. గతంలో ఏ ప్రభుత్వాలు చేయని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ శాఖకు పెద్దపీట వేస్తూ పోలీస్ యంత్రాంగానికి నూతన సదుపాయాలను సమకూరుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ టాఫిక్ జోన్ డీసీపీ డీవి శ్రీనివాస్ రావు , మేడ్చల్ డీసీపీ సందీప్ , ఏసీపీలు వెంకటరెడ్డి , రామలింగరాజు, చంద్రశేఖర్ రెడ్డి, సూరారం ఎస్‌హెచ్‌ఓ వెంకటేశ్వర రావు , ప్రజా ప్రతినిధులు , మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



స్వరాష్ట్రంలో నిరంతరం వెలుగులు

- సీఎం కేసీఆర్ తీసుకున్న చర్యలతో విద్యుత్ రంగంలో గుణాత్మక మార్పులు
- తెలంగాణ విద్యుత్ విజయోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల నేపథ్యంలో సోమవారం షాపూర్‌నగర్‌లోని ఎం.జె గార్డెన్ లో ఏర్పాటు చేసిన తెలంగాణ విద్యుత్ విజయోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ వేడుకలలో వినియోగదారులు, రైతులు , విద్యుత్ ఉద్యోగులు పాల్గొనగా గడిచిన తొమ్మిదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యుత్ రంగంలో సాధించిన గుణాత్మక మార్పులు విజయాలను ప్రత్యేక ఏవీ ద్వారా వీక్షించారు. నాయి బ్రాహ్మణులు, రజకులు, ఇండస్ట్రియల్ అసోసియేషన్ సభ్యులు, బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత విద్యుత్ రంగంలో తీసుకొచ్చిన మార్పులు ద్వారా తమకు జరిగిన మేలును వివరిస్తూ... సీఎం కేసీఆర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యుత్ రంగంలో తెలంగాణ అనేక విజయాలను సాధించింది అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కరెంటు ఎప్పుడు వస్తుందో..? ఎప్పుడు పోతుందో...? తెలియని దుస్థితి ఉండేదన్నారు. గత ప్రభుత్వాల హయాంలో కరెంటు ఇవ్వలేని దౌర్భాగ్య పరిస్థితులలో.. ఇటు పంటలు ఎండిపోయి రైతులు, అటు పరిశ్రమలు మూతబడి పారిశ్రామిక వేతనాల బతుకు ఆగమైందన్నారు. కానీ స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ తీసుకున్న చర్యలతో రాష్ట్ర విద్యుత్ రంగంలో సరికొత్త విప్లవం మొదలైంది అన్నారు. ఏండ్ల నాటి అంధకారాన్ని దూరం చేసుకుని వెలుగులోనికి వచ్చామన్నారు. గత ప్రభుత్వాల హయంలో ఎండాకాలం వచ్చిందంటే చాలు కరెంట్ కోతలు, వాన కాలంలో వరదలు వస్తే కోతలు ఇలా ప్రజలంతా అనేక ఇబ్బందులు ఎదుర్కొనే వారిని కానీ బీఆర్ఎస్ హయాంలో విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేదని స్పష్టం చేశారు. చివరగా జూనియర్ లైన్ మెన్ గా విశిష్ట సేవలు అందిస్తున్న శిరీషను ఎమ్మెల్యే ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డీఈలు నర్సింహ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, విద్యుత్ అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరుల పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON' BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE M.M. DISTRICT, AT MALKAJGIRI

O.S No.221 of 2023

BETWEEN:
Smt. DASIKA VIJAYA LAXMI @ DASIKA BIJAYA LAXMI ....PLAINTIFF

AND

1. Tahsildar, Mandal Revenue Office, Malkajgiri Mandal, Medchal-Malkajgiri District.
2. ALL CONCERNED ...DEFENDANTS

PUBLIC NOTICE

Please take notice that the above mentioned plaintiff have filed the above suit to declare them as legal heirs of late Dasike Santosh Kumar against 1) Tahsildar Mandal Revenue Office, Malkajgiri Mandal, Medchal-Malkajgiri District. 2) All concerned the above mater is posted on 07-06-2023 for calling objection from concern person's and written statement if any hence the concern person's if any are hereby required to appear before the Hon'ble court on 07-06-2023 at 10:30 am either in person or through an advocate duly instructed by you concern failing which the matter will be decided ex-party.

//BY ORDER OF THE COURT//
Sd/- R. VIJAYA BHASKAR
ADVOCATE
H.No.10-3-6, East Marredpally,
Secunderabad Ph: 9849841623

విద్యుత్ సరఫరాలో దేశానికే ఆదర్శంగా నిలిచిన తెలంగాణ



ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ-కూకట్ పల్లి

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా, సోమవారం కూకట్‌పల్లి ఎన్‌కేఎన్ఆర్ గార్డెన్‌లో విద్యుత్ ప్రగతి పై కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు మాట్లాడుతూ, తెలంగాణ రాకముందు విద్యుత్ పంపిణీ విషయంలో, ముఖ్యమంత్రి కేసీఆర్ మాట లను ఎవరూ నమ్మలేదన్నాడు. కానీ నేడు ఆ పరిస్థితి లేదని ముఖ్యమంత్రి కేసీఆర్ ముందు చూపుతో 24 గంట లు విద్యుత్ సరఫరా చేసే రాష్ట్రంగా తెలంగాణ దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా నిలిచిందని అన్నారు. అలాగే విద్యుత్ శాఖ ఉద్యోగులు అందరూ కూడా నిరంతరం ఎంతో చక్కగా పని చేస్తూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారని అభినందించారు. నేడు మాలాంటి నాయకులు ప్రజల ముందు ధైర్యంగా నిలబడి తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందింది అని చెప్పడానికి ఉద్యోగులే ప్రధాన కారణమని ఈ సందర్భంగా తెలియజేశారు.

దేశానికే దిక్సూచి సీఎం కేసీఆర్



ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, సోమవారం రూ. 1కోటి 25 లక్షల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన నిర్వహించారు. ఇందులో ప్రధానంగా సీసీ రోడ్డు నిర్మాణ పనులకు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు మాట్లాడుతూ గత పదేండ్ల కాలం నుంచి కూకట్‌పల్లి నియో జకవర్గంను వేలకోట్ల రూపాయలతో అభివృద్ధి చేసుకుంటూ వస్తున్నామన్నారు. 60 ఏండ్లుగా చేపట్టని పనులు నేడు పూర్తి చేసుకున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి దశాబ్ది ఉత్సవాలు జరుగుతున్న వేళ ,రాష్ట్ర ప్రగ తిని ఆవిష్కరించే విధంగా వేడుకలు జరుపుతూ ప్రజలకు తెలియజేస్తున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్ది దేశమంతా తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న పథకాలు అమలయ్యే విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ మార్గదర్శకులు అయ్యారని అన్నారు.

క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించాలి

- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సొంటి రెడ్డి పున్నారెడ్డి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

ఒడిస్సాలో జరిగిన ఘోర రైలు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు మెరుగైన చికిత్స అందించేలా చర్యలు తీసుకోవాలని టీపీసీసీ ప్రధాన కార్య దర్శి సొంటి రెడ్డి పున్నారెడ్డి డిమాండ్ చేశారు .ఈ మేరకు ఆయన గాజుల రామారం పుర వీధుల్లో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహి ంచారు. అనంతరం మృతి చెందిన కుటుం బాలకు రెండు నిమిషాల మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటు వంటి ఘటన చాలా బాధాకరమైనది అన్నారు. అదేవిధంగా రైలు ప్రమాదం వల్ల దేశ ప్రజలందరూ దిగ్భ్రాంతికి గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు.



సామాజిక సేవలకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం మంచిది

బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు ఏర్వ శంకరయ్య

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట



సామాజిక సేవలు అందించడం కోసం స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం మంచిదని బీఆర్ఎస్ రంగారెడ్డి నగర్ డివిజన్ అధ్యక్షులు ఏర్వ శంకరయ్య అన్నారు. డివిజన్ పరిధి ఏపీహెచ్బీ కాలనీ పార్క్ 2 లో సమావేశం నిర్వహించిన అనంతరం సామాజిక వేత్త ,గ్లోబల్ ప్రతినిధి శ్రీరామ్ రెడ్డి(దాత) ఆధ్వర్యంలో కాలనీవాసులకు ఇంటింటికి తిరుగుతూ సుమారు 500 బ్యాగులు ఏర్వ శంకరయ్య తో కలిసి ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమిష్టి కృషితోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి సాయిబాబా, కోశాధికారి శ్రీను భాష, రేణుక ఎల్లమ్మ, ఆలయ చైర్మన్ శ్రీనివాసు రెడ్డి ,రత్నయ్య, సలహాదారులు రామచందర్, వెంకట్ రెడ్డి, రవీందర్, జగన్మోహన్, సీవాసులు పాల్గొన్నారు.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గ, బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణను నియో జకవర్గ పరిధిలోని ప్రజలు సోమవారం శంభీపూర్ లోని కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

ఆశి మల్లేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మేయర్ దంపతులు

నవతెలంగాణ-దుండిగల్



నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డిని, సీనియర్ నాయ కులు బీఆర్ ఎస్ ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ ఆశి మల్లేష్ తన పుట్టిన రోజు సంద ర్భంగా సోమవారం మర్యాద పూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా మేయర్ దంపతులు ఆయనని శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 10వ డివి జన్ బీఆర్ఎస్ ప్రెసిడెంట్ బైండ్ల నగేష్, సీనియర్ నాయకులు బక్క మల్లేష్, యాదయ్య, దుర్గయ్య, శ్రీనివాస్, జగన్, గణేష్ గౌడ్, జమీల్, తదితరులు పాల్గొన్నారు.

ప్రార్థించే పెదవులు కన్నా సహాయం చేసే చేతులు మిన్న



టీఎస్‌టీఎస్ చైర్మెన్ పాటిమీది జగన్ మోహన్

నవతెలంగాణ-కూకట్ పల్లి

ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని,శుభాకాంక్షలు తెలిపారు. గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో, టీఎస్‌టీఎస్ చైర్మెన్ పాటిమీద జగన్మోహన్ రావు. రామన్న మదిలో మెదిలిన ఆలోచన కనుగుణంగా రామన్న జన్మదిన సందర్భంగా చేపట్టిన బృహత్ కార్యక్రమం గిఫ్ట్ ఏ స్మైల్‌లో భాగంగా సోమవారం కూకట్‌పల్లికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త కే. రాజు కుమార్తె చరితశ్రీకి ల్యాప్‌టాప్‌ను బహుకరించారు.ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ కేసీఆర్ ఆలోచనలతో, తెలంగాణ రోజు రోజుకు సంక్షేమం అభివృద్ధి, కార్యక్రమాలలో దేశానికి దిక్సూచిగా నిలిచిందన్నారు. రామన్న పిలుపుతో విద్యార్థులకు నాకు తోచిన సహాయం చేస్తున్నానని తెలియజేశారు.

విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే



- యువ నేస్తం ఫౌండేషన్ అధ్యక్షులు కేపీ విశాల్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ 131 డివిజన్ పరిధిలోని పద్మ నగర్ ఫేస్ - 2 లో నూతనంగా ఏర్పాటు చేసిన " గీతం గ్లోబల్ స్కూల్ " ను సోమవారం యువ నేస్తం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కే.పీ. విశాల్ గౌడ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విశాల్ మాట్లాడుతూ... నూతనంగా ఏర్పాటు చేసిన గీతం గ్లోబల్ స్కూల్ యజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్నారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే అన్నారు. ఈ కార్యక్రమంలో కోటయ్య, స్కూల్ కరస్పాండెంట్ సుబ్బారెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ రామాంజనేయులు, స్కూల్ డైరెక్టర్లు శ్రీనివాస్ , రాజేందర్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత

- సీసీపీ దేవేందర్ రెడ్డి
- జీహెచ్‌ఎంసీలో అధికారుల ప్రతిజ్ఞ



నవతెలంగాణ-సిటీబ్యూరో

పర్యావరణ పరిరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత అని సీసీపీ దేవేందర్ రెడ్డి తెలిపారు. జూన్ 5 పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని 'మేరీ లైఫ్ మేర స్వేచ్ఛ షెహర్' పేరిట పర్యావరణాన్ని కాపాడటానికి ప్రతి ఒక్కరూ కృషి చేసే విధంగా జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలో సోమవారం ఆయా విభాగాల హెచ్.ఓ.డిలు అధికారులు సిబ్బంది అందరూ కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా సీసీపీ మాట్లాడుతూ పర్యావరణాన్ని రక్షించడానికి సామాజికంగా వ్యక్తిగతంగా ప్రతీ ఒక్కరు కృషి చేయాల్సిన అవసరముందన్నారు. నగరం ఎన్విరాన్మెంటల్ ఫ్రెండ్లీగా 2028 సంవత్సరానికి రూపాంతరం చెందేందుకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు. స్వచ్ఛత దైనందిన జీవనశైలిలో అలవర్చుకున్న అలవాటు వ్యర్థాలు పనికిరాని వస్తువులు పునర్వినియోగం, రీసైకిల్ చేసుకునే అవకాశం కలదన్నారు. రెడ్యూస్, రీయూజ్, రీసైకిల్, మేరీ లైఫ్, మేరా స్వచ్ఛ్ షెహర్ నినాదంతో ముందుకు పోవాలని ప్రతి ఒక్కరూ ఈ చారిత్రాత్మక ఉద్యమంలో భాగస్వాములు కావాలన్నారు. అనంతరం అడిషనల్ సీసీపీ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ప్రజలు ఉపయోగించని వస్తువులు, పాత పుస్తకాలు, బట్టలు, బొమ్మలు మొదలైనవాటిని స్వచ్ఛందంగా నగరంలో ఏర్పాటు చేసిన 'త్రిబుల్ ఆర్' కేంద్రాల్లో ఇవ్వచ్చన్నారు. ఈ వస్తువులు తిరిగి పునర్నిర్మించి పునర్వినియోగం ఉపయోగించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ వి. కృష్ణ, జయరాజ్ కెన్నెడీ, సీ.ఎం, అండ్ హెచ్ ఓ డాక్టర్ పద్మజ, సీ.ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ పద్మజ, సీపీఆర్ఓ మొహమ్మద్ ముర్తుజా, అకౌంట్ చీఫ్ ఎగ్జామినర్ వెంకటేశ్వర రెడ్డి, జాయింట్ కమిషనర్‌లు ఉమ ప్రకాష్, వెంకట్ రెడ్డి శశికళ, యస్.బి.ఏమ్ భారత్, ఆయా విభాగాల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. తదనంతరం అందరూ కలిసి పర్యావరణ పరిరక్షణకు స్లోగన్‌లతో ర్యాలీ నీ నిర్వహించారు.

పర్యావరణాన్ని రక్షించుకుందాం

రీసైక్లింగ్‌పై ప్రజల్లో అవగాహన

10శాతం తక్కువ ధరకు స్వీట్స్

నవతెలంగాణ-సిటీబ్యూరో

రీసైక్లింగ్ పట్ల ప్రజల్లో అవగాహన కల్పించేందుకు రీసస్టైనబిలిటీ, దాదూస్ స్వీట్స్ చేతులు కలిపాయి. ఇందులో భాగంగా ప్రతి దాదూ స్టోర్ ముందు కియోస్కలను ఏర్పాటు చేశారు. స్వీట్ బాక్స్‌లు, వ్యర్థా లను బయటపడేయకుండా బాక్స్‌లో వేసేవిధంగా అవగాహన కల్పిస్తున్నారు. ప్రతి దాదూ స్టోర్ ముందు 'గీవ్ యూవర్ బాక్స్ ఏ గ్రీన్ ట్రాన్స్ఫరేషన్' పేరుతో కియోస్కలను ఏర్పాటు చేశారు. పర్యావరణ బాధ్యత ప్రతి ఒక్కరిదనే తీరులో అవగాహన కల్పిస్తున్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం స్ఫూర్తితో కార్యక్రమాన్ని చేపట్టారు. 'కుచ్ మిథా హెూ జాయే' అనే భారతీయ భావజాలంతో హైదరాబాద్, పూణే అంతటా దాదూస్ అవుట్‌లెట్‌ల ముందు చిన్న కియోస్కలు ఏర్పాటు చేశారు. రీసైక్లింగ్ కేంద్రాలకు పంపబడే స్వీట్ బాక్స్‌లను వినియోగదారుల నుండి సేకరించేందుకు ఈ కియోస్కలు ఏర్పాటు చేశారు. ఈ బాక్స్‌లు అందించిన కస్టమర్‌లకు దాదూస్ నుంచి 10శాతం తగ్గింపుతో స్వీట్స్ అందిస్తారు. రాబోయే తరాలకు పచ్చని, మరింత సుస్థిరమైన భవిష్యత్తును అందించేందకు చేపట్టిన ప్రచారంలో తాము భాగ స్వాములు కావడం ఎంతో సంతోషకరమైన విషయ మని రీ సస్టైనబిలిటీ సీఈఓ మసూద్ మల్లిక్ అన్నారు. నగరంలో తమ స్టోర్స్ వద్ద ఏర్పాటు చేయబడిన కియోస్కలను వాడాలని దాదూస్ స్వీట్స్ మేనేజింగ్ డైరెక్టర్,శ్రీ రాజేష్ దాదు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు.



ఎమ్మెల్సీ పుట్టిన రోజు సందర్భంగా పేద విద్యార్థులకు ఆర్థిక సాయం

- గిఫ్ట్ ఏ స్మైల్‌లో భాగంగా పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులకు చేదోడుగా అనిల్ రెడ్డి



నవతెలంగాణ-కూకట్ పల్లి

ఎమ్మెల్సీ నవీన్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు చేయూత నిచ్చారు ఓ బీఆర్ఎస్ నాయకుడు. పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 10 మంది విద్యార్థులకు బీఆర్ఎస్ ఆల్విన్ కాలనీ డివిజన్ గౌరవ అధ్యక్షుడు అనిల్ రెడ్డి ఆర్థిక సహాయం అందించి తన అభిమానాన్ని చాటు కున్నాడు. ఎమ్మెల్సీ పుట్టినరోజు సందర్భంగా గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా, పదిమంది విద్యార్థులకు ఒక్కొక్కరికి పది వేల రూపాయల చొప్పున ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అనిల్ రెడ్డి మాట్లాడుతూ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ పుట్టినరోజు, ఉత్తమ ప్రతిభ కనబరిచిన పేద విద్యార్థులకు ఉన్నత చదువులకు ఆర్థిక సహాయం అందిం చేందుకు నిర్ణయించుకున్నారని తెలిపారు. పేద విద్యార్థులు చదువుకు దూరం కావద్దన్న సంక ల్పంతోనే, పది పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఎల్లమ్మబండ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉన్నత చదువులకు తోడ్పాటు అందింస్తుంన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, విద్యార్థి విభాగం నాయకుడు ప్రదీప్ రెడ్డిలు పాల్గొన్నారు.

IN THE COURT OF HON'BLE I JUNIOR CIVIL JUDGE: HYD AT: SECUNDERABAD

O.S. No. 155 OF 2023

Between:
Mrs. Rebecca George Varkey & Anr. ...Plaintiffs

AND

Mandal Revenue Officer & Ors. ...Defendants

To,
All Concerned

NOTICE

Please take notice that the above case O.S. No. 155 of 2023 pending on the file of the Hon'ble I Junior Civil Judge at Secunderabad is filed by the Plaintiffs to declare the Plaintiff as legal heirs of Late Mr. Jacob George and Late Mrs. Racheal Jacob. Take further notice that OS No. 155/2023 stands posted to 13/06/2023 for your appearance either in person or through counsel on the above said date before the Hon'ble I Junior Civil Judge at Secunderabad otherwise the case will be decided as per the law. Hence this notice

//BY ORDER OF THE COURT//
THOMAS GEORGE
P C NIRMALA
MANAV GECIL THOMAS
O/o Thomas George & Associates
(Advocates & Solicitors)
174, Satya Nagar Colony Uppal,
Hyderabad – 500039
Tel. # 09849253977/ 9618574425
Email: manavgecilthomas@gmail.com
Website: www.tglaw.in

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE (SPECIAL MOBILE COURT) AT: SANGAREDDY

O.S.No. 1451 of 2021

BEETWEEN:
Smt.K.Aruna @ Pentubai & another .... Plaintiffs

AND

Smt. Saale @ Aruva Prameela & others .... Defendants

NOTICE

To,
D-5. Ashok Kumar Somani S/o S.N.Somani, Aged about: 55 years, Occ: Business, R/o: Plot No.27, Phase-II, Paigah Colony, S.P.Road, Secundarabad.
D-6. Kalidindi Surya Narayana Raju S/o Sri Seetaramaraju, Age: 73 years, Occ: Retd. Employee, R/o: H.No.8-3-214/33, Srinivas Nagar Colony, West Ameerpet - Hyderabad.

Take notice that the above named petitioners/plaintiffs filed the suit for partition and separate possession against defendants No.1t06 vide in O.S.No.1451 of 2021 on the file of the HON'BLE JUNIOR CIVIL JUDGE (SPECIAL MOBILE COURT) AT: SANGAREDDYT. The said case is posted for your appearance on 28-06-2023 at 10-30 A.M. by parson or through an advocate, failing which the case will be decided in your absence on merits against both of you.

// BY ORDER OF COURT //
B. VIJAY GOUD
SAMARASIMHA REDDY
Advocates
Sangareddy
Cell: 9985681314

IN THE COURT OF THE HON'BLE PRL., DISTRICT JUDGE AT: BHONGIR

O.S.NO.96 OF 2015

Between :
Yedapally Rajamma @ Erpula Eshwaramma, ...Plaintiff

AND

Donthi Yellamma & others ....Defendants

To
(D-13) Thota Sudha Rani, W/o. Venkatesh, aged about 41 years, Occ: House wife, R/o. H.No.4-95/1, Prashanth nagar, Hyderabad.
(D-15) Gantaram Swathi Kiran, W/o. Gantaram Santhosh Kumar, aged about 37 years, Occ: Employee, R/o. H.No.4-8-193, Kumarpally, Hanmakonda, Warangal District - 506001.
(D-16) Gantaram Archana, W/o. Gantaram Sathish Chandra, aged about 42 years, Occ: Home maker, R/o. H.No.2-2-1074/5, Flat No.527, Alekhya Radha Sadan, 6 No. Road, Amberpet, Hyderabad, Telangana State-500013.

NOTICE

Please take notice, that the above named plaintiff has filed the above Suit against you and others for partition and separate possession, in respect of suit schedule properties and you the above named made as a party to the suit and the above case is posted on 09-06-2023, for your appearance before the Hon'ble court, if you are not appeared either in person or through your advocate on the said day i.e. on 09-06-2023, 10-30 A.M. before the Hon'ble court, you will be set ex-parte and the matter will be decided by the Hon'ble court.

// BY ORDERS OF THE HON'BLE COURT//
PAILLA LINGA REDDY
Advocate, Bhongir,
Cell: 9848026024
Tel: (08685) 243400.

Place: Bhongir,
Date: 05-06-2023.

IN THE COURT OF THE HON'BLE VI ADDL. JUNIOR CIVIL JUDGECUM VI ADDL. METROPOLITAN MAGISTRATE, R.R. DISTRICT : AT: L.B Nagar

O.S. NO.181 of 2023

BETWEEN:
Jagadish Bhati & others. .....Petitioners/Plaintiffs

AND

1.The Tahsildhar, Balapur,
2. All Concerned, ...Respondents/Defendants

NOTICE

The plaintiffs have filed the above suit to declare them as the successors and legal heirs of Late Sri. Smt. Patasi Devi@ Patasi Devi Bhati who expired on 19-05-2020 Person/s who have any claim or claims to be the successor or legal heirs of Late Smt. Patasi Devi@ Patasi Devi Bhati or have any objections to grant of such relief may approach the above Hon'ble Court either in person or through his/her/their counsel on 13-06-2022 at 10:30 am and file his/her/their objections with documentary evidence/proof or else the matter will be heard and decided accordingly.

// BY ORDER OF THE COURT//
Sd/
TALARI SRISAILAM
ADVOCATE
9885776856

IN THE COURT OF THE HON'BLE I ADDL. JUNIOR CIVIL JUDGE; RANGA REDDY DISTRICT; AT: RAJENDRANAGAR

O.S. No. 809 of 2022

Between:
Vadithaya Rekha and Others ...Plaintiffs

AND

K. Shanker and all Concerned ...Defendants

To
All concerned

NOTICE

Please take notice that the plaintiffs herein filed the above suit for declaration to declare the plaintiffs as the legal heirs of late. Vadithaya Raju and the Hon'ble court was pleased to order notice. As such if anybody is having any objections please attend the Hon'ble court with relevant documents on 14.06.2023 at 10.30 a.m. before the Hon'ble court. Otherwise the matter will be decided on merits. Hence the notice.

[By Order of the Court]
Sd/
[U.K.PARTHASARATHY
Advocate
H.No.1-1/10/6/3, Brundavan
Township Old P.S. Road, Shamshabad,

ఆశా వర్కర్లకు ఎగ్జామ్ రద్దు చేయాలి



నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

ఆశా వర్కర్ల ఎగ్జామ్ రద్దు చేయాలని ,కనీస వేతనం రూ. 18 వేలు చెల్లించాలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యుడు శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కీసర పీహెచ్‌సీ వద్ద యూనియన్ జిల్లా నాయకురాలు జయప్రద ఆధ్వర్యంలో ఆశా వర్కర్ల ధర్నా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆశాల ఎగ్జామ్స్ రద్దు చేయాలని ,ఆశాలను కార్మికులుగా గుర్తించి ,రూ 18000 వేతనం చెల్లించాలన్నారు. అలాగే ఆశాలపై వేధింపులు అరికట్టాలని, వారికి ఇన్సూరెన్స్ కల్పించాలని, ఆశా కార్యకర్తలను వర్క్ పేరు మీద వేధిస్తున్నారని వెంటనే అది ఆపాలని డిమాండ్ చేశారు. వారికి ఇచ్చే వేతనం మొత్తం ఇవ్వకుండా మాన్యువల్‌లో లేని పనులు కూడా చేయిస్తున్నారని, ఇది వెంటనే మానుకోవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. సీఐటీయూ కోశాధికారి ఉన్ని కృష్ణ మాట్లాడుతూ ఆశాలకు ఇన్సూరెన్స్ కల్పించాలని, ఈ.ఎస్.ఐ .పి ఎఫ్., ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాధా మంగమ్మ , కార్యకర్తలు పాల్గొన్నారు.

అల్వాల్ పీహెచ్‌సీ వద్ద ఆశా వర్కర్ల ధర్నా



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

ఆశా వర్కర్ల ఎగ్జామ్ రద్దు చేయాలని సీఐటీయూ మేడ్చల్ జిల్లా కమిటీ కోశాధికారి కె.ఉన్ని కృష్ణన్ డిమాండ్ చేశారు. సోమవారం నేరేడ్‌మెట్, అల్వాల్ పీహెచ్‌సీ వద్ద ఆశా వర్కర్లు నిర్వహించిన ధర్నా లో ఆయన పాల్గొన్నారు. యూని యన్ జిల్లా అధ్యక్షురాలు ఏ. హేమలత అధ్యక్షతన జరిగిన ఈ ధర్నా నుద్దేశించి కె.ఉన్ని కృష్ణన్ మాట్లాడుతూ...ఆశాల ఎగ్జామ్స్ రద్దు చేయాలని, ఆశాలను కార్మికులుగా గుర్తించి వారికి నెలకు రూ. 18000 వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్. శ్రీనివాస్, సుమలత, వాసంతి, రాధ, మాధవి తదితరులు పాల్గొన్నారు.

ఒకే గొడుగు కిందకు సేవలు

- వివిధ శాఖల సమన్వయంతో జలమండలి ముందడుగు
- ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేసిన జలమండలి అధికారులు



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ నగర వాసుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం త్వరలో వార్డు వ్యవస్థను అందుబాటులోకి తీసుకొస్తున్న విషయం తెలిసిందే. ప్రతీ 50 వేల మంది జనాభాకు ఒక వార్డు ఏర్పాటు కానుంది. అన్ని శాఖలకు సంబంధించిన ఫిర్యాదులను ప్రజలు ఒకే చోట ఇచ్చేందుకు దీన్ని తీసుకొస్తుంది. ఇందులో భాగంగా తాగునీటి సరఫరా, మురుగునీటి నిర్వహణకు సంబంధించి జలమండలి నుంచి ఒక వార్డు అసిస్టెంట్‌ను ఎంపిక చేశారు. వార్డు అసిస్టెంట్‌లు బాధితుల నుంచి వచ్చే ఫిర్యాదులు, సమస్యను అక్కడికక్కడే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోనున్నారు. ఎప్పటికప్పుడు పై అధికారులకు రిపోర్టు చేయనున్నారు. ఇప్పటికే వార్డు అసిస్టెంట్ల విధి విధానాలు, చేయాల్సిన పనులు తదితర 8 అంశాలతో కూడిన ప్రణాళికలు సిద్ధం చేశారు. వార్డు అసిస్టెంట్లు చేసే పనితీరుతో జలమండలి నగర వాసులకు మరింత చేరువయ్యే అవకాశముంది.

ప్రజా సమస్యల సత్వర పరిష్కారం, సమర్థవంతమైన ప్రజా పరిపాలన అందించాలని రాష్ట్ర మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కేటీఆర్ ఆలోచన మేరకు వార్డ్ ఆఫీసుల ఏర్పాటుకు శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా జలమండలి అధికారులు సైతం అప్రమత్తమయ్యారు. తీసుకోవాల్సిన చర్యలను చేపట్టారు. ముఖ్యంగా ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించేవిధంగా, వార్డు కార్యాలయాల్లో మిగితా అధికారులతో సమన్వయంతో ముందుకెళ్లేవిధంగా జలమండలి ఎండీ దానకిషోర్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ముఖ్యంగా తాగునీటి సరఫరాతోపాటు సీవరేజీ సమస్యలను త్వరితగతిన పరిష్కరించే విధంగా 8 అంశాలతోకూడిన ప్రణాళికలను వార్డు అసిస్టెంట్లకు అప్పగించారు. ఇప్పటికే వివిధ వార్డుల్లో పని చేయడానికి ఎంపిక చేసిన అసిస్టెంట్లకు ప్రత్యేక శిక్షణ అందించారు. ఈడీ డా.ఎం.సత్యనారాయణ, ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్ బాబుతో పాటు సీజీఎంలు, డైరెక్టర్ల సమక్షంలో వివిధ అంశాలపై వార్డు అసిస్టెంట్లకు అవగాహన కల్పించారు. వార్డు కార్యాలయాల్లో వచ్చే ఫిర్యాదులపై నిర్లక్ష్యం వహించకుండా ఎప్పటికప్పుడు వివిధ శాఖలతో సమన్వయం చేసుకుంటూ వినియోగదారుల నుంచి వచ్చే ఫిర్యాదుల పరిష్కారమే లక్ష్యంగా వార్డు అసిస్టెంట్లు పనిచేసే విధంగా వారిని సిద్ధం చేశారు. జలమండలికి ఇప్పటికే కస్టమర్ కేర్ సెంటర్, ఆన్‌లైన్‌లో, ట్విటర్‌తో పాటు తదితర సామాజిక మాధ్యమాల ద్వారా ఫిర్యాదు అందుతున్నాయి. వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు సిబ్బంది కృషి చేస్తోంది. అయినా ప్రజల్లో కాస్త అసంతృప్తి నెలకొంది. అయితే తాజాగా వార్డు కార్యాలయాలు అందుబాటులోకి వస్తుండడంతో అందుకు తగ్గట్టుగా జలమండలి ఆధ్వర్యంలో నగర వాసులకు మరింత సేవలందించే విధంగా అన్ని చర్యలు తీసుకున్నారు. ఫిర్యాదులను సంబంధిత సెక్షన్ మేనేజర్ దృష్టికి తీసుకెళ్లడంతోపాటు ఫిర్యాదులను ఎంసీసీలో నమోదు చేసి, ఆ సమస్య పరిష్కారం అయ్యేంత వరకు ఎప్పటి కప్పుడు ఫిర్యాదుదారులకు సమాచారం అందించనున్నారు. ముఖ్యంగా వార్డు స్థాయిలో నమోదయ్యే తాగునీటి, సీవరేజీ సమస్యలపై క్షేత్ర స్థాయిలో ఇతర శాఖల సమన్వయం చేసుకుంటూ త్వరితగతిని పరిష్కరించడానికి కృషి చేయనున్నారు.

వార్డు అసిస్టెంట్లు చేయాల్సిన విధానాలు

- వినియోగదారుల నుంచి వచ్చే ఫిర్యాదులు స్వీకరించాలి.
- వాటిని కంప్యూటర్ లో నమోదు చేయాలి.
- ఆ ఫిర్యాదులను సంబంధిత మేనేజర్ దష్టికి తీసుకెళ్లాలి.
- తరువాత వాటిని ఫాలో అప్ చేసుకోవాలి.
- మేనేజర్ నుంచి యాక్షన్ టేకెన్ రిపోర్టు తీసుకోవాలి.
- ఆ రిపోర్టును కంప్యూటర్ లో నమోదు చేయాలి.
- ఫిర్యాదు పరిష్కారం గురించి సంబంధిత వినియోగదారులకు సమాచారం అందజేయాలి
- ఫిర్యాదు పరిష్కారానికి సంబంధించి సమ్మరీ షీట్ తయారు చేసి మేనేజర్, వార్డు అధికారికి అందజేయాలి

నిమ్స్ కాంట్రాక్ట్ కార్మికులతో డైరెక్టర్ చర్చలు సఫలం

- పోరాటాన్ని తాత్కాలికంగా విరమిస్తున్నట్టు ప్రకటించిన నిమ్స్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ)



నవతెలంగాణ-బంజారాహిల్స్

నిమ్స్ కాంట్రాక్ట్ కార్మికులకు గతంలో నిమ్స్ యాజమాన్యం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కార్మికులు ఏప్రిల్ 17వ తేదీ నుంచి నిరవధికంగా పోరాటం కొనసాగిస్తున్న సంగతి తెలిసిందే. అయితే సోమవారం నిమ్స్ యాజమాన్య హామీతో నిమ్స్ కాంట్రాక్ట్ కార్మికుల పోరాటాన్ని తాత్కాలికంగా విరమించారు. ముందుగా నిమ్స్ యాజమాన్యం మొండివైఖరికి నిరసనగా నిమ్స్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో సోమవారం చలో ప్రగతి భవన్‌కు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో యూనియన్ నాయకత్వాన్ని నిమ్స్ డైరెక్టర్ బీరప్ప చర్చలకు పిలిచారు. యాజమాన్యం తరఫున డిప్యూటీ సూపరింటెండెంట్ లక్ష్మీ భాస్కర్, పంజాగుట్ట ఏసీపీ మోహన్ కుమార్, ఇన్‌స్పెక్టర్ హరిచంద్ర రెడ్డిలు చర్చల్లో భాగస్వాములై ప్రస్తుతం ప్రధాన సమస్యల గురించి చర్చించారు.రిటైర్డ్ అయిన కార్మికులకు ఉచితంగా వైద్య సౌకర్యం నిమ్స్ హాస్పటల్‌లో అందించడం అమలు చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే 2023 ఏప్రిల్ నుంచి పెరిగిన 74 వీడీఏ పాయింట్లు అమలు చేయించడానికి ప్రయత్నాలు జరుగుతున్నయన్నారు. కొంత సమయం కావాలని అడిగారు. వీరితో పాటు సెమీ స్కిల్డ్ ఉద్యోగులకు కూడా వేతనాలు పెంచడం కోసం ప్రయత్నాలు జరుగుతు న్నాయని తెలిపారు. కార్మికులకు తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ విషయాలను లక్ష్మీ భాస్కర్ కార్మికుల సమక్షంలో జనరల్ బాడీ సమావేశంలో ప్రకటించారు.

అనంతరం నిమ్స్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) అధ్యక్షులు ఎం వెంకటేష్ మాట్లాడుతూ ప్రస్తుతం చేస్తున్న పోరాటాన్ని నిమ్స్ డైరెక్టర్ హామీ మేరకు తాత్కాలికంగా విరమిస్తున్నామని ప్రకటించారు. గతంలో ఇచ్చిన హామీని అమలు చేయని కారణంగానే కార్మికులందరూ పోరాటబాట పట్టారని తెలిపారు. మరోసారి కార్మికులను మోసం చేయాలని చూస్తే పోరాటం మరింత ఉధతం అవుతుందని హెచ్చరించారు. నిమ్స్ హాస్పిటల్‌లో పనిచేస్తున్న కాంటాక్ట్ హౌస్ కీపింగ్ కార్మికులలో చదువుకున్న అర్హత కలిగిన వారికి సెమీ స్కిల్డ్ ఉద్యోగులుగా పదోన్నతి కల్పించాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ నగర అధ్యక్షుడు జె. కుమారస్వామి మాట్లాడుతూ నిమ్స్ డైరెక్టర్ ఇచ్చిన హామీలను అమలు చేయించు కోవడం కోసం ఎలాంటి పోరాటానికైనా కార్మికులు సిద్ధంగా ఉండాలని పిలుపుని చ్చారు. సీఐటీయూ పోరాటాల వల్లనే ఈ పాటి హక్కులు సాధించుకున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నగర నాయకులు కె.అజయ్ బాబు, సీ మల్లేష్, ఆర్. వాణి, పి.మల్లేష్, పి పుల్లారావు,ప్రధాన కార్యదర్శి ఈ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రం ఏర్పడితే అంధకారంలో ఉండాలని ఎగతాళి చేశారు

- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



నవతెలంగాణ-కంటోన్మెంట్

దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని మల్టి ఫర్పస్ ఫంక్షన్ హాల్‌లో సికింద్రాబాద్ సర్కిల్ విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో విద్యుత్ ప్రగతి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళా విద్యుత్ ఉద్యోగులు మంత్రికి బతుకమ్మ లతో స్వాగతం పలికారు. సమావేశానికి ముందుగా రాష్ట్ర ఆవిర్భావంకు ముందు విద్యుత్ పరిస్థితి, రాష్ట్రం ఏర్పడిన తర్వాత సాధించిన ప్రగతిని వివరించే ప్రత్యేక డాక్యుమెంటరీని విద్యుత్ అధికారులు ప్రదర్శించారు ప్రదర్శించారు. అనంతరం మంత్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆలోచనా, విధానాలతో దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రం లోనే వివిధ రంగాలకు 24 గంటల పాటు విద్యుత్ సరఫరా జరుగుతుందని అన్నారు. వ్యవసాయానికి 24 గంటల పాటు ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. రజకులకు సబ్సిడీ పై విద్యుత్ సరఫరా చేస్తున్నట్టు తెలిపారు. విద్యుత్ శాఖలోని ఉద్యోగులు, సిబ్బంది కృషి తోనే ఇది సాధ్యమైందని మంత్రి వారిని ప్రశంసించారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే అంధకారంలో ఉండాలని ఎగతాళి చేశారని, వాటిని కొట్టి పారేస్తూ అనేక వ్యయ ప్రయాసలకోర్చి విద్యుత్ వ్యవస్థను బలోపేతం చేయడం జరిగిందని వివరించారు సౌర విద్యుదుత్పత్తిలో తెలంగాణ దేశంలో అగ్రభాగాన నిలిచిందన్నారు. సంస్థలో నష్టాలను నివారించుకోవడం, అవసరమైన సిబ్బంది నియామకాలు చేపట్టడం, విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాలను పెంచుకోవడం వంటివి ముఖ్యమంత్రి ఆదేశాలతో అనుసరించి అనుకున్న లక్ష్యాలను చేరుకోవడం జరిగిందని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో గత ప్రభుత్వాలు విద్యుత్ రంగాన్ని బలోపేతం చేసే విషయాన్ని పట్టించుకోలేదని, కనీసం ఆలోచన కూడా చేయలేదని విమర్శించారు. దాంతో పవర్ హాలిడే ప్రకటించారని, గుర్తుచేశారు. ఏదైనా చేయాలనే సంకల్పం, పట్టుదల ఉండాలని ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ ఉందని 9 సంవత్సరాలలో జరిగిన అనేక అభివృద్ధి కార్యక్రమాలే నిదర్శనం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మెన్‌లు గజ్జెల నగేష్, మన్నె క్రిశాంక్, సికింద్రాబాద్, సనత్ నగర్, కంటోన్మెంట్ ప్రాంతాలకు చెందిన విద్యుత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్షల్లో జవహర్ నగర్ ఆర్చిడ్స్ కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థుల ప్రభంజనం

నవతెలంగాణ-జవహర్‌నగర్


పి. వాసవి


ఎస్. రాణి ప్రసన్న

జవహర్ నగర్‌లోని ఆర్చిడ్స్ కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో ప్రభంజనం కొనసాగించారని ప్రిన్సిపాల్ కర్నాటి కవిత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 66 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా అందరూ ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. పి. వాసవి 10/10. ఎస్. రాణి ప్రసన్న 9.8 జీపీఏ సాధించగా 11 మంది విద్యార్థులు 9.0. పైన జీపీఏ, సాధించారని తెలిపారు. క్రమశిక్షణకు మారు పేరుగా, ఉత్తమ విలువలతో చక్కటి విద్యాబోధన అందిస్తున్నట్టు తెలిపారు. విద్యార్థులు భవిష్యత్‌లో మరిన్ని ఉత్తమ ఫలితాలు సాధించాలని కరెస్పాండంట్ కర్నాటి మధు ఉపాధ్యాయులు ఆకాంక్షించారు.

పేదలకు సీఎంఆర్‌ఎఫ్ ఓ వరం

- కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి

నవతెలంగాణ-నేరేడ్‌మెట్



సీఎంఆర్‌ఎఫ్ పేదలకు ఓ వరమని నేరేడ్‌మెట్ డివిజన్ కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి అన్నారు. నేరేడ్‌మెట్ డివిజన్ శ్రీ కాలనీకి చెందిన చంద్రశేఖర్‌కు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ ఎల్‌ఓసీ రూ 1. 50,000 పత్రాన్ని సోమవారం ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆదేశాల మేరకు కార్పొరేటర్ అందచేశారు. మల్కాజిగిరి సర్కిల్ వైస్ ప్రెసిడెంట్ ఉపేందర్ రెడ్డి, శ్రీనివాస్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం

- ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి

నవతెలంగాణ-కాప్రా



తెలంగాణ వచ్చిన తర్వాత మిగులు విద్యుత్‌తో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి తెలిపారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఉప్పల్ నియోజకవర్గ విద్యుత్ ప్రగతి పై మల్లాపూర్ నోమ కల్యాణ వేదిక ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. విద్యుత్ రంగంలో సాధించిన ప్రగతిని వివరించారు. నాడు తెలంగాణ రాక ముందుకు కరెంటు లేక పవర్ హాలిడేస్ ప్రకటించే దష్టికి ఉండేదని.. నేడు తెలంగాణ వచ్చిన తర్వాత మిగులు విద్యుత్‌తో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్, కంపెనీలకు కావలసినంత విద్యుత్తు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజనీర్ రాములు, డి. ఈ . సాయి ప్రసాద్, సూర్య నారాయణ, సుభాష్, బాలకష్ణ, వీర రెడ్డి, కాప్రా డిప్యూటీ కమిషనర్ శంకర్, నాచారం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నందీశ్వర రెడ్డి, కార్పొరేటర్లు జేరిపోతుల ప్రభుదాస్, పన్నల దేవేందర్ రెడ్డి, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు, సుడుగు మహేందర్ రెడ్డి, కాటిపల్లి రవీందర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE VIII HON'BLE JUNIOR CIVIL JUDGE :: CITY CIVIL COURT AT: HYDERABAD
O.S.NO. 3936 OF 2022

Between:
Union Bank of India .....Plaintiff
AND
Sujith Nemalikanti ......Defendant

To,
Sujith Nemalikanti, S/o Sudheer, H.No.8-4-33/54, Vallabha Nagar, Beside Idgah Old Bowenpally, Bowenpally, Rangareddy District.

Take notice that the above mentioned Plaintiff filed suit against you and therefore you are hereby directed by the Hon'ble Court to appear before the Court on 16.06.2023 at 10.30 A.M. either in person or duly instructed by you through an advocate failing which the matter will be decided on merits.

(BY ORDER OF THE COURT)
G.Vasantha Rayudu, Advocate
Counsel for the Plaintiff
Flat No. 16, Surya Compex, Durganagar Colony, Panjagutta,Hyderabad - 82.

స్ఫూర్తి గ్రూప్, ఐప్సో ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం



నవతెలంగాణ-కాప్రా

తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్, ఐప్సో ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కమలానగర్ కాన్ఫరెన్స్ హాల్లో పర్యావరణం రక్షణ తక్షణ కర్తవ్యం అనే అంశంపై చర్చ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి శ్రీమన్నారాయణ అధ్యక్షత వహించారు. ప్రపంచవ్యాప్తంగా కార్బన్ ఉద్గారాలు అధికమై ప్రపంచాన్ని అతలాకుతలం చేస్తుందని చెప్పారు. అడవుల వినాశనం, పెట్రోలియం ఉత్పత్తులు పెంచడం, అందులో ముఖ్యంగా ప్లాస్టిక్ వ్యర్థాలు అనేకం ఉత్పత్తి చేసి పర్యావరణానికి వినాశనం కల్పిస్తున్నారని చెప్పారు. ముఖ్యంగా అమెరికా, పాశ్చాత్య దేశాలు తమ ప్రయోజనాల కోసం హానికర పద్ధతులు అవలంబిస్తున్నారని దానివలన సమతుల్యత లోపించి ప్రపంచవ్యాప్తంగా అనేక అనర్థాలకి దారితీస్తుందని చెప్పారు. పర్యావరణాన్ని సమతుల్యతను కాపాడుకుంటూ ముందుకు వెళ్లాలని కోరారు. గొడుగు యాదగిరి రావు, గోపి, శారద, రాజమల్లు, కేసీఆర్ దాసు, శ్రీనివాసరావు, పి.బి చారి, గగన్ కుమార్‌లు పర్యావరణాన్ని రక్షించుకోవడానికి చెట్లను పెంచాలని, ప్లాస్టిక్ వ్యర్థాలను వ్యతిరేకంగా ప్రచారం చేయాలని, పాలకులు తమ ప్రయోజనాల కోసం కాక ప్రజా ప్రయోజనాల కోసం పనిచేయాలని కోరారు. హరితహారం పేర ప్రభుత్వాలు అనేక చెట్లను నాటుతున్నారని కానీ వాటికి పోషణ బాధ్యత తీసుకోకపోవడం వల్ల అనేక చెట్లు చనిపోతున్నాయని అన్నారు. ఎవరి చెట్లు నాటినట్టే వారే బాధ్యతగా వాటిని పెంచాలని కోరారు. అనంతరం పర్యావరణం రక్షణకు ప్రతిజ్ఞ చేసి కార్యక్రమం ముగించారు.



జలమండలికి మరో అవార్డు

- ప్రత్యేకంగా అభినందించిన ఎండీ

నవతెలంగాణ-సిటీబ్యూరో

జలమండలి ఈ ఏడాది ఇప్పటికే రెండు అవార్డులు గెలుచుకోగా, తాజాగా మరో అవార్డు లభించింది. మురుగు శుద్ధిలో ఉత్తమ పనితీరు కనబరుస్తున్నందుకు, వంద శాతం మురుగు శుద్ధి కోసం ఎస్టీపీలను వేగంగా నిర్మిస్తున్నందుకు గానూ జలమండలికి పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అవార్డు లభించింది. ప్రభుత్వం రాష్ట్ర అవతరణ వేడుకల్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ అవార్డు ఇచ్చారు. సనత్ నగర్‌లోని పొల్యూషన్ కంట్రోల్ బోర్డు కార్యాలయంలో 'ప్రపంచ పర్యావరణ దినోత్సవం' సందర్భంగా సోమవారం జరిగిన కార్యక్రమంలో మంత్రులు అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్ కలిసి జలమండలి ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్ బాబుకు అవార్డుతో పాటు ప్రశంసా పత్రాన్ని అందించారు. అనంతరం డైరెక్టర్ శ్రీధర్ బాబు ఖైరతాబాద్‌లోని జలమండలి ప్రధాన కార్యాలయంలో ఎండీ దానకిశోర్‌ను అధికార బందంతో కలిసి అవార్డు, ప్రశంసా పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎండీ శ్రీధర్‌బాబును ప్రత్యేకంగా అభినందించారు. జలమండలికి మరో అవార్డు రావడంపై ఎండీ హర్షం వ్యక్తం చేశారు. ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని సూచించారు.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE COURT AT: CHEVELLA
O.S.NO. 307 OF 2022

Between:-
Lalapet Neelamma and Others. ....Plaintiffs
AND
Antharam Laxmi. ...Defendant

To,
Antharam Laxmi, W/o. Antharam Narsimulu, R/o.H.No. 8-2-684/132/5, NBT Nagar, Banjara Hills, Hyderabad – 500034.

Sir/ Madam,

Please take notice that the plaintiffs herein have filed the above suit for partition and separate possession against you. That you have been arrayed as party to the above case assole defendant. Notice is in the ordinary course of service could not be served on you, as such now the same is posted to 21-06-2023 at 10:30 AM for your appearance. If you fail to be present or represented by any advocate on the said date and time and the matter will be decided in your absence.

//BY ORDER OF THE HON'BLE COURT//
K. RAJESH,
Advocate,
4-10-105,
Himagiri Nagar Colony,
Gandhamguda (V),
Hydershahkote,
Hyderabad – 500091.
Contact: 9966998532.

SURNAME CHANGE

I, **MANJIRI KANCHAPU W/O. KANCHAPU SRINIVAS** R/o. Flat No. E-1602, Aditya Empress Towers, Shaikpet, Hyd, Golconda - 500008 have changed my name to **MANJIRI BHOPATKAR** for all future purposes.

PUBLIC NOTICE

Notice is hereby given to **Mr. Ravi Kumar S/o. Not known,** Occ: Employee in Elite Lifts,O#: #344 Jawahar Nagar, Near HMWS, Moula Ali,Hyderabad, Telangana-500040.Tell: 9966664603, 9885554603, to appear up in DISTRICT CONSUMER DISPUTES REDRESSAL COMMISSION-II, AT: HYDERABAD on the 12-june-2023 date as you are one of the respondents in the case CC/821/2022 between **B.Anil Kumar Gupta** and Elite lifts(safety and security). If no appearance is made on your behalf by yourself, your pleader, or by someone by law authorized to act for you in this application, it will be heard and decided in your absence.

IN THE COURT OF THE HON'BLE 1st ADDL., DISTRICT JUDGE AT: BHONGIR
I.A. NO.482 OF 2021 IN O.S.No.159 OF 2019

Between:
Marri Vijayalaxmi .....Petitioner/Plaintiff
AND
Pannala Jagan Mohan Reddy (died) & others .....Respondents/Defendants

To
(D-4) Narayagari Uma Reddy, W/o. Venkat Reddy, D/o. Late Chandrashekar Reddy, aged 55 years, Occ: Housewife, R/o. H.No.1-8-702/D, Padma Colony, Nallakunta, Hyderabad, Cell: 9550456441.
(D-5) Patlolla Kanakadhurga, W/o. Mahendar Reddy, D/o. Late Chandrashekar Reddy, aged 52 years, Occ: Housewife, R/o. H.No.6-2-952/52, Khairthabad, Hyderabad. Cell:984909516.
(D-6) Pannala Gouthami, D/o. Late Chandrashekar Reddy, aged 54 years, Occ: Housewife: R/o H.No.1-8-702/D, Padma Colony, Nallakunta, Hyderabad, Cell: 9848496907.
(D-7) Pannala Rukkamma, W/o. Late Raghava Reddy, aged 80 years, Occ: Housewife, R/o.H.No.10-100, Green fields Group of Schools, lane No.7, P & T Colony, Peerzadiguda, Medipally, Medchal-Malkajgiri District, Pin: 500039, Cell: 9347202945.
(D-8) Pannala Laxminarayana Reddy, S/o. Late Raghava Reddy, aged 60 years, Occ: Pvt. Employee, R/o. H.No.10-100, Green fields Group of Schools, lane No.7, P & T Colony, Peerzadiguda, Medipally, Medchal-Malkajgiri District, Pin: 500039, Cell: 9347202945.
(D-9) Solipuram Karthik, S/o. Not known, aged 32 years, Occ: Pvt. Employee, C/o. H.No.10-100, Green fields Group of Schools, lane No.7, P & T Colony, Peerzadiguda, Medipally, Medchal-Malkajgiri District, Pin: 500039, Cell: 9347202945.
(D-10) Solipuram Kavya, D/o. Not known, aged 27 years, Occ: Pvt. Employee, C/o. H.No.10-100, Green fields Group of Schools, lane No.7, P & T Colony, Peerzadiguda, Medipally, Medchal-Malkajgiri District, Pin: 500039, Cell: 9347202945.

NOTICE

Please, take notice that the above named plaintiff is filed the above I.A and suit against you and others as you made as impleading parties to the suit as the legal heirs of the defendant No.1 namely Pannala Jagan Mohan Reddy filed for specific performance of agreement of sale in respect of lands in Sy.No.298, 260, 255 and 258 admg Ac.33-27 gts situated at Anajipur Village, Bhongir Mandal, Yadadri Bhuvanagiri district and the above suit is posted to 09-06-2023 for your appearance. Therefore you may appear in person or through an Advocate by 10-30 A.M. on 09-06-2023. In case of your absence on the said date and time before the said court, the matter will be decided in ex-parte.

// BY ORDERS OF THE HON'BLE COURT//
PAILLA LINGA REDDY
Advocate, Bhongir,
Cell: 98480 26024
Tel: (08685) 243400.
Place: Bhongir,
Date:05.06.2023.

వైన్ షాపుతో మహిళలు, విద్యార్థినిలకు ఇబ్బందులు

- కాంగ్రెస్ నేత హెచ్‌ఆర్ మోహన్

నవతెలంగాణ-నాచారం



మల్లాపూర్ శివ హోటల్ బస్టాండ్ వద్ద ఉన్న స్వర్ణ వైన్స్‌తో మహిళలు,విద్యార్థినులు ఇబ్బందులు గురవుతన్నారని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం ఉప్పల్ నియోజకవర్గ అధ్యక్షులు హెచ్ ఆర్ మోహన్ తెలిపారు. సోమవారం ఉప్పల్ అబ్కారీ శాఖ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. బస్ స్టాప్ పక్కనే స్వర్ణ వైన్ షాప్ ఉండడం వల్ల మహిళలు, ఆ పక్కనే ఉన్న సెయింట్ ఆన్స్ ఉమెన్స్ కాలేజ్ విద్యార్థినిలు మందు బాబుల వెకిలి చేష్టలతో బస్ స్టాప్‌లో నిలబడడానికి ఇబ్బంది పడవలసి వస్తుందని పేర్కొన్నారు. తాగుబోతులు బస్ స్టాప్‌లో కూర్చొని మద్యం సేవిస్తూ బస్ స్టాప్‌ను వైన్స్ సిట్టింగ్‌గా మార్చారని ఎక్సైజ్ అధికారులకు వివరించారు. తక్షణమే బస్టాప్ పక్కనే ఉన్న వైన్స్‌ను తొలగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మహిళా ప్రయాణికులు, విద్యార్థులతో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. తక్షణమే అబ్కారి శాఖ అధికారులు స్పందించి స్వర్ణ వైన్స్ పై చర్యలు తీసుకోవాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం నాయకులు పాల్గొన్నారు.

A.P. HIGH COURT SECUNDERABAD – 500026. IN THE COURT OF THE HON'BLE I JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT, AT : SECUNDERABAD
O.S. No. 439 OF 2020

BETWEEN:
Smt. S. Padma ...Plaintiff
And
Sri. K. Yadagiri Reddy & others ...Defendants

To,
Sri. S. Madhukar Rao S/o. Venkata Raju Aged: 65 years, Occ: Chief Manager, R/o: C/o. Andhra Bank, Zonal office, Hyd

Sir,

Please take notice that above suit is filed for Recovery of Possession and Declaration of Sale Deed as null & void & Mandatory Injunction and you were arrayed as Defendant No. 6 in the above suit proceedings and the matter is posted for your appearance on 20.06.2023. Therefore, you are hereby called upon to appear before the above Hon'ble court on 20.06.2023 at10-30 A.M either in person or through your counsel or else matter will be heard in your absence.

(By order of the court)
M/s V.S. Sudhakar
P.S.N. Murthy
Advocates

IN THE COURT OF THE HON'BLE II ADDL SENIOR CIVIL JUDGE CUM ASSISTANT SESSION JUDGE AT : MALKAJGIRI
O.S. No. 145 of 2023

BETWEEN
11 Smt. M .SAKKU BAI
W/o late. M. LAXMAIAH,
Aged about 70 years.
Oce: House Hold,
2) Sri M. SREEDHAR,
S/o late M.LAXMAIAH,Aged about 47 year, Occ: Private Employee,
3) Sri M.SRIKANTH,
S/o late M. LAXMAIAH,
Aged about 43 years, Occ: Private Employee,All are residing at H.No. 14-163, New Mirjalguda,Malkajgiri Mandal, Medchal Malkajgiri District
....PLAINTIFFS No. 1 to 3
AND
1. The Tahsildar,Malkajgiri Mandal, Medchal Malkajgiri District.
2.The All concerned
....DEFENDANTS

Sir/Madam,

Please take notice that the above Petitioners has filed the above OS for declaration of LEGAL HEIRS against Respondents and the same stand posted on 12-06-2023 (Monday) for appearance, if any one have any kind of objections or claims against the petitioner kindly make it convenient to be present before the Hon ble Court at 10.30am personally or through advocate, if you fail to appear the matter will be decided Exparty.

//By the Order of the Hon'ble Court//
Sd/-R RANJEETHA
Advocate
O/0.29-391/250 Vajpayee Nagar
Neredmet, Malkajgiri
Cell No.9396579936

మొదలైన ప్రవేశాలు

- ఇంటర్ ఫస్టియర్‌లో అడ్మిషన్లు
- ప్రభుత్వ కాలేజీల్లో 3వేలకుపైనే సీట్ల భర్తీ
- వచ్చేనెల వరకు గడువు



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ జిల్లాలో ఇంటర్ ఫస్టియర్ ప్రవేశాల ప్రక్రియ మొదలైంది. 2023-24 విద్యాసంవత్సరానికిగాను ఇంటర్‌లో చేరేందుకు ఈనెల ఒకటో తేదీ నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. ఇప్పటికీ ప్రారంభమైన తొలి విడుత అడ్మిషన్ల ప్రక్రియ వచ్చే నెల చివరి వరకు కొనసాగనుంది. ప్రస్తుతం హైదరాబాద్ జిల్లావ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రయివేటు, ట్రైబల్, బీసీ రెసిడెన్షియల్, మైనార్టీ, రైల్వే కళాశాలల్లో అడ్మిషన్లు కొనసాగుతున్నాయి. ఇదే అంశంపై ఇటీవల డీఐఈవో అధ్యక్షతన అకాడమిక్ రివ్యూ సమావేశాన్ని ప్రభుత్వ కాలేజీల ప్రిన్సిపాళ్లతో నిర్వహించిన విషయం తెలిసిందే. జిల్లాలో పదో తరగతి పాసైన విద్యార్థులకు అవగాహన కల్పించి.. ఈ ఏడాది గవర్నమెంట్ కాలేజీల్లో అడ్మిషన్ల సంఖ్య పెంచాలని వారికి దిశానిర్దేశం చేశారు. దీంతో అధ్యాపకులు తమ పరిధిలో ప్రచారం చేయడంతో పాటు ప్రభుత్వ కాలేజీల్లో కోర్సులు, మౌలిక వసతులు తదితర అంశాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నారు.

హైదరాబాద్ జిల్లావ్యాప్తంగా 22 గవర్నమెంట్ కాలేజీలు, 14 ఎయిడెడ్, ఒకటి ట్రైబల్, నాలుగు బీసీ రెసిడెన్షియల్, 26 మైనార్టీ, ఒక రైల్వే కళాశాలతోపాటు 250 ప్రయివేటు కాలేజీలున్నాయి. వీటిలో ఆయా గ్రూపుల్లో కలిపి దాదాపు 60-70వేలకుపైగా సీట్లు ఉన్నాయి. ఇటీవల విడుదలైన పది పరీక్ష ఫలితాల్లో నగర వ్యాప్తంగా 54,971 మంది విద్యార్థులు పాసయ్యారు. వీరంతా ఇక్కడి కళాశాలల్లో చదవనున్నారు. కాగా జిల్లాలోని ప్రభుత్వ కాలేజీల్లో సుమారు 8వేల సీట్లు ఉండగా.. ఇప్పటి వరకు 3,170 మంది విద్యార్థులు అడ్మిషన్ పొందారు. అంతేగాక ఫస్టియర్‌లో అడ్మిషన్ పొందిన ఈ విద్యార్థులతో పాటు సెకండియర్ స్టూడెంట్స్‌కు ఇప్పటికే క్లాసులు ప్రారంభించారు.

అడ్మిషన్ పొందడం ఇలా..

ప్రభుత్వ కళాశాలల్లో అడ్మిషన్లు పొందే విద్యార్థులు నేరుగా కాలేజీలకు వెళ్లి తమ పదో తరగతి పాస్ ఆన్‌లైన్ మెమో, ఆధార్ కార్డు నంబర్ ఆధారంగా అప్లికేషన్ సమర్పించాల్సి ఉంటుంది. అలా కుదరని పక్షంలో ఆన్‌లైన్‌లో సైతం దరఖాస్తు చేసుకొని ప్రవేశం పొందవచ్చు.

అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగుతోంది...

ఇంటర్ బోర్డు నిర్ణయం మేరకు ప్రస్తుతం ఆన్‌లైన్, నేరుగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగుతోంది. ఇప్పటివరకు ప్రభుత్వ కాలేజీలకు సంబంధించి వివిధ కోర్సుల్లో 3వేలకుపైగా విద్యార్థులు అడ్మిషన్లు పొందారు. ఇంటర్ బోర్డు అనుమతి, గుర్తింపు పొందిన కళాశాలల్లో మాత్రమే విద్యార్థులు ప్రవేశాలు పొందాలి. గవర్నమెంట్ కళాశాలల్లో అన్ని వసతులు కల్పిస్తున్నాం. స్టాఫ్ కొరత లేదు. పుస్తకాలతో పాటు నాణ్య మైన విద్య అందించేందుకు చర్యలు చేపడుతున్నాం.

– దాసరి ఒడ్డెన్న, డీఐఈవో, హైదరాబాద్

ఉత్తమ ఆశాలను సన్మానించిన ఎంపీపీ



నవతెలంగాణ-ఘట్కేసర్ :

ఘట్కేసర్ మండల పరిషత్ ఆవరణలో మేడ్చల్ జిల్లాలో ఉత్తమ ఆశావర్కర్‌గా ఎదులాబాద్ గ్రామా నికి చెందిన మహాలక్ష్మిని ఎంపీపీ ఏనుగు సుదర్శన్‌రెడ్డి సన్మానించి అభినందనలు తెలియ జేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో డాక్టర్లు చేసే పని ఆశా వర్కర్లు చేస్తున్న సేవలను మరువ లేమన్నా రు. ప్రభుత్వ వారికి ఎటువంటి భద్రత లేకుండా కనీస వేతనం కూ డా ఇవ్వకుండా అన్ని రకాలుగా పనులను చేయించుకుంటూ ఎన్నో ఇబ్బందులకు గురి చేస్తున్నదని ఆయన అన్నారు. ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించే వరకు తమ మద్దతు ఉంటుందని తెలియజేశారు.

ఆశా వర్కర్లకు ఎగ్జామ్ రద్దు చేయాలి



నవతెలంగాణ-కాప్రా

ఆశా వర్కర్లకు ఎగ్జామ్ రద్దు చేయాలని సీఐటీయూ మేడ్చల్ జిల్లా కమిటీ కోశాధికారి ఉన్ని కృష్ణ డిమాండ్ చేశారు. జమ్మిగడ పీహెచ్‌సీ వద్ద ఆశా వర్కర్ల ధర్నా సోమవారం నిర్వహించారు. ఈ ధర్నాకు యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం.రేవతి కళ్యాణి అధ్యక్షత వహించారు. ఆశాల ఎగ్జామ్స్ రద్దు చేయాలని, వారిని కార్మికులుగా గుర్తించాలని, రూ.18000 వేతనం చెల్లించాలని, వారిపై చేస్తున్న వేధింపులు అరికట్టాలన్నారు. వారికి ఇన్సూరెన్స్ కల్పించాలని, వారిపై అధికారుల వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. వారికి ఇచ్చే వేతనం మొత్తం ఇవ్వకుండా మాన్యువల్‌లో లేని పనులు కూడా చేపిస్తున్నారని ఇది వెంటనే మానుకోవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ ధర్నాలు ఉద్దేశించి సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆశాలకు ఇన్సూరెన్స్ కల్పించాలని, ఈ .ఎస్. ఐ .పి ఎఫ్., ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

సంపూర్ణ అభివృద్ధే లక్ష్యం : మంత్రి సబితా ఇంద్రారెడ్డి

నవతెలంగాణ- చైతన్యపురి

ఆర్కేపురం డివిజన్ సంపూర్ణ అభివృద్ధే లక్ష్యంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు మంత్రి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. ఆర్కేపురం డివిజన్ పరిధిలో ఎన్టీఆర్‌నగర్, విష్ణుమూర్తి లైన్‌లో రూ.30 లక్షల నిధులతో నిర్మించే స్ట్రామ్‌వాటర్ డ్రైనేజీ పనులు, జనప్రియ గార్డెన్ కమ్యూనిటీ హాల్లో రూ.22.65లక్షలతో చేపట్టిన పనులు ప్రారంభోత్సవం, సరోజినీనగర్ పార్కులో సీసీ కెమెరాలను, మంత్రి ప్రారంభించారు. అనంతరం క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఐక్య సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో నూతనంగా మంజూరైన ఫ్లై ఓవర్లు, అండర్ పాస్‌లు, లింకురోడ్లతో కనీవిని ఎరుగని రీతిలో



అభివృద్ధి జరిగిందన్నారు. నూతనంగా సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రితో ఈ ప్రాంత ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీధర్, కార్పొరేటర్ రాధ, డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేశ్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ, చైర్మన్ గొడుగు శ్రీనివాస్, నియోజకవర్గ వర్కింగ్ మహిళా అధ్యక్షురాలు పటేల్ సునీ తారెడ్డి, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రామ్ నరసింహ గౌడ్, రామాచారి, లింగ స్వామి గౌడ్,సాజీద్, పెంబర్తి శ్రీనివాస్, శ్యామ్ గుప్తా, వెంకటేష్ గౌడ్, శ్రీమన్నారాయణ, సరోజినీనగర్ కాలని అధ్యక్షుడు బి. భూపాల్ రెడ్డి, దినేశ్‌రెడ్డి, భిక్షపతి,మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కన్న తల్లిని రోడ్డుపై వదిలేసిన కసాయి కొడుకు

- వృద్ధాశ్రమంలో చేర్చిన మేడిపల్లి పోలీసులు



నవతెలంగాణ-బోడుప్పల్:

నవమాసాల మోసి, కని,పెంచిన కన్నతల్లికి వృద్ధా ప్యంలో అండగా నిలవాల్సిన కొడుకు తల్లిని రోడ్డు పై వది లేశాడు. ఆ తల్లి దిక్కుతోచని స్థితిలో బిక్కుబిక్కుమంటు ఐదు రోజులుగా రోడ్డుపై ఉంటూ పలువురు చుట్టు పక్కల వారు అందించే ఆహారంతో కడుపు నింపుకుంటుంది ఓ అభాగ్యురాలు. ఐదురోజులుగా అనాథగా ఉన్నా ఆ తల్లిని స్థాని కులు మేడిపల్లి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఆవృద్ధురాలి వివ రాలు సేకరించిన పోలిసులు అమెను ఓ వృద్ధాశ్రమానికి తరలించారు.సదరు వృద్ధురాలిని పలకరించగా తనది చార్మినార్ దారులుషిఫా ప్రాంతమని, ఆమె పేరు బంగారి బూధమ్మ,భర్త దుర్గయ్య అని వివరాలు తెలిపింది. గతం లో బల్దియాలో పేయింటర్‌గా పనిచేసిన ఒక కుమారుడు ఉన్నాడని తెలిపింది. తన భర్త మరణించిన తర్వాత తనకు ఈ బాధలు మొదలయ్యాయని, తన కుమారుడు ఓ వృద్ధాశ్రమంలో చేర్పిం చాడని, తనకు వచ్చే పింఛన్ డబ్బుల కోసం వచ్చి నన్ను తీసుకెళ్ళి తన వద్ద డబ్బులు తీసుకొని ఇలా రోడ్లపై వదిలిపెట్టి వెళ్తాడని కన్నీళ్ళు పెట్టుకొంది. సమా చారం అందుకున్న మేడిపల్లి పోలీసులు నడవలేని స్థితిలో ఉన్న వృద్ధురాలిని బోడుప్పల్‌లోని ఓ అనాథశ్రమంలో చేర్పించారు.

ప్రతిసారీ ఇదే తంతూ....

సదరు వృద్ధురాలు ఆశ్రయం ఉంటున్న వృద్ధాశ్రమం నిర్వహకురాలు విజయలక్ష్మి మాట్లాడుతూ బూధ మ్మ గత కొన్ని సంవత్సరాల నుండి తమ ఆశ్రమంలో ఉంటుందని, అమె కుమారుడు అమెకు వచ్చే పింఛన్ డబ్బులు చేతిలో పడగానే అమెను ఎక్కడో ఒక రోడ్డుపై వదిలేయడం ప్రతి సారీ జరుగుతుందని, మేం అనేక సార్లు హెచ్చరించిన అతనిలోమార్పురావాడం లేదని, ఈసారి అతను ఆశ్రమం పరిసరాల్లోకి వస్తే పోలీసులకు ఫిర్యాదు చేస్తామని తెలిపింది.

బొల్లంపల్లి మోహన్‌రావుకు నివాళులు

కార్యక్రమంలో పాల్గొన్న కల్వకుంట్ల కవిత

నవతెలంగాణ-వనస్థలిపురం

భారతజాగృతి రంగారెడ్డి జిల్లా యూత్ అధ్యక్షులు సందీప్‌కుమార్ తండ్రి కీ.శే.బొల్లంపల్లి మోహన్ రావు (68) గత ఏప్రిల్ నెల 29వ తేదీన స్వర్గస్థులయ్యారు. విషయం తెలుసుకున్న శాసనమండలి సభ్యు రాలు, భారత జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సోమవారం ఎల్బీనగర్ నియోజకవర్గం బిఎన్‌రెడ్డి నగర్ ఎన్‌జిఓస్ కాలనీలోని వారి నివాసానికి మోహన్‌రావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుణ్ణి ప్రార్ధించారు. అనంతరం సందీప్ కుమార్ కుటుంభ సభ్యులను పరామర్శించి ప్రఘాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంలో ఎల్బీనగర్ బీఆర్‌ఎస్ పార్టీ



ఇన్‌ఛార్జీ ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్, తెలంగాణ ఫుడ్ కార్పొరేషన్ చైర్మెన్ రాజీవ్ సాగర్, మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్,హస్తినాపురం కార్పొరేటర్ బానోత్ సుజాతా నాయక్, మాజీ కార్పొరేటర్లు ముద్దగౌని లక్ష్మీ ప్రసన్న రామ్మోహన్ గౌడ్, జిట్టా రాజశేఖర్ రెడ్డి, సామ రమణారెడ్డి, జిన్నారం విఠల్‌రెడ్డి,పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

సమ్మర్ క్యాంపులు విద్యార్థులకు మేలు

డైరెక్టర్ చక్రిజాక్సన్



నవతెలంగాణ-చైతన్యపురి

సమ్మర్ క్యాంపులతో విద్యార్థులకు ఎంతో మేలని కొత్తపేట్‌లో గల మూన్‌వాకర్ డాన్స్ స్టూడియో డైరెక్టర్ చక్రి జాక్సన్ అన్నారు. సోమవారం సమ్మర్ క్యాంప్ క్లోజింగ్ సెర్మనీ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూన్ వాకర్ డాన్స్ స్టూడియో ప్రారంభించి 10 సంవత్స రాలు గడిచిందని, ప్రతి సంవత్సరం సమ్మర్ క్యాంప్‌ను నిర్వహించి విద్యార్థులకు వివిధ రకాల డ్యాన్సులను నేర్పిస్తున్నట్లు తెలిపారు. వేసవికాలంలో విద్యార్థులకు వాళ్ల టాలెంట్ అని గుర్తించి తగిన శిక్షణ ఇస్తే వారు ఏదో ఒక రంగంలో రాణిస్తారనిన్నారు. ప్రతినిత్యం పుస్తకాలతో కుస్తీ పడే విద్యార్థులకు సమ్మర్ క్యాంప్ లు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

తుల్జా భవాని శక్తిపీట్ ఆలయాన్ని దర్శించిన ఉప్పల శ్రీనివాస్ గుప్త దంపతులు





నవతెలంగాణ- నాగోల్

సోమవారం మహారాష్ట్ర రాష్ట్రం, తుల్జాపూర్‌లోని తుల్జా భవాని శక్తిపీట్ ఆలయంలో అమ్మవారిని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, ఉప్పల ఫౌండేషన్ చైర్మన్ ఐవీఎఫ్ జాతీయ కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్త, స్వప్న దంపతులు సకుటుంబ సమేతంగా దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా టూరిజం పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త మాట్లాడుతూ రాష్ట్రంలో బంగారు తెలం గాణ కోసం బాటలు వేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని, దేశ ప్రజలు, రాష్ట్ర ప్రజలు అంతా సుఖ సంతోషాలతో ఉండాలని రైతులు అంతా పాడి పంటలతో విలసిల్లాలని,ప్రజలందరూ ఆనందంగా వుండాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. దేశంలో ఎక్కడాలేని విధంగా రైతుబంధు, దళితబంధు, రైతుబీమా, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, కేసీఆర్ కిట్, బీసీలు, ఎస్సీలు, ఎస్టీల కోసం ఓబీసీ ల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అన్ని వర్గాలకు సమాన న్యాయం చేస్తున్నారని పేర్కొన్నారు.

కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



మేయర్ పారిజాత నర్సింహారెడ్డి

నవతెలంగాణ-బడంగ్‌పేట్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసు కోవాలని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. సోమ వారం మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో 15వ డివిజన్‌లోని అంజి రెడ్డి కాలనీలో కంటి వెలుగు కార్యక్రమాన్ని టిపిసిసి ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్‌తో కలిసి ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు రఘునందన చారి, వైద్యాధికారులు నర్సింగ్ రావు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం



నవతెలంగాణ-బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న బాలాపూర్ గ్రామానికి చెందిన కొమ్ము అర్జున్ ఇటీవలే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పీసీసీ సెక్రెటరీ ఎల్మేటి అమరేం దర్ రెడ్డి మానవతా హృదయంతో కొమ్ము అర్జున్ భార్య యాదమ్మ కుటుంబాన్ని పరామర్శించి వారికి రూ. రూ.20, 000వేల ఆర్థిక సాయం అందజేశారు. అదే విధంగా బాలాపూర్ లోని నల్లపూసల లక్ష్మణ్ కొద్ది రోజుల క్రితం మృతిచెందారు. లక్ష్మణ్ భార్య సంధ్యకు రూ.15000వేల ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో వంగేటి మధుసూదన్ రెడ్డి, తిమ్మని సుధాకర్, అశోక్, క్యారగారి సంజీవ,అంజయ్య, గిరి, లక్ష్మయ్య, భిక్షపతి, నల్లపూసల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం మత్తులో హత్య



నవతెలంగాణ-హయత్ నగర్

మద్యం మత్తులో ఒకరిని హత్య చేసిన ఘటన పో చారం ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసు కుంది. యల్‌బి నగర్‌లో సీపీ క్యాంప్ కార్యాలయంలో రాచకొండ పోలీస్ కమిషనర్ దేవేందర్ సింగ్ చౌహన్ సోమవారం వివరాలను మీడియాకు వెల్లడించారు. హత్య జరిగిన 8 గంటల్లో కేసుని ఛేదించినట్లు తెలిపారు. ధీరజ్ మండల్, శుషీల్ గోస్వామి ఇద్దరు బీహార్‌కు చెందిన వ్యక్తులు. బతుకు దెరువు కోసం పోచారం పరిధిలో ఉన్న చౌదరిగూడ గ్రామ పం చాయతీ పరిధిలోని సిమెంట్ బ్రిక్స్ తయారీ లో పనిచేస్తున్నారు. ఈనెల 4న పోచారం ఐటి కారిడార్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జోడిమెట్ల గండిమైస మ్మ గుడి దగ్గరలో ఇద్దరు మద్యం సేవించారు. మ ద్యం మత్తులో పాతకక్షలు మనసులో పెట్టు కొని సుశీల్ గోస్వామిని సిమెంట్ బ్రిక్స్‌తో ధీరాజ్ మండల్ తలపై మోదీ హత్య చేశాడు. స్థాని కు లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు ద ర్యా ప్తు సమయంలో సోమవారం శుషీల్ హ త్య అనంతరం బీహార్‌కి పారిపోతుండగా ఘట్కేసర్ రైల్వేస్టేషన్‌లో పట్టుకున్నట్లు తెలిపారు. నిం ది తున్ని అరెస్ట్ చేసి రిమాండ్ తరలించినట్లు తెలిపారు. ఆయన మల్కాజిగిరి డీసీపీ జానకీ, పోచారం ఇన్స్పెక్టర్ అశోక్‌రెడ్డిలు తదితరులు పాల్గొన్నారు.

ఓటరు నమోదు తప్పనిసరి

కార్పొరేటర్ ఏనుగు రాంరెడ్డి



నవతెలంగాణ-బడంగ్‌పేట్

అర్హత కలిగిన, 18సంత్సరాలు నిండిన యువతి, యువకులు ప్రతి ఒక్కరు కొత్త ఓటరు గుర్తింపు కార్డును నమోదు చేసుకోవాలని కార్పొరేటర్ ఏనుగు రాంరెడ్డి అన్నారు. సోమవారం మహేశ్వరం నియో జకవర్గం బడంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 24డివిజన్‌లో కార్పొరేటర్ ఏనుగు రామిరెడ్డి చేతు ల మీదుగా ఓటర్ కార్డు కొత్త ఓటర్ కార్డులను 150 మందికి పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ప్రజాస్వామిక వ్యవస్థలో మారుతున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో ప్రభుత్వాన్ని మార్పు చేసే అవకాశం నేటి యువత చేతిలోనే ఉందన్నారు. 18సంత్సరాలు నిం డిన యువతి యువకులు ప్రతి ఒక్కరు విధిగా ఓటరు గుర్తింపు కార్డును నమోదు చేసుకోవాలని కోరా రు.ఈ కార్యక్రమంలో పలు కాలనీల ప్రజలు పాల్గొన్నారు.

కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూములను రక్షించాలి

- రెవిన్యూ అధికారుల అవినీతిని అరికట్టాలి
- దళిత బహుజన ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా



నవతెలంగాణ-హయత్ నగర్

హయత్‌నగర్ మండలంలో కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూములను రక్షించాలని, రెవిన్యూ అధికారుల అవినీతిని అరికట్టాలని, దళిత బహుజన ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాల యం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీ ల్దార్ సంధ్యారాణికి మెమోరాండం అందజేశారు. ఈ సంద ర్భంగా అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పారంద స్వామి, సీపీఐ(ఎం) జిల్లా నాయకులు ఏర్పుల నరసింహలు మాట్లాడుతూ హయత్ నగర్ మండలంలో జీవో నెంబర్, 58,59,118 ఆధారం చేసుకుని రియల్ ఎస్టేట్ మాఫియాతో రెవిన్యూ అధికారులు కుమ్మక్కై మండలంలో 70 ఎకరాలు దాదాపు 300 కోట్ల విలువైన ప్రభుత్వ భూ ములను, కబ్జా చేసి దొంగ నోటరీ డాక్యుమెంట్ సృష్టించి, రెగ్యులరైజేషన్ కోసం, ఆన్లైన్ దరఖాస్తులు పెట్టికున్నారని, రెవెన్యూ అధికారులు, ఒక్క డాక్యుమెం ట్ దారుల దగ్గర, రెండు లక్షల నుండి రూ.5 లక్షల వరకు డిమాండ్ చేస్తూ తీసుకుంటున్నారన్నారు. ఎవరైనా డబ్బులు ఇవ్వక పోతే వారి ఇళ్ళలను కూల్చివేసి భయభ్రాంతులకు గురి చేసి డబ్బులు వసూలు చేస్తున్నారని, సాహెబ్ నగర్ కలాన్ సర్వే నెంబర్ 71/1లో రెవెన్యూ అధికారులే 11 ఇల్లు కట్టుకు న్నారని భారీ ప్రచారంలో ఉంది. సర్వేనెంబర్, 71/2,71/3 భూమిలో 118 జీవోను ఆధారం చేసుకుని, సర్వేనెంబర్ 71/1 ఐదు లు, సర్వేనెంబర్ 71/2,71/3తో వస్పరి జంగయ్య పేరుతో దొంగ నోటరీ సర్టిఫికెట్లు సృష్టించి, ఇల్లు కట్టుకొని ఆన్లైన్ దరఖాస్తు పెట్టుకున్నారన్నారు, దాదాపుగా 5ఎకరాలు ప్రభుత్వ భూమిని రెవెన్యూ అధికారులు అమ్ముకుంటున్నారు, బాగ్ హయత్ నగర్, సర్వేనెంబర్ 207 లో ప్రభుత్వ భూమి 15 ఎకరాలు, గతంలోనే అసైన్మెంట్ దా రుల నుండి పిఓపి కింద ఈ భూమిని ప్రభుత్వం తీసు కుందని గుర్తు చేశారు.అ భూమిలో ప్రస్తుతం, రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు చేస్తు న్న, రెవెన్యూ అధికారులు ఇది ఖరీదైన భూమి కాబట్టి ఒక్క ఫ్లాట్ దారులు దగ్గర మూడు లక్షల నుండి 5 లక్షల రూపాయలు ఇచ్చిన వారికే రెగ్యులరైజేషన్ చేస్తామని, ఎవరైనా డబ్బులు ఇవ్వకపోతే వారి దగ్గరికి వెళ్లి వారి నిర్మా ణాలను కూల్చివేసి, అదనంగా డబ్బులు వసూలు చేస్తు న్నారు. హయత్ నగర్ మండలంలో ఈ జీవో లా పేరుతో ప్రభు త్వ భూమి అంటూ లేకుండా, రెవిన్యూ అధికారులు ప్రజా ప్రతినిధులు స్థానిక ఎమ్మెల్యే తో పాటు కుమ్మక్కై విచ్చలవిడిగా లక్షల కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూ ములను, కబ్జాలు చేసి ఇల్లు నిర్మించుకుంటున్నారని, కావున సాహెబ్ నగర్ కలాన్, సర్వే నెంబర్ 71/2,71/3 లో జీవో నెంబర్ 118 పేరుతో పెట్టుకుంటున్న ఆన్‌లైన్ దరఖాస్తులను, పరిశీలించి, ఆ భూమిని సర్వే చేసి ప్రభుత్వ భూమిని బయటికి తీసేంతవరకు వారి రిజిస్ట్రేషన్లు నిలిపివేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. లేనియెడల ప్రజా ఉద్యమాలు చేసి దీనికి కారణమైన అధికారులను సస్పెండ్ చేసేంతవరకు ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరి ంచారు. కేవీపీఎస్ రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు కనకయ్య, ప్రభాకర్, దళిత నాయ కులు వైఎస్ఆర్పీ నాయకులు బోడ శ్రావణ్ కుమార్, చుక్క రవి, గుండె శివ కుమార్, రసూల్, సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

గంజాయి సరఫరా చేస్తున్న ముఠా అరెస్టు

- సీలేరు నుంచి షోలాపూర్ మహారాష్ట్రకు గంజాయి సరఫరా
- మాదక ద్రవ్యాలపై నిరంతరం నిఘా

దేవేందర్ సింగ్ చౌహన్



నవతెలంగాణ-హయత్‌నగర్

సీలేరు నుండి,షోలాపూర్ మహారాష్ట్రకు గంజాయి సరఫరా చేస్తున్న అంతరాష్ట్ర డ్రగ్స్, గంజాయి స్మగ్లింగ్ చేస్తున్న ముఠాను చౌటుప్పల్, యాచారం పోలీసులతో మల్కాజిగిరి ఎస్‌ఓటీ పోలీసులుఅరెస్ట్ చేశారు. సోమవారం ఎల్‌బీ నగర్‌లో ఉన్న సీపీ క్యాంప్ కార్యాలయంలో నింది తుల వివరాలను రాచకొండ పోలీస్ కమిషనర్ దేవేందర్ సింగ్ చౌహన్ మీడియాకుతెలిపారు. రెండు కేసుల్లో కలిపి రూ. ఒకకోటి 15 లక్షల విలువజేసే 380కిలోల గంజాయిని స్వా ధీనం చేసుకున్నట్లు తెలిపారు.సీలేరు, కొత్తగూడెం,భద్రా చలం మీదుగా షోలపూర్ నుంచి మహారాష్ట్రకు సప్లయి చేస్తున్న ముఠా,సీలేరు నుంచి హైదరాబాద్ మీదుగా బు ల్డనా మహారాష్ట్రకు చేరేవేస్తున్న ముఠా వ్యక్తులను పోలీ సు లు అరెస్టు చేశారు.వారు హెూండా సిటీ కారులో ఫీరో జ్, దినేష్ సింగ్, ఖాదర్‌లు ముందు ఉన్న కారును ఆపరేట్ చే స్తారు. ఆర్గనైజర్లు ముందుడి ఫోన్‌ల ద్వారా వారు చేరవేసే గమ్యస్థా నాలను సైతం తెలియజేయకుండా వెళ్తుంటారు. ఆ సమయంలో తమ సిబ్బంది చాలా పకడ్బందీగా పక్కా సమా చారంతోవారిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 4కార్లు, 9ఫోన్లు,3120నగదు స్వాధీనం చేసుకున్నా మన్నారు. మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపు తాని హెచ్చరిం చారు. యువత గంజాయి పట్ల జాగ్రత్తగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట మ ల్కాజిగిరి డీసీపీ జానకి, ఎస్ ఓ టీ డీసీపీ గిరిధర్,యాచారం ఇన్స్పెక్టర్ లింగయ్య, మల్కాజిగిరి ఎస్ ఓ టీ ఇన్స్పెక్టర్ రాములు, చౌటుప్పల్ ఎస్ఐ సైదులు,యాచారం ఎస్ఐ శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే ఉజ్వల భవిష్యత్

- కరస్పాండెంట్ అండ్ ప్రిన్సిపాల్ యానం మధుసూదన్‌రెడ్డి



నవతెలంగాణ-సిటీబ్యూరో

విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని, విద్యార్థులతో క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధి రోహించాలని కృష్ణవేణి జూనియర్ కళాశాల కరెస్పాండెంట్ అండ్ ప్రిన్సిపాల్ యానం మధుసూదన్ రెడ్డి అన్నారు. బుధవారం ఎల్బీనగర్ నియోజకవర్గం బి.యన్.రెడ్డి శ్రీపురం కాలనీ సాగర్ కాంప్లెక్స్ కృష్ణవేణి జూనియర్ కళాశాల ఐఐటి అండ్ మెడికల్ అకాడమిక్ కరస్పాండెంట్ అండ్ ప్రిన్సిపాల్ యానం మధు సూదన్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులందరూ కూడా ఉత్తమ ప్రతిభ కనబరచాలని తెలియజేశారు. విద్యా ర్థులందరికీ తనవంతు సహాయం ఎప్పటికి ఉంటుందని తెలిపారు. చదువులు నాణ్యత సమాజ అభివృద్ధి కోసం రాబోయే తరాలకు విద్యార్థులు అభివృద్ధి చెందాలంటే ఉత్తమ విద్యను అందించినప్పుడే విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు అన్నారు. ఎక్కడ లేని విధంగా ఐఐటి అండ్ మెడికల్ అకాడమిక్ ఏ కార్పొరేటర్ కళాశా లలో లేని విధంగా చదువు పిల్లలకు అందిస్తున్నామన్నారు. జూనియర్ కళాశాల విద్యార్థులకు ఇంటర్మీ డియట్‌లో రాబోయే తరాలకు గుర్తింపు ఉండాలంటే కష్టపడి తత్వం ఉండి నాణ్యత మైన విద్యను అందించినప్పుడే బేసికల్గా విద్యార్థులు అర్థమయ్యేలా ఉండాలన్నారు. పలువురు విద్యార్థులందరూ కృష్ణవేణి జూనియర్ కళాశాలలో అడ్మిషన్ కావాలని విద్యార్థులకు కరస్పాండెంట్ అండ్ ప్రిన్సిపాల్ యానం మధు సూదన్‌రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బంగారం కోసమే వృద్ధురాలి హత్య : డీసీపీ



నవతెలంగాణ-హయత్ నగర్

ఓ వృద్ధురాలిని హత్య చేసి ఆమె వద్ద ఉన్న బం గారు ఆభరణాలు అపహరణ చేసిన ఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం అబ్దు ల్లాపూర్ మెట్ మండలం లోని తొరుర్ గ్రామానికి చెం దిన కొంరెల్లి సతెమ్మ(82) ఒంటరిగా ఆమె తన ఇంట్లో నివాసం ఉం టున్నారు. ఆమెకు నలుగురు పిల్లలు. వారు వేరే వేరే ప్రాంతంలో స్థిరపడి నివాసం ఉంటున్నారు. 3న తన బంధువుల పెండ్లి ఉండడంతో వెళ్లి అక్కడి నుంచి వనస్థలిపురంలో తన కుమా రుడి ఇంట్లో ఉండి మరుసటి రోజు 4న తన స్వగ్రామం అయిన తొరుర్‌కు వచ్చింది. రాత్రి 11 గంటల సమ యంలో కొందరు గుర్తు తెలియని దుం డగులు ఆమెను హత్య చేసి ఆమె వద్ద ఉన్న సుమారు21 తులాల బంగారు ఆభం ణాలు అపహరించి పారిపో యారు. సమాచారం అందుకుని ఘటన స్థలానికి రాచ కొండ పోలీస్ కమిషనర్ దేవేందర్ సింగ్‌చౌహన్ చేరుకుని అక్కడ ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించి నింది తులను పట్టుకున్నారు. ఏండ్ల రాకేష్ ఇతని స్వస్థలం నారాయణపేట్ జిల్లా, దామరగిడ్డ గ్రామం, మహబూబాబాద్ జిల్లాకు చెందిన గుండ పాటిలలితా గత కొంతకాలంగా తొరూర్‌లో సహజీవనం సాగిస్తూ కూలీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. మృతురాలి సతెమ్మ ఇంట్లో అద్దెకు వుంటుం డడంతో ఆమె ఒంటికి ఉన్న బంగా రంపై కన్ను పడింది. 4న ఆమె నిద్రిస్తున్న సమయంలో రాకేష్ దిండును వృద్ధురాలి మొహంపై పెట్టి ఊపిరి ఆడకుండా చేసి హత్య చేశారు. అనంతరం ఆమె మెడలో ఉన్న 23 తులాల బంగారం తీసుకుని అక్కడి నుంచి పరార య్యాడు. ఫిర్యాదు అందినా 4గంటల్లో నిందితులను అదుపు లోకి తీసుకుని వారి వద్ద నుండి 23తులాల బంగారాన్ని స్వాధీనం చేసుకుని వారి రిమాండ్‌కు తరలించారు. వెంట ఎస్‌ఓటీ డీసీపీ మురళీధర్, వనస్థలిపురం ఏసీపీ పురుషోత్తం రెడ్డి,ఎస్ ఓ టీ ఏసీపీ వెంకన్న,హయత్ నగర్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, క్రైమ్ ఇన్స్పెక్టర్ నిరంజన్, ఎస్ఐ శ్రీనివాస్‌రావు, సిబ్బంది కరుణాకర్ పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



నవతెలంగాణ-ఘట్కేసర్

ఘట్కేసర్ మున్సిపల్‌కు చెందిన టి.సునీతకి అనారోగ్య సమస్య వల్ల ఆస్పత్రిలో చికిత్స అయ్యే ఖర్చు నిమిత్తం సీఎం రిలీఫ్‌కి దరఖాస్తు చేసుకున్నారు. సోమవారం ఆమెకు మంజూరైన రూ.60.000/- చెక్కును ఘట్కేసర్ మున్సిపాలిటీ వైస్ చైర్మెన్ పలుగుల మాధవ్ రెడ్డిలి సోమవారం లబ్దిదారునికి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన రిలీఫ్ ఫండ్ ఎంతోమంది పేదలు ఈ పథకాన్ని సద్వినియోగపరుచుకుంటున్నారని ఆయన తెలిపారు ఈ కార్యక్ర మంలో కౌన్సిలర్ బండారి ఆంజనేయులు గౌడ్, బేతాళ నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిపై కేసు నమోదు చేయాలి



- ఎల్బీనగర్ బీఆర్‌ఎస్ అరాచకాలను రూపుమాపాలి
- కాంగ్రెస్ కార్పొరేటర్‌పై భౌతికదాడి చేసిన నిందితులను అదుపులోకి తీసుకోవాలి
- వనస్థలిపురం పోలీస్ స్టేషన్ ముందు కాంగ్రెస్ శ్రేణులు బైఠాయించి ధర్నా

నవతెలంగాణ-వనస్థలిపురం

ఎల్బీనగర్ నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ పార్టీ అరాచకాలను రూపుమాపాలని, భౌతిక దాడులకు పూనుకుంటున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అనుచరులను వెంటనే అరెస్టు చేసి, ఎమ్మెల్యేపై కేసు నమోదు చేయాలని సోమవారం వనస్థలిపురం పోలీస్ స్టేషన్ ముందు పెద్ద ఎత్తున కా ంగ్రెస్ శ్రేణులు బైఠాయించి ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. మన్సురాబాద్ ఎంఈరెడ్డి గార్డెన్‌లో విద్యుత్‌శాఖ నిర్వహించి న దశాబ్ది ఉత్సవాలలో ఎమ్మెల్యే ప్రసంగం అనంతరం కాంగ్రెస్ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్‌రెడ్డి మైక్ అడగడంతో ఇవ్వకుండా గొడవ దారితీసింది. దీంతో ఎమ్మెల్యే అనుచ రు లు కార్పొరేటర్ రాజశేఖర్‌రెడ్డిపై కాకుండా అతని అను చరు డు ప్రవీణ్‌రెడ్డిపై దాడికి పూనుకున్నారు. దీంతో కాంగ్రెస్ శ్రేణులు వనస్థలిపురం పోలీస్‌స్టేషన్‌కి చేరుకుని జరిగిన సంఘటన లిఖితపూర్వకంగా రాసి వనస్థలిపురం సీఐ జలంధర్‌రెడ్డికి అందజేశారు. వెంటనే ఎమ్మెల్యేపై కేసు నమోదు చేసి ఎమ్మెల్యే అనుచరులను అదుపులోకి తీసుకో వాలని వనస్థలిపురం పోలీస్ స్టేషన్ ముందు ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ మల్‌రెడ్డి రామిరెడ్డి నేతృత్వంలో బైఠాయించి ధర్నా చేశారు. ఎమ్మెల్యేపై కేసు నమోదు చేసిన ఎఫ్ఐఆర్ కాఫీ ఇచ్చేంతవరకు ధర్నా విరమించేది లేదని పోలీస్ స్టేషన్ ముందు బైఠాయించారు. దీంతో బీజేపీ కార్పొరేటర్లు రాగుల వెంకటేశ్వరరెడ్డి, లచ్చిరెడ్డి, వంగ మధు సూదన్ రెడ్డి, కళ్లెం నవజీవన్ రెడ్డిలు మద్దతు పలికారు. పోలీస్ స్టేషన్ ముందు సుమారు నాలుగు గంటల పాటు ధర్నా కొనసాగింది. ఈ ధర్నా కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జక్కిడి ప్రభాకర్ రెడ్డి, రమేష్ రెడ్డి, రామ కృష్ణా రెడ్డి, జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ ఇంధన సామర్థ్యం దినోత్సవం వేడుకలు



నవతెలంగాణ-సంతోష్ నగర్

కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని ఉచిత విద్యుత్ దశాబ్ద ఉత్సాహంలో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమని మలక్‌పేట్ ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల అన్నారు. సోమ వారం సీఎం కేసీఆర్ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ హైదరాబాద్ ఎంపీ ఏఐఎంఐఎం నేత అసదుద్దీన్ ఓవైసీ ఆదేశం మేరకు ప్రపంచ ఇంధన సామర్థ్యం దినోత్సవం సందర్భంగా ట్రాన్స్ కోటీ ఎస్ఎస్‌పి పిసిఎల్, ఏఈ హనుమంత్ రెడ్డి, అధికారులు సిబ్బంది కలిసి ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేస్తూ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇంధన వినియోగాన్ని తగ్గించడం పై అవగా హన కల్పించేందుకు ఈ అంతర్జాతీయ దినోత్సవం ప్రతి మార్చి 5న నిర్మిస్తున్నామన్నారు. ఎమ్మెల్యే మాట్లా డుతూ స్థానిక సమ స్యలు ఏమైనా ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మహమ్మద్ సైఫుద్దీన్ షఫీ, సైదాబాద్ కార్పొరేటర్ కొత్త కాపు అరుణా రవీందర్ రెడ్డి, అధికారులు సిబ్బంది పార్టీ శ్రేణులు అధ్యక్షులు యాక్టివ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నాగోల్‌లో ఘనంగా కోలేటి దామోదర్ గుప్త జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-నాగోల్



తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్త జన్మ దిన వేడుకలు నాగోల్ ఆర్యవైశ్య సంఘం, గౌరిశెట్టి ప్రభాకర్ గుప్త సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం నాగోల్ చౌరస్తాలో ఎంతో అంగరంగ వైభవంగా జరిగాయి. ఇందులో భాగంగా కేక్ కట్ చేసి వాసవి మాతకు ఘనంగా పూజలు చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా బొగ్గారపు శరత్ చంద్ర, ఐవిఎఫ్ రాష్ట్ర అధ్యక్షురాలు ఉప్పల రాజలక్ష్మి, ఉప్పల్ మండల్ ప్రెసిడెంట్ మంచి కంటి రాజు వర్ధన్ గుప్త పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోలేటి దామోదర్ గుప్తకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలు పుతూ ఆయన నిండు నూరేళ్ల ఆయురా రోగ్యాలతో జీవించాలని కోరారు. ఉప్పల్ మండల్ జనరల్ సెక్రటరీ పోతుగంటి ప్రవీణ్ కుమార్ గుప్త మాట్లాడుతూ కోలేటి దామోదర్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ నాగోల్ బగాయత్‌లో ఆర్యవైశ్యులకు ఐదు ఎకరాల స్థలం సీఎం కెసిఆర్ ద్వారా ఇప్పిచ్చిన ందుకు కోలేటి దామోదర్ గుప్తకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రెండువేల మందికి పైగా అన్నదాన కార్యక్ర మంలో పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిక్షపతి గుప్త, లక్ష్మీనారాయణ, రాజ మల్లయ్య, జగన్, యాదయ్య, విశ్వనాథ్, కుమార స్వామి, సతీష్, సంపత్, బంధు మిత్రులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతీ ఒక్కరు కృషి చేయాలి

జల్‌పల్లి మున్సిపల్ కమిషనర్ వసంత

నవతెలంగాణ-బడంగ్‌పేట్



పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరు తమ వంతుగా కృషి చేయాలని జల్‌పల్లి మున్సిపల్ కమిషనర్ వస ంత అన్నారు. సోమ వారం మహేశ్వరం నియోజకవర్గం జల్ పల్లి మున్సిపల్‌లో ప్ర పంచ పర్యావరణ దినోత్స వం సందర్భంగా కమిషనర్ జలపల్లి మున్సిపాలిటీలో ఉన్నా బయో మైనింగ్ ప్రాంతాన్ని సందర్శిం చారు. అనంతరం క్యూబ్ బయో ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ వారి అద్వర్యంలో చెట్లను నాటారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా స్వచ్ఛ భారత్, స్వచ్ఛ తెలంగాణ, స్వచ్ఛ సర్వేక్షణ్ 2023లో భాగంగా జలపల్లి మున్సిపాలిటీలో వృధా టైర్లలో పూలను పెంచి, అందమైన ఆవిష్కరణల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణలో బాగంగా హరిత హారం కార్యక్రమంలో మొక్కలను నాటడంతో కాలుష్య నియం త్రణ కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ అయేష, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

6నెలల్లో విద్యుత్ సమస్యకు పరిష్కారం చూపాం

ఎల్.బి.నగర్ శాసనసభ్యులు సుధీర్‌రెడ్డి



నవతెలంగాణ-హయత్ నగర్

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆటోనగర్‌లో ఉన్న సబ్ స్టేషన్ వద్ద తాను ఎమ్మెల్యేగా ఉన్న సమ యంలో విద్యుత్ సమస్యలపై పోరాటం చేస్తేనే ముఖ్య మంత్రి కేసీఆర్ స్పందించి 6నెలల్లో పూర్తి స్థాయిలో విద్యుత్ సమస్యలు లేకుండా పోయిందని యల్‌బి నగర్ శాసన సభ్యులు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి గుర్తు చేశారు. సో మవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్యుత్ ప్రగతి కార్యక్రమం మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని ఎంఈ రెడ్డి గార్డెన్ నిర్వహిం చా రు. మొదటగా జాతీ య జండా ఎగురవేసి, జ్యోతి ప్రజ్వలన చేసి తదనం తరం ఆయన మాట్లాడుతూ తెలం గాణ ప్రభుత్వం వి ద్యుత్తు రంగంలో సాధించిన విజయం అసాధారణ మైనదని కొనియాడారు. ముఖ్య మంత్రి కేసీఆర్ విద్యుత్తు రంగంలో నమ్మశక్యంకాని విజయాన్ని నమోదు చేశారని, ఉమ్మడి రాష్ట్రంలో అలు ముకున్న చిమ్మ చీకట్లను స్వరాష్ట్రంలో తరిమేసి వెలుగులు నింపారు. దేశంలో మరే రాష్ట్ర ప్రభుత్వం రైతులకు, ప్రజలకు, పరిశ్ర మలకు ఇవ్వని విధంగా 24 గంటల నిరంతరాయ విద్యుత్తును అందిస్తున్నార న్నారు. ఈ కార్యక్రమంలో లిం గోజిగూడా కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డి, ఎల్.బి. నగర్ సర్కిల్ కమిషనర్ మారుతీ దివాకర్, మాజీ కార్పొరేటర్లు కొప్పుల విఠల్ రెడ్డి, జిట్టా రాజశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు గజ్జల మధుసూదన్ రెడ్డి, నల్ల రఘుమారెడ్డి, కోసనం వెంకట్ రెడ్డి, సుంకోజు కృష్ణమా చారి, డేరంగుల కృష్ణ, డివిజన్ అధ్య క్షులు జక్కిడి మల్లా రెడ్డి విద్యుత్ అధికారులు ఎస్.ఈ.కరుణాకర్ బాబు, డి.ఈ.లు రామకృష్ణ, రాం మోహన్, సంధ్య రాణి, ఏడీఈ యుగేందర్ ఎస్.ఏ.ఓ.రమణారెడ్డి పలువురు విద్యుత్ అధికారులు, సిబ్బంది, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాల్లో దాడులు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్యుత్ ప్రగతి లో జరిగిన సమావేశంలో మొదటగా లింగోజిగూడ కార్పొరేటర్(కాంగ్రెస్)దర్పల్లి రాజ శేఖర్ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రం లో రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి ఉండగా రైతులకు 9గంటల విద్యుత్ అందించా మని గుర్తు చేశారు. అధికా రికంగా జరు గుతున్న కార్యక్రమంలో ప్రతిపక్షాలను పిలవకుండా కేవలం బీఆర్ఎస్ వారికే ఆహ్వానం ఇవ్వడం సరికాదని అధికారులకు హితబోధ చేశారు. ఆ తర్వాత ఎమ్మెల్యే, ఎంఆర్‌డీసీ చైర్మన్ సుధీర్‌రెడ్డి మాట్లా డుతూ ఉమ్మడి రాష్ట్రంలో, తెలంగాణ ప్ర భుత్వం వచ్చాక విద్యుత్ ఉత్పత్తి పై ప్రసం గం చేసాక, అధికారులు నియోజకవర్గ పరిధిలో ఉన్న అన్ని పార్టీల ప్రజా ప్రతినిధులకు ఆహ్వా నం అందించారని, అదే లేకపోతే నీవు ఎలా ఇక్కడికి వచ్చావని, అది గుర్తు చేసుకో అనడంతో ఒక్కసారిగా బీఆర్ఎస్ కార్యకర్తలు నవ్వసాగారు. సభ ముగిశాక ఎమ్మెల్యే వద్ద నుండి మైక్ లాక్కుని వివరణ ఇచ్చేందుకు కార్పొరేటర్ ప్రయత్నం చేయగా స్టేజి పైన ఉన్న బీఆర్ఎస్ నేతలు కార్పొరేటర్‌ను కిందకి లాక్కుని వెళ్లారు. కొద్దీ సేపు ఆగక కార్పొరేటర్ ఎమ్మెల్యేను అడిగే ప్రయత్నం చేస్తుండగా ఎమ్మెల్యే అనుచరులు ఒక్క సారిగా కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డిని దాడి చేశారు. అక్కడే ఉన్న పోలీసులు కేవలం కార్పొరేటర్‌ను మాత్రమే అడ్డగించారు. కానీ ఎమ్మెల్యే అనుచరులను ఏ మాత్రం వారించ లేక పోయారు. ఎమ్మెల్యే అనుచరులు చేస్తున్న అరాచకాలు చూస్తుంటే ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

కొత్త సాంకేతికలను దృష్టిలో పెట్టుకొని విద్యార్థులు నిర్ణయం తీసుకోవాలి

ఓయూ వైస్‌ఛాన్స్‌లర్, ప్రొఫెసర్ ఎన్.రామచంద్రం



నవతెలంగాణ-ఘట్కేసర్

విద్యార్థులు ఇంజనీరింగ్‌లో కొత్త సాంకేతికతలను దృష్టిలో పెట్టుకొని తమ కోర్సులపై సమాచారంతో నిర్ణయం తీసు కోవాలని ఓయూ వైస్ ఛాన్సులర్, ప్రొఫె సర్ ఎన్.రామచంద్రం అన్నారు. మం డలంలోని వెంకటాపూర్ అను రాగ్ యూనివర్సిటీలో అనురాగ్ విశ్వవి ద్యాలయం అనురాగ్‌సెట్ 2023 టాప్ 10 ర్యాంకర్‌లను సత్కరించింది. ఫలితా లను విడుదల చేసి ర్యాం కులను ప్రకటించారు. ఈ సంద ర్భంగా అనురాగ్ యూనివర్సిటీ కోర్సుల్లో ప్రవే శం పొందిన మొదటి 500 మంది విద్యా ర్థులకు అర్హతను బట్టి ఉచిత ల్యాప్‌టాప్‌లు అందజేస్తామని అనురాగ్ యూనివర్సిటీ సీఈవో ఎస్.నీలిమ ప్రకటించారు. డైరెక్టర్, అడ్మిషన్స్ డైరెక్టరేట్ కన్వీనర్ అనురాగ్‌సెట్ డాక్టర్ ఎం శ్రీనివాసరావు 2023 స్వాగత ఉపన్యాసం చేశారు. ఈ సందర్భంగా విద్యా ర్థులు తల్లిదండ్రులను ఉద్దేశించి నాయకులు ప్రసంగిం చా రు. ఏదైనా విశ్వవిద్యాలయం నుండి గ్రాడ్యుయేట్ చేసిన వి ద్యార్థులు పొందే ప్లేస్‌మెంట్‌ల నాణ్యత గొప్ప విద్యకు మంచి సంకేతం. ఏయు విద్యార్థులు టిసిఎస్ కాగ్నిజెంట్, మె దలైన కొన్ని పరిశ్రమల నుండి అద్భుతమైన ఆఫర్‌లను పొందారు. ఈ కార్యక్రమంలో అనురాగ్ సీఈవో నీలిమ సాటజీ ప్లానింగ్ డైరెక్టర్ అనురాగ్ పల్ల ప్రొఫెసర్ ఏం ముత్తారెడ్డి డెన్ ఆఫ్ ఎగ్జామినేషన్ ప్రొఫెసర్ కే సుధీర్ రెడ్డి డెన్ అకాడమిక్స్ ప్లానింగ్ ప్రొఫెసర్ వి విజయకుమార్ డెన్ స్కూల్ ఆఫ్ ఇం జనీరింగ్ ప్రొఫెసర్ జి విష్ణుమూర్తి మహిపతి శ్రీనివాసరావు ఆర్ ఎన్‌డి డెన్ సతీష్ కుమార్ విద్యా ర్థులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాల సందర్భంగా 30 రోజులు ఉచిత వైద్య సేవలు



సత్యం హెూమియోపతి చైర్మెన్ గుజ్జ సత్యం

నవతెలంగాణ-చైతన్యపురి

కార్పొరేట్ హెూమియోవైద్యం అందరికీ అందు బాటులో లభించాలనే లక్ష్యంతో సత్యం హెూమి యో పతిని 2018లో స్థాపించినట్లు సత్యం హెూమియోపతి చైర్మన్ గుజ్జ సత్యం తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ సత్యం హెూమియోపతిలో సుదీర్ఘ అనుభవజ్ఞులైన డాక్టర్లు, సిబ్బంది అందించిన సేవలకుగాను జాతీయ స్థాయిలో బెస్ట్ హెూమియోపతి అవార్డు లభించినట్లు ఆయన పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు సందర్భంగా 30 రోజులపాటు జూన్ 2 వ తేదీ నుంచి జులై 2 వరకు ఉచిత హెూమియోవైద్య శిబిరం నిర్వహించి, ఒక నెల మందులను ఉచి తం గా ఇవ్వనున్నట్లు తెలిపారు. సామజిక సేవలో భాగంగా ఇప్పటి వరకు ఎన్నో హెల్త్ క్యాంపుల ద్వారా హెూమియోపతి మం దులను, సేవలను కొన్ని వేల మందికి ఉచితంగా ఇచ్చామని, కరోనా కాలంలో ఉచిత హెూమియోపతి ఇమ్యూనిటి బూస్టర్ ద్వారా ఎన్నో వేల మందికి ఇమ్యూనిటి పెంచడం ద్వారా చేయూత అందించామన్నారు. ఆన్‌లైన్ కన్సల్టేషన్, కొరియర్ సౌకర్యం కూడా అందు బాటులో ఉంచామని తెలి పారు. ఈ కార్యక్రమంలో మెడికల్ డైరెక్టర్ రాజేష్ కుమార్, డాక్టర్ రాధిక, డాక్టర్ గాయత్రి, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సదావకాశాన్ని వినియోగించు కోవాలనుకునేవారు ఫోన్ : 9121219595, 7337476161, 7337477171 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిండ్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం..

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఆరోగ్యవంతమైన జీవితం కోసం ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిద్దామని ఫోరం ఫర్ ఏ బెటర్ చైర్మెన్ వేదకుమార్ మణికొండ తెలిపారు. ఫోరం ఫర్ ఎ బెటర్ హైదరాబాద్ తన 23వ వార్షిక సమావేశాన్ని సికింద్రాబాద్, బన్సీలాల్‌పేట స్టెప్‌వెల్ ఆవరణలో నిర్వహించారు. ఆక్స్ ఫర్డ్ గ్రామర్ స్కూల్ విద్యార్థులు స్వాగత గీతాన్ని ఆలపించగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ ఏడాది ప్రపంచ పర్యావరణ దినోత్సవం థీమ్ 'ప్లాస్టిక్ కాలుష్యాన్ని జయించండి- ప్లాస్టిక్ కాలుష్యానికి పరిష్కారాలు' కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వేదకుమార్ మణికొండ మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన, ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని ప్రోత్సహించడానికి ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడానికి ప్రభుత్వ శాఖలు ప్రయత్నిస్తున్నాయన్నారు. పెరుగుతు



న్న కాలుష్యం నుంచి మన పర్యావరణాన్ని రక్షించడానికి ప్రభుత్వం విస్తతమైన చర్యలు తీసుకుంటోందని వివరించారు. మెరుగైన సమాజం కోసం రోజువారీ కార్యకలాపాల్లో ప్లాస్టిక్ నిర్మూలనలో వ్యక్తుల భాగస్వామ్యం కూడా ఎంతో అవసరమని తెలిపారు. విషపూరిత వ్యర్థాలు, పారిశ్రామిక వ్యర్థాలు, ప్లాస్టిక్ మరియు ఇతర కాలుష్యాలు కలవడం వల్ల వనరులు అనేకం కలుషితం అవుతున్నాయన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించడానికి వివిధ పద్ధతులను అవలంభించాలని పౌరులను కోరారు. శిథిలావస్థలో ఉన్న తెలంగాణలోని మెట్లబావుల పరిరక్షణ, పునరుద్ధరణ చేయడంతో తెలంగాణకు అంతర్జాతీయ ప్రాముఖ్యతను తీసుకురావడానికి దోహదపడిందని అభినందించారు. కార్యక్రమంలో ఫోరం ఫర్ ఎ బెటర్ హైదరాబాద్ కోఆర్డినేటర్ కే.ప్రభాకర్, ఎఫ్.బీ.హెచ్ వైస్ చైర్మెన్ ఎం.హెచ్.రావు, ఎఫ్.బి.హెచ్ సంయుక్త కార్యదర్శి సంఘమిత్ర మాలిక్, ఆర్కిటెక్ట్ జి.సూర్యనారాయణమూర్తి, ప్రొఫెసర్. నీరజ, గండిపేట వెల్ఫేర్ సొసైటీ ఫోరం ఫర్ బెటర్ హైదరాబాద్ సభ్యులు రాజేశ్వరి, ఆక్స్ ఫర్డ్ గ్రామర్ హైస్కూల్, బైబిల్ హౌస్ హాస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు.



రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు

నవతెలంగాణ-అంబర్‌పేట

రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అంబర్‌పేట డివిజన్‌లోని క్రౌన్ ఫంక్షన్ హాల్‌లో విద్యుత్ రంగంలో సాధించిన ప్రగతి కార్యక్రమంలో బీఆర్ఎస్ అంబర్ పేట నియోజకవర్గ ఇన్‌చార్జి ఎడ్ల సుధాకర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు గరిగంటి రమేష్, మాజీ కార్పొరేటర్ పులి జగన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎడ్ల సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం వస్తే తెలంగాణ మొత్తం అంధకారమవుతుందనీ, కరెంటు ఉండదని అప్పటి ముఖ్యమంత్రులు ఎగతాళి చేశారు.. కానీ సీఎం కేసీఆర్ పాలనలో 24 గంటల నాణ్యమైన కరెంటు ఇవ్వడం ఎక్కడా విద్యుత్ కోతలు లేకపోవడం తెలంగాణ అభివృద్ధికి నిదర్శనమన్నారు.రాష్ట్రం ఏర్పడ్డ సమయంలో విద్యుత్ సంక్షోభం నుంచి ఈ తొమ్మిదేండ్లలో మిగులు విద్యుత్ వైపు పరుగులు పెడుతున్నామంటే విద్యుత్ రంగంలో ప్రభుత్వం సాధించిన ప్రగతి అభివృద్ధి అనీ, ముఖ్యమంత్రి సూచనలతో విద్యుత్ అధికారుల ఎనలేని కృషి వల్లే ఇది సాధ్యమైందన్నారు. గృహ వాణిజ్య పరిశ్రమలు అన్ని రంగాలకు నిరంతర 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. ఈ కార్యక్రమంలో నాగేష్ గౌడ్, దేవిరెడ్డి విజితరెడ్డి, సుశీలరెడ్డి, సులోచన రెడ్డి, మురళికృష్ణ, జీవన్‌గౌడ్, బీవీ రమణ, కోట్ల రాము, దయానంద్, జనార్దన్, జేడీ రాహుల్, దిలీప్ కుమార్, బాబా గౌస్ పాషా, ప్రకాష్ రెడ్డి, పి.శంకర్, యూసఫ్, ఎండి.ఖలేద్, ఎండీ ఖైయుం, మతీన్, నాగమణి, లక్ష్మి, సూర్యలక్ష్మి ఆండాలు, దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లాలి

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లి వివరించాలని గుజరాత్ బావ్ నగర్ ఎంపీ డాక్టర్ భారతి బెన్ అన్నారు. సోమవారం హైదరాబాద్ పార్లమెంట్ గన్ ఫౌండ్రి డివిజన్‌లోని ప్రగతి మహావిద్యాలయ సెమినార్ హాల్లో పార్లమెంట్ ప్రవాస్ యోజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఏర్పడి తొమ్మిదేండ్లు పూర్తి చేసుకుందన్నారు. ప్రజల సంక్షేమం కోసం కేంద్రం కృషి చేస్తుందన్నారు. ప్రజల ఆరోగ్యం, రైతులు, పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలను కేంద్ర ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిందన్నారు. ఈ పథకాలను బీజేపీ కార్యకర్తలు గడపగడపకూ తీసుకెళ్లి ప్రజలకు వివరించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జన్‌ధన్ ఖాతా, ఆయుష్మాన్ భారత్. రైతులకు ఆర్థిక సాయం లాంటి సంక్షేమ పథకాలతో ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. డాక్యుమెంటరీ రూపంలో సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఈటీవల ఒరిస్సాలో జరిగిన ప్రమాదంలో



మృతి చెందిన వారిపట్ల బాధను వ్యక్తం చేశారు. అనంతరం బొగ్గులకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ ప్రజలకు అందుతున్న వైద్యాన్ని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ పద్మజ, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దీప్తిలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ గోల్కొండ జిల్లా అధ్యక్షులు పాండు యాదవ్, స్థానిక కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓం ప్రకాష్, పార్లమెంటు కన్వీనర్ ఇంద్రసేనారెడ్డి, వాసు దేవరాజ్, మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్ చందర్ జీ.రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ప్రకాష్ రెడ్డి, గోషామహల్ కార్పొరేటర్ లాల్‌సింగ్, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఓం ప్రకాష్ పాల్గొన్నారు.



పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

నవతెలంగాణ-ముషీరాబాద్

పర్యావరణ పరిరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిదని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ పేర్కొన్నారు. సోమవారం సుందరయ్య పార్కులో అంతర్జాతీయ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సుందరయ్య పార్క్‌లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వెంకటకృష్ణ బబ్లు పార్క్ అసోసియేషన్ అధ్యక్షులు రమేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు ఆర్.మోజెస్, నర్సింగ్ ప్రసాద్, ప్రధాన కార్యదర్శులు మన్నె దామోదర్ రెడ్డి, ఆకుల అరుణ్‌కుమార్, నాయకులు పూస గోరఖ్నాథ్, శ్రావణ్ కుమార్, ముదిగొండ మురళి తదితరులు పాల్గొన్నారు.



మంచినీటి వృథాను అరికట్టాలి

నవతెలంగాణ-ముషీరాబాద్

బాగ్‌లింగంపల్లి ప్రధాన రోడ్డుపై మ్యాన్ హెూల్ ధ్వంసం కావడంతో ప్రతిరోజు మంచినీరు వృథాగా పోతుందనీ,అరికట్టాలంటూ రాంనగర్ డివిజన్ కార్పొరేటర్ జలమండలి బాగ్‌లింగంపల్లి సెక్షన్ మేనేజర్ జీవనజ్యోతిని కోరారు. జలమండలి అధికారులు స్పందించి తాత్కాలికంగా మరమ్మతులు చేయడంతో నీటి వృథా నిలిచిపోయింది.

ఆల్ ఇండియా శ్రీ విరాట్ విశ్వకర్మ ఉమెన్ అండ్ యూత్ ఫెడరేషన్ అంబర్‌పేట నియోజకవర్గం ఉపాధ్యక్షులుగా కృష్ణచారి

నవతెలంగాణ-అంబర్‌పేట

ఆల్ ఇండియా శ్రీ విరాట్ విశ్వకర్మ ఉమెన్ అండ్ యూత్ ఫెడరేషన్ అంబర్‌పేట నియోజకవర్గం ఉపాధ్యక్షులుగా ప్రేమనగర్‌కి చెందిన ఉల్లంగుల కృష్ణచారిని నియమించారు. ఏఐవీఎఫ్ సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో హైదరాబాద్ జిల్లా ఎగ్జిక్యూటివ్ బి.లక్ష్మణాచారి తెలం



గాణ ఇన్‌చార్జి శ్రీశైలం శ్రీని వాస్‌చారి, అంబర్‌పేట నియోజకవర్గం జనరల్ సెక్రెటరీ ఎస్.నరేందర్‌చారి, అంబర్ పేట డివిజన్ ఉపాధ్యక్షులు డి.ఎల్లాచారి, ఏజెన్ కుమార్ చారి, సంఘ సభ్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణచారి మాట్లాడుతూ చేతివృత్తుల వారికి ప్రభుత్వం ప్రకటించిన పథకాలను విశ్వకర్మ బంధువులందరికీ వచ్చేలా కృషి చేస్తాననీ, తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన ఏఐవీఎఫ్ సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు.



నూతన భారత రాష్ట్ర సమతి శంకుస్థాపన సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్‌కు నమస్కారం తెలియజేస్తున్న గోషామహల్ నియోజకవర్గం ఉద్యమకారుడు ఆర్‌వి మహేందర్ కుమార్. -సుల్తాన్‌బజార్



ప్రజల సురక్షితమే మా అభిమతం

నవతెలంగాణ-బంజారాహిల్స్

ఆదివారం రాత్రి 11 గంటల నుండి 12 గంటల వరకు బంజారా పోలీస్ స్టేషన్ పరిధిలోని రోడ్ నెంబర్ 12లోని కమాండ్ కంట్రోల్ (ఐసిసిసి) నుండి తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సురక్ష దినోత్సవం హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ అధ్యక్షతన ర్యాలీ ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి హెూం మంత్రి మహమ్మద్ అలీ హాజరై బెలూన్లు ఎగురవేసి జెండా ఊపి ర్యాలీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డీజీపీ అంజన్ కుమార్, సీపీ సివి ఆనంద్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీజీపీ మహేష్ భగవత్, సినీ గాయకుడు రాహుల్ సిప్లిగంజ్, హీరో అడివి శేష్, తదితరులు హైదరాబాద్ సిటీ పోలీస్ ఆఫీసర్స్ , సిబ్బంది పీస్ కమిటీ సభ్యులు 1200 మంది పాల్గొన్నారు.

ఓయూలో సెమినార్

నవతెలంగాణ-ఓయూ

ప్లాస్టిక్ కాలుష్యానికి పరిష్కారం అనే అంశంపై సోమవారం నేషనల్ సెమినార్ ఉస్మానియా విశ్వవిద్యాలయం, దూర విద్యా కేంద్రం సెమినార్ హాల్‌లో నిర్వహించారు. "ప్లాస్టిక్ కాలుష్యానికి పరిష్కారం" అనే అంశం పైన ఉస్మానియా విశ్వవిద్యాలయం యన్‌యస్‌యస్ విభాగం, కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ సంస్థలు సంయుక్తంగా నిర్వహించిన సెమినార్‌లో ఓయూ రిజిస్ట్రార్ ప్రొ.పప్పుల లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉండాలంటే తృణ ధాన్యాలు తినాలన్నారు. పర్యావరణ సమస్యలకు సరియైన ప్రత్యామ్నాయాలు కనుగొని మానవ జాతి భవిష్యత్తును పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి వ్యక్తి తమ తమ కుటుంబంలో జరుపుకునే పుట్టినరోజు ఒక్కొక్క చెట్టు నాటాలని పిలుపునిచ్చారు. నేటి సమాజంలో కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ సంస్థ వారు పరిశుద్ధమైన పర్యావరణాన్ని నిర్మించుటకు చేస్తున్న కృషిని అభినందించారు. "ప్లాస్టిక్ కాలుష్యానికి పరిష్కారం" హాజరైన వారందరితో "ప్రపంచ పర్యావరణ దినోత్సవ ప్రతిజ్ఞ" చేయించారు. ఈ కార్యక్రమంలో ఓయూ ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డా.సవీన్ సౌధ, ప్రెసిడెంట్, కౌన్సిల్ ఫర్ గ్రీన్



రెవల్యూషన్ సంస్థ లీల లక్ష్మారెడ్డి, పబ్లిక్ పాలసీ నిపుణులు దొంతి నరసింహారెడ్డి, అసోసియేట్ ప్రొఫెసర్, కేంద్రీయ విశ్వవిద్యాలయం, కేరళ డా.శివ కుమార్, చీఫ్ సైంటిస్ట్ అండ్ ప్రొఫెసర్, ఇండియన్ ఇనిస్టిట్యూట్ అఫ్ పెట్రోలీయం, డెహ్రాడూన్, డా.తల్లడ భాస్కర్, జెయస్ ఆర్ అన్నమయ్య, ఐఈసి స్పెషలిస్ట్, ప్లాస్టిక్స్/సాలిడ్ వేస్ట్ మెనేజ్మెంట్, రాజమండ్రి మున్సిపాలిటి సమాచార విభాగం, సైంటిస్ట్ "డి", ఫుడ్ టాక్సికాలజీ డివిజన్, అనురాధ అధికారి, సీనియర్ ప్రాజెక్ట్ అఫీసర్, ఐ.సి.యల్.ఈ.ఐ, డా.జి.యన్.జగన్, డా.ప్రియ కుమారి, డా.యన్ సాయి భాస్కర్ రెడ్డి సమన్వయ కర్తలుగా వ్యవహరించారు. కార్యక్రమంలో వివిధ కళాశాలల యన్‌యస్‌యస్ అధికారులు, విద్యార్థులు, పర్యావరణ వేత్తలు, సామాజిక వేత్తలు పాల్గొన్నారు.

13,702 ట్రాక్టర్ల విక్రయాలు

నవతెలంగాణ-సిటీబ్యూరో

సోనాలికా ట్రాక్టర్స్ అసాధారణమైన విధానం 2023లో మే నెలలో అత్యధికంగా 13,702 ట్రాక్టర్ల అమ్మకాలను నమోదు చేయడానికి కంపెనీని నడిపించింది. ఇందులో మే'23లో 11.42శాతం దేశీయ వృద్ధి ఉంది. ఇది కంపెనీగా పరిశ్రమ వృద్ధికి 4 రెట్లు (అంచనా 2.7%). 12,615 ట్రాక్టర్ల మునుపటి మే'22 విక్రయాల రికార్డును అధిగమించింది. ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ ట్రాక్టర్స్ లిమిటెడ్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ రామన్ మిట్టల్ మాట్లాడుతూ మే నెలలో అత్యధికంగా 13,702 ట్రాక్టర్ల అమ్మకాలను సాధించినందుకు, దేశీయ పరిశ్రమ వృద్ధిని 4శాతం వృద్ధితో అధిగమించినందుకు గర్వంగా భావిస్తున్నామన్నారు. రైతు శ్రేయస్సును నిర్ధారించడానికి దేశంలోని వ్యవసాయ ప్రకృతి దృశ్యాన్ని నడిపించడానికి, మార్చడానికి కంపెనీ నిబద్ధతను ఈ ఫీట్ నొక్కి చెబుతుందన్నారు.



ప్లాస్టిక్ కాలుష్యాన్ని ను పారదోలి, పర్యావరణాన్ని కాపాడాలి

నవతెలంగాణ-అంబర్‌పేట

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సోమవారం నల్లకుంట సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ కాలుష్యాన్ని పారదోలాలని నల్లకుంట కూరగాయల మార్కెట్‌లో ర్యాలీ నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ జ్యోతి బాయ్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడటం వల్ల అనేక అనర్థాలకు దారితీస్తుందనీ, అందుకు ప్లాస్టిక్‌ను నియంత్రించాలనీ, అందుకు ప్రజలందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సామాజిక వేత్త రాజీవ్ మాట్లాడుతూ ఈ ఏడాది ఐక్యరాజ్యసమితి "బీట్ ప్లాస్టిక్ పొల్యూషన్ నినాదాన్ని ఇచ్చిందనీ, ప్లాస్టిక్ పొల్యూషన్ ప్రపంచ మానవాళికే ముప్పుగా పరిణమించిందనీ, ప్లాస్టిక్ కాలుష్యం ఫలితంగా అనేక రకాల అనర్థాలను మనం ఎదుర్కొంటున్నామని తెలిపారు. ప్లాస్టిక్ వ్యర్థాలతో సముద్రాలు సైతం కాలుష్యమయ్యే పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్సీపీ నాయకులు శ్రీనాథ్ మాట్లాడుతూ ప్లాస్టిక్ పొల్యూషన్ మానవాళికి తీరని ముప్పనీ, ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నల్లకుంట సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు వి.మోహన్ రావు, ప్రధాన కార్యదర్శి మోహన్ నాయుడు, ఎన్సీపీ నాయకులు రమేష్ నాయుడు, రితేష్, వినోద్ నాయుడు, శ్రీనివాసరావు, అశ్విన్, కిషన్ రావు, నిర్వహణ కార్యదర్శి వీరయ్య, వెంకటస్వామి, శంకరం, కృష్ణ బాబు, రామ్ కుమార్, శివకుమార్, రమణ, ఉత్తం, జయచంద్ర, సుశాంత్, జయంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలి

నవతెలంగాణ-బంజారాహిల్స్



ఇకో ఫ్రెండ్లీ కాన్సెప్ట్‌తో నిర్మాణ సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని రాష్ట్ర ఐటీ శాఖ కార్యదర్శి జయేష్ రంజన్ అన్నారు. సోమవారం హైటెక్ సిటీలో 360 లైఫ్ ప్రాంగణంలో ఆయన ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ఇప్పటికే కోట్లాది మొక్కలు నాటామనీ, ఆ ప్రక్రియను మరింత ముందుకు తీసుకువెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భూతాపాన్ని తగ్గించేందుకు, ఇకో ఫ్రెండ్లీ విధానాన్ని పెంచేందుకు పర్యావరణంపై మొక్కలు నాటడమే కాకుండా వాటిపై భావితరాలకు అవగాహన కల్పించాల్సిన అవసరం కూడా ఉందన్నారు. ఈ సందర్భంగా 360 లైఫ్ సంస్థ అధినేత శ్రీకాంత్ మాట్లాడుతూ నగరంలో తొలిసారిగా ఇకో ఫ్రెండ్లీ కాన్సెప్ట్‌తో తాము బహుళ అంతస్తుల సముదాయాన్ని నిర్మిస్తున్నామని చెప్పారు. ఈ అపార్ట్‌మెంట్ పూర్తిగా గ్రీన్ కాన్సెప్ట్‌తో నిర్మించడంతో పాటు జీరో వేస్టేజ్ విధానంతో నిర్మిస్తున్నామని చెప్పారు. ఇక్కడే కూరగాయలు పండించడంతో పాటు వివిధ రకాల మొక్కలు పెంచడం, వ్యర్థాలతో కంపోస్టు తయారు చేయడం వాటిని తిరిగి వాడటం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర మాజీ చీఫ్‌సెక్రెటరీ ఎస్‌కె. జోషి, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ గౌరవాధ్యక్షుడు అజయ్ మిశ్రా, బాలీవుడ్ నటుడు ప్రకాశ్ బెలవాడి, నాగేష్, కల్పనా రమేష్, తిలోత్తం కొలను, నాగేష్ పాల్గొన్నారు.



ఘనంగా రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

గోషామహల్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాలకు చెందిన విద్యుత్ అధికారులు రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో బేగంబజార్ విద్యుత్ అధికారి నెహ్రూ నాయక్, ట్రూ బజార్ విద్యుత్ అధికారి శ్రీనివాస్, సీతారాంబాగ్ విద్యుత్ అధికారి గణేష్, తదితరులు పాల్గొన్నారు. ఈ ఘంగా పలువురు అధికారులను సన్మానించారు.

8న ఎన్‌టీఆర్ ఘాట్ వద్ద గంగమ్మ పూజ

నవతెలంగాణ-బంజారాహిల్స్



జాతికి అన్యాయం చేస్తే పోరాటం తప్ప మరో మార్గం లేదనీ, ఈ నెల 8వ తేదీన హుస్సేన్‌సాగర్ ఎన్‌టీఆర్ ఘాట్ వద్ద గంగపుత్రుల గంగమ్మ పూజ కార్యక్రమం ఉంటుందని పలువురు పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రదేశ్ గంగపుత్ర నగర సంఘల ఆధ్వర్యంలో సోమవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అధ్యక్షులు గడప శ్రీహరి, ప్రధాన కార్యదర్శి శరణార్తి చంద్ర ప్రకాష్ మాట్లాడారు. రాష్ట్రంలో ఉన్న 33 జిల్లాల గంగపుత్రులందరూ ఈ పూజకు హాజరై గంగపుత్రుల సత్తాను తెలియజేయాలన్నారు. వృత్తిపరమైన కులాల అభివృద్ధికి అసెంబ్లీ సాక్షిగా ప్రోత్సానందిస్తానని చెప్పిన ముఖ్యమంత్రి అధికారంలోకి వచ్చాక తమ గంగపుత్రులను అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2016 మిషన్ భగీరథ, కాకతీయ, బొచ్చులు, ఇతర చేపలు ఇచ్చి కొల్టిమీన్ ఎందుకు ఇవ్వటం లేదని ప్రశ్నించారు. జీవోల పేరిట న్యాయస్థానాల చుట్టూ తిప్పుతున్నారనీ, జీవో 6 నుంచి జీఓ 45 లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 52 కులాలకు అన్యాయం చేయడానికి ఒక కులం లబ్ది పొందడానికి తమకు అన్యాయం చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి మల్లేష్, ఉపాధ్యక్షులు సర్వోత్తమ్, బాలయ్య, లక్ష్మయ్య, కార్యదర్శులు భగవాన్, మహిళా కార్యదర్శి చక్ర సంగీత, భారతి, యువజన సంఘం అధ్యక్షులు సుధాకర్, నర్సింగ్ నగర సంఘం అధ్యక్షులు సదానంద్, ప్రధాన కార్యదర్శి పిల్లి శంకర్ పాల్గొన్నారు.

ప్లాస్టిక్‌ను సంపూర్ణంగా నిషేధించాలి



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా సింగిల్ యూస్ ప్లాస్టిక్‌ని సంపూర్ణంగా నిషేధించాలంటూ జీహెచ్‌ఎంసీ సర్కిల్-19 శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ విజయ్ కుమార్, రాంకీ సంస్థ ప్రతినిధి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో యూసఫ్‌గూడ బస్తీలో ర్యాలీ నిర్వహించారు. తమ సిబ్బందితో కలిసి కాలుష్య నియంత్రణలో తామందరం తమ కర్తవ్యాన్ని ప్రతిష్టంగా నిర్వహిస్తామని బ్యానర్లు ప్రదర్శించి వాగ్దానం చేశారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ప్లాస్టిక్ నిషేధాన్ని అమలుపరుస్తూ జీహెచ్‌ఎంసీకి సహకరించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. విజయ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ కాలుష్య నియంత్రణలో భాగంలో ప్రతి ఒక్కరూ భాగస్వాముల్ను కావాలన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇండ్లు, వీధుల్లో మొక్కలు నాటాలనీ, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఇలా చేస్తే మన వీధి, మన రాష్ట్రం, మన దేశం పరిశుభ్రంగా ఉంటుందని భావితరాల వాళ్ళకి ఇది ఎంతో ఆదర్శ ఉండాలన్నారు. అలాగే ఇది మన అందరి బాధ్యత అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ సిబ్బంది భారీగా పాల్గొన్నారు.



ఖైరతాబాద్ కార్పొరేటర్ పి.విజయారెడ్డి గాంధీ భవన్‌లో రాజస్థాన్ రాష్ట్రంలో గల సాదుల్పూర్ నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అంతర్జాతీయ గోల్డ్ మెడలిస్ట్, పద్మశ్రీ అర్జున అవార్డు గ్రహీత, కృష్ణ పూనియాని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, ములుగు ఎమ్మెల్యే సీతక్క, తదితరులతో మర్యాదపూర్వకంగా కలిశారు.

నవతెలంగాణ-బంజారాహిల్స్

యూసుఫ్‌గూడ డివిజన్ బూత్ కమిటీ సమావేశం

నవతెలంగాణ-జూబ్లీహిల్స్



జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ ఆధ్వర్యంలో యూసుఫ్‌గూడ డివిజన్‌లో బూత్ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు, జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ప్రతి ఇంటికి అందాయనీ, ప్రతి కార్యకర్త ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం బీఆర్‌ఎస్‌కు కంచుకోటగా మారడానికి ప్రతి కార్యకర్త బాగా కష్టపడ్డారని ప్రశంసించారు. నియోజకవర్గంలో జరుగుతున్న డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం, శాశ్వత నీటి సమస్య కోసం రేజర్వియోర్, దళితుల కోసం దళిత్ స్టడీ సర్కిల్, పేద ప్రజల కోసం మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ ఇలా రూ.కోట్లతో జరుగుతున్న అభివృద్ధి పనులను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ రాజకుమార్ పటేల్, డివిజన్ అధ్యక్షులు సంతోష్, ప్రధాన కార్యదర్శి నర్సింగ్ దాస్ పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

బోరబండ డివిజన్ రాజ్‌నగర్‌లో నివసిస్తున్న శ్రీనివాస్‌కు ముగ్గురు కుమారులు. అతను నిమ్స్ హాస్పిటల్లో వార్డ్ బాయ్‌గా పని చేస్తున్నాడు. తన రెండో కుమారుడు సాయికుమార్ సర్దార్ పటేల్ డిగ్రీ కళాశాలలో రెండో సంవత్సరం బీకాం చదువుతున్నాడు. అతను చదువుకుంటూనే బిగ్ బాస్కెట్‌లో డెలివరీ బాయ్‌గా పని చేస్తున్నాడు. కొన్ని రోజుల క్రితం అతని ఫోను పోగొట్టుకున్నాడు. దీంతో తండ్రి ఈఎంఐ పద్ధతిలో మరో ఫోన్ కొనిచ్చాడు. శుక్రవారం సాయంత్రం వాటర్ క్యాన్ తీసుకుని రావడానికి వెళ్లి బండిపై తిరుగు ప్రయానంలో రెండో ఫోను కూడా పోయింది. ఇంటికి వచ్చి చూసుకున్న సాయికుమార్ తన ఫోన్ పోయిందని అన్న, తండ్రితో చెప్పి మనస్థాపం చెందాడు. తండ్రి త్వరలో మరో ఫోన్ కొనిస్తాలే అని చెప్పాడు. తన నిర్లక్ష్యం కారణంగా రెండు ఫోన్లు పోగొట్టుకున్నట్టు భావించి శనివారం సాయంత్రం ఇంటి నుంచి ఎవరికి చెప్పకుండా వెళ్లిపోయాడు. అదే రోజు సాయంత్రం ఐదున్నర గంటలకు తన అన్నకు ఫోన్ చేసి తాను రైలు కింద పడి ఆత్మహత్య చేసుకుంటాననీ, తాను తల్లి, దండ్రులకు భారంగా ఉన్నాననీ, మీరిద్దరూ అమ్మా, నాన్నలను మంచిగా చూసుకోవాలని కోరుతూ ఫోన్ కట్ చేశాడు. కంగారుపడిన తండ్రి, అన్న వెంటనే బోరబండ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం చేశారు. సమీపంలోని అన్ని రైల్వే స్టేషన్‌ల వద్ద బంధువులు, స్నేహితులు వెతికారు. ఎక్కడా ఆచూకీ దొరకలేదు. చివరకు సికింద్రాబాద్ రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆదివారం సికింద్రాబాద్ రైల్వే పోలీసుల వద్ద నుండి సాయికుమార్ తండ్రికి ఫోన్ వచ్చింది. తుకారాం గేటు స్టేషన్ సమీపంలో రైలు కిందపడి రెండు ముక్కలుగా విడిపోయిన మృతదేహం గాంధీ హాస్పిటల్‌లో ఉందని వచ్చి పరిశీలించుకోవా లని చెప్పారు. తండ్రి, సోదరులు బంధు వులు గాంధీ హాస్పిటల్‌కి వెళ్లి చూడగాచనిపోయిన తన కుమారుడు బాడీని గుర్తించారు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని తల్లిదండ్రులకు అప్పగించారు.

జైస్వాల్ కులస్తులకు సంక్షేమ భవనం నిర్మించాలి



నవతెలంగాణ-అంబర్‌పేట

రాష్ట్రంలోని జైస్వాల్ కులస్తులకు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ భవనం నిర్మించాలని కల్వర్ జైస్వాల్ సభ విజ్ఞప్తి చేసింది. ఉప్పల్ బగాయత్‌లో ఐదెకరాల స్థలం రూ.5 కోట్ల కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. జైస్వాల్ కులస్తులను బీసీ బీ జాబితాలో చేర్చారని కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేసే విధంగా తహసీల్దార్లకు రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. మున్నూరు కాపు భవన్‌లో కల్వర్ జైస్వాల్ సభ ఆధ్వర్యంలో శతాబ్ది ఉత్సవాలు నిర్వహించారు. ఈ సభలో హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఎన్‌ఎస్‌కె.జైస్వాల్, కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్, కల్వర్ జైస్వాల్ సభ జాతీయ అధ్యక్షుడు అశోక్ జైస్వాల్, రాష్ట్ర అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ జైస్వాల్ తదితరులు మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా లక్ష మంది జైస్వాల్ కులస్తులు నివాసముంటున్నారని వారు తెలిపారు. జైస్వాల్ కులస్తులను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో జైస్వాల్ కులస్తులను భాగస్వామ్యం చేయాలని సీఎం కేసీఆర్ విజ్ఞప్తి చేశారు. జైస్వాల్ కులానికి చెందిన క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్నారని నైనా జైస్వాల్, జతిన్ దేవ్, వరుణ్ జైస్వాల్ టేబుల్ టెన్నిస్‌లో రాణిస్తున్నారని వారు తెలిపారు.

జైస్వల్ గార్డెన్ మంచినీటిపై దృష్టి సారించండి

నవతెలంగాణ-అంబర్‌పేట



జైస్వల్ గార్డెన్ మంచినీటి సమస్యపై అధికారులు దృష్టి సారించాలని జైస్వల్ గార్డెన్ రెసిడెన్సి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చింతల శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. సోమవారం జైస్వల్ గార్డెన్ మంచినీటి సరఫరా డ్రయినేజీ వ్యవస్థ పై డిప్యూటీ జనరల్ మేనేజర్ విష్ణువర్ధన్ రావుకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న సమస్యలు మౌలిక సదుపాయాల కల్పన కోసం అధికారులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మధుసూదన్ చారి, వినోద్ కుమార్, చంద్రశేఖర్, వల్లబ్, స్వామి గౌడ్, జైపాల్ రెడ్డి, సత్యనారాయణ, దిలీప్, రాములు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా చెరువుల పండగను విజయవంతం చేయాలి

- కలెక్టర్ అమోయ్ కుమార్



నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో క్షేత్రస్థాయిలో చెరువులను ప్రత్యక్షంగా పరిశీలించి అవసరమైన ఏర్పాట్లు చేసి జిల్లాలో మండల స్థాయి కమిటీ సమావేశాలు నిర్వహించి పకడ్బంధీ కార్యాచరణతో ముందుకు సాగాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ తెలిపారు. ఈనెల 7న సాగునీటి దినోత్సవం, 8న ఊరూరూ చెరువుల పండగపై సోమవారం అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 7వ తేదీన సాగునీటి దినోత్సవాన్ని జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. ప్రత్యేక రాష్ట్రం రాక ముందు రైతులు నీటి కోసం ఎదుర్కొన్న కష్టాలు, ఇబ్బందులు తెలియజేయడంతో పాటు అదే సమయంలో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తర్వాత సాగునీటి రంగంలో సాధించిన ప్రగతిని రైతులకు అర్థమయ్యేలా విశ్లేషిస్తూ వివరించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో వెయ్యి మందితో సభను ఏర్పాటు చేయాలని ఈ సభలో రైతులతో పాటు ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, ఇరిగేషన్ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొనాలన్నారు. అలాగే 7న కీసర మండలంలో ఉన్న చెర్యాల్ గ్రామంలో నాటికన్ చెరువుతో పాటు కుత్బుల్లాపూర్ నియోజ కవర్గంలోని దుండిగల్ పెద్ద చెరువు, గండిమైసమ్మ చెరువుల వద్ద ఆయా కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు.. ఈనెల 8న నిర్వహిం చనున్న ఊరూరా చెరువుల పండగ కార్యక్రమాన్ని పక్కా ప్రణాళికతో పకడ్బంధీగా నిర్వహించాలని ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగానే అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న ఊరూరా చెరువుల పండగ కార్యక్రమంలో ఎక్కువ సంఖ్యలో మహిళలు పాల్గొనేలా చూడాలన్నారు. గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించాలని.. చెరువుల వద్ద మైక్‌లను ఏర్పాటు చేసి తెలంగాణకు సంబంధిం చిన పాటలు వినిపించాలన్నారు. అదే విధంగా ఆయా చోట్ల గ్రామదేవతలకు పూజలు నిర్వహించడం, బతుకమ్మ, కోలాటం, బోనాలు, రంగవళ్లలను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. చెరువులను అందమైన పూలతో అలంకరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. దీంతో పాటు చెరువుల వద్ద గజ ఈతగాళ్లను, వాలంటీర్లను అందుబాటులో ఉంచుకోవాలని, ప్రతీ చెరువు వద్ద పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలన్నారు. గ్రామం నుంచి డప్పులు, బోనాలు, బతుకమ్మలు, మత్స్య కారుల వలలతో ఊరేగింపుగా బయలుదేరాల్సి ఉంటుందని తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని భౌరంపేట గ్రామంలోని పెద్ద చెరువుతో పాటు బాచుపల్లి మండలంలోని గండిమైసమ్మ చిన్ చెరువు, కుత్బులాపూర్ మండలంలోని చింతల్ చెరువులో పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం సభ, సాంస్కతిక కార్యక్రమాలు ,- బతుకమ్మ, కోలాటాలు - పాటలు, గోరటి వెంకన్న రాసిన "చెరువోయి.. మా ఊరి చెరువు" తదితర చెరువు పాటలు వినిపించాలన్నారు. ఇరిగేషన్ లో వచ్చిన ప్రగతి, తద్వారా పెరిగిన పంటల ఉత్పత్తి వివరాలు, మత్స్య సంపద, భూగర్భ జలాల పెరుగుదల.. తదితర వివరాలను తెలియజేస్తూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో పాటు కరపత్రాలు పంపిణీ చేసి చదివి వినిపించాలన్నారు. అనంతరం నాయకులు, ప్రజలు కలిసి చెరువు కట్ట మీద సహపంక్తి భోజనాలు చేయాలన్నారు.



ఎమ్మెల్యే సహకారంతో కాలనీలలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు

- కార్పొరేటర్లు రాజ్ జితేంద్ర నాథ్ , సబితా అనిల్ కిశోర్

నవతెలంగాణ- నేరేడ్‌మెట్

ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు సహకారంతో కాలనీలలో నెలకొన్న విద్యుత్ సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని మచ్చ బొల్లారం, వెంకటాపురం డివిజన్‌ల కార్పొరేటర్లు రాజ్ జితేంద్ర నాథ్ , సబితా అనిల్ కిశోర్ లు అన్నారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు సోమవారం కార్పొరేటర్లు భూదేవి నగర్ ,బందావన్ కాలనీలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఈ కాలనీలకు సంబంధించి రూ 6 లక్షల అంచనా వ్యయంతో చేపడుతున్న రీ కండెక్టర్ విద్యుత్ పనులను వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు సుదర్శన్ ,బాషా, నరేందర్ రెడ్డి, బిఆర్ ఎస్ నాయకులు మల్లేష్ గౌడ్, సంతోష్, కుట్టీ ,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు





ఎంఎన్‌జే క్యాన్సర్ ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ ఎన్.జయలత జన్మదినం పురస్కరించుకుని సోమవారం టీఎన్జీవో యూనిట్ అధ్యక్షురాలు వి.అరుణ జ్యోతి, కార్యదర్శి బి.శివ కుమార్, కె.చంద్రశేఖర్, కె.జగన్నాధం, సంపత్ కుమార్, రాజేష్ యాదవ్, బి.శివ కుమార్, పి. అమృతమ్మ, బి. సునీత కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

నవతెలంగాణ-సిటీబ్యూరో

కాలనీల అభివృద్ధిలో సంక్షేమ సంఘాల పాత్ర కీలకం

- ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి

నవతెలంగాణ-కాప్రా



కాలనీల అభివృద్ధిలో సంక్షేమ సంఘాల పాత్ర కీలకమని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి పేర్కొన్నారు. ఇటీవల నూతనంగా ఎన్నికైన నాగార్జున నగర్ ఫేస్ 1 కార్యవర్గం సభ్యులు సోమవారం ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్ష కార్యదర్శులు సింగిరెడ్డి నరసింహారెడ్డి, గుగులోతు బాలాజీ నాయక్, ఉపాధ్య క్షులు రేసు రామ్ రెడ్డి శ్రీనివాస్ గౌడ్, ఇతర కార్యవర్గ సభ్యులకు ఎమ్మెల్యే శాలువాలు కప్పి అభినందిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగా ఎన్నికైన సంక్షేమ సంఘం సభ్యుల ఆధ్వర్యంలోకాలనీ అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు. కాలనీ అభివద్ధి కోసం అవసరమైన నిధులను మంజూరు అయ్యేలా చొరవ తీసుకుంటానని స్పష్టం చేశారు. కార్యక్రమంలో నాయకులు, బుర్ర రమేష్ గౌడ్, రామచందర్రావు, ధర్మారెడ్డి, బీరయ్య, సత్యనారాయణ, సింగిరెడ్డి మల్లారెడ్డి, బలబద్ర రామకృష్ణ, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ నగర్ వాసులపై కుక్కల దాడి

- బాధితులను పరామర్శించిన రాగిడి లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ నియోజకవర్గం హెచ్‌బీ కాలనీ డివిజన్ ఎన్టీఆర్ నగర్‌లో ఆదివారం వీధి కుక్కల దాడిలో ఎన్టీఆర్ నగర్ వాసులు గాయపడ్డారు. ఈ ఘటనలో 60 ఏండ్ల వద్ధురాలిపై వీధి కుక్క దారుణంగా దాడి చేసింది. ఈ దాడిలో వృద్ధురాలికి తలభాగం, నుదుటి భాగం పూర్తిగా దెబ్బతిన్నాయి. సుమారు 38 కుట్లు పడ్డాయి. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ ఉప్పల్ నియోజకవర్గం నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి ఎన్టీఆర్ నగర్‌ను సందర్శించి ఆ వద్ధురాలని పరామర్శించారు, వారితోపాటు కుక్కల దాడిలో గాయపడ్డ వారందరిని పరామర్శించారు. తక్షణమే జీహెచ్‌ఎంసీ అధికారితో మాట్లాడి వారికి మెరుగైన వైద్యం కల్పించాలని కోరారు. దాడిలో గాయపడిన వద్ధురాలికి, రాజయ్యకు మెరుగైన చికిత్స కోసం రాగిడి లక్ష్మారెడ్డి నగదు సహాయాన్ని అందజేశారు. కుక్కల దాడిలో గాయపడ్డ క్షతగాత్రులను వెంటనే మెరుగైన చికిత్స కోసం ప్రయివేటు ఆస్పత్రిలో చూపించాల్సిందిగా డీసీని కోరారు. ట్రస్టు ద్వారా వారికి సహాయ సహకారాలు అందిస్తామని రాగిడి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు.

రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర మున్సిపల్ శాఖ సంబంధిత అధికారులు జీహెచ్‌ఎంసీ అధికారులు మొద్దు నిద్రలో ఉన్నారని మండిపడ్డారు. ఈ మహానగరంలో గత కొన్ని రోజులుగా వీధి కుక్కల దాడుల పట్ల వీరు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని తద్వారా చిన్నారులు ప్రాణాలు పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక డివిజన్ కార్పొరేటర్ ప్రభు దాసు ని పిలిపించి నిలదీశారు. వెంటనే వీధి కుక్కల దాడి నుండి ప్రజలను కాపాడాలని లేనియెడల జీహెచ్‌ఎంసీ ఆఫీస్ ముట్టడిస్తామని రాగిడి లక్ష్మారెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ బోర్డ్ డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ పొలిపాక అంజయ్య, ఎన్టీఆర్ నగర్ అధ్యక్షులు వాసు చారి, రిజ్వాన్, ఉప్పల్ యూత్ కాంగ్రెస్ సెక్రటరీ కప్పర సాయి గౌడ్, టిల్లు ముదిరాజ్, కోయిగూర బాలరాజు గౌడ్, లాజర్, మల్లికార్జున్, కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.



మొక్కలు నాటిన కార్పొరేటర్

నవతెలంగాణ-కంటోన్మెంట్

ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని మోండా డివిజన్ కార్పొరేటర్ దీపిక కుమ్మరిగుట్ట సోమవారం ప్రభుత్వ పాఠశాలలో మొక్కలు నాటారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ రక్షణకు అందరూ మొక్కలు నాటాలని సూచించారు.

దక్షిణ భారతీయంలో అవకాశాలు ఎక్కువ

నవతెలంగాణ-బంజారా హిల్స్



దేశంలోని అతిపెద్ద రీజినల్ ఈవెంట్స్ అసోసియేషన్లలో ఒకటైన తెలంగాణ ఛాంబర్ ఆఫ్ ఈవెంట్స్ ఇండ (టీసీఈఈ) జులై 24, 25 తేదిల్లో "టీసీఐఐ ఎస్ఎస్ఐడబ్ల్యుపిసి గ్లోబల్ 2023" పేరుతో సదస్సును నిర్వహించనున్నట్లు తెలిపింది. దక్షిణ భారతీయ వెడ్డింగ్ ప్లానర్స్ కాంగ్రెస్ అంతర్జాతీయ సదస్సులో ఎక్సలెన్స్ అవార్డుల కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేస్తున్న తెలిపింది. దీనికి తెలంగాణ టూరిజం మద్దతు ఇస్తుందని టిసిఐఐ ప్రెసిడెంట్ బలరామ్ బాబు తెలిపారు. రెండు రోజులపాటు జరగనున్న ఈ అంతర్జాతీయ సదస్సులో భారతీయ వివాహ పరిశ్రమలోని వివిధ రంగాలకు చెందిన నిపుణులను ఒకే చోట చేర్చనున్నామన్నారు.

జీహెచ్‌ఎంసీ అధికారుల ఆదేశాలు బేఖాతర్..!

- అదను చూసి అదనపు అంతస్థు స్లాప్
- భక్తి ముసుగులో బజారుపై నిర్మాణం
- చోద్యం చూస్తున్న కాప్రా టౌన్ ప్లానింగ్ అధికారులు



నవతెలంగాణ-నాచారం

భక్తి ముసుగులో బజారుపై అక్రమ నిర్మాణం చేపట్టి అదనపు అంతస్థుకు రాత్రికి రాత్రే స్లాబ్ నిర్మాణం చేపట్టిన సంఘటన నాచారం డివిజన్ పరిధిలో చర్చనీయాం శంగా మారింది. వివరాల్లోకి వెళ్తే అంబేద్కర్ విగ్రహం పక్కనే ఉన్న పోలేరమ్మ దేవాలయం పేరుతో ఒకవైపు నాచారం ప్రధాన నాలాను ఆక్రమించి మరొకవైపు రోడ్డుపై రెండు అంతస్తుల నిర్మాణం చేస్తున్నారు. అదేమిటి అని ప్రశ్నిస్తే ఆలయ నిర్మాణం చేయొద్దంటారా అంటూ ఎదురుదాడికి దిగుతున్నారు. ఆలయ నిర్వాహకులకు గతంలోనే జీహెచ్‌ఎంసీ అధికారులు నాలాను రోడ్డుపై నిర్మాణం చేయొద్దని ఆదేశించినట్టు సమచారం. అయితే వాటిని ఆలయ నిర్వాహకులు బేఖాతర్ చేసి ఆలయం పేరుతో పటేల్ కుంట చెరువు ప్రధాన నాలా, రోడ్డు ఆక్రమించి దర్జాగా నిర్మాణం చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. దాని పక్కనే అంబేద్కర్ విగ్రహం ఇరుకు బ్రిడ్జి శిథిలావస్థ దశలో ఉంది. భవిష్యత్తులో బ్రిడ్జ్ విస్తరణ చేయాలంటే ఆలయం ముసుగులో నిర్మిస్తున్న అంతస్థు అడ్డంగా ఉంటదని స్థానికులు చెబుతున్నా ఆలయ నిర్వాహకులు పొంతన లేని సమాధానాలు చెబుతూ పెడచెవున పెడుతున్నారని తెలుస్తోంది. అదును చూసి ఆదివారం రాత్రికి రాత్రి స్లాబ్ నిర్మాణం చేశారు. ఇదేమిటని స్థానికులు ప్రశ్నిస్తే గుడి సాకుతో తమ ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరించి కూల్చే దమ్ము ఎవరికీ ఉందంటూ సవాలు విసురుతున్నారు. భక్తి ముసుగులో బరితెగించిన వారు నాలాలను వదలరు... రోడ్లను వదలరు. పేరు దేవుడిది సంపాదన నిర్వహణకు అన్నట్టుగా ఉందని స్థానికులు చర్చించుకుం టున్నారు. నిర్మాణాన్ని తక్షణమే తొలగించి భవిష్యత్తులో బ్రిడ్జ్ నిర్మాణ విస్తరణకు అడ్డు లేకుండా చేయకపోతే నాచారం విలేజ్ నుంచి భవాని నగర్ వెళ్లేందుకు రాకపోకలకు అంతరాయం పొంచి ఉంది. ఇప్పటికైనా కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు న్యాక్ ఇంజనీర్లు, ఇరిగేషన్ ఇంజనీర్లు చొరవ తీసుకొని భక్తి పేరుతో భాజాప్త నాలాపై చేపడుతున్న ఆలయ నిర్మాణాన్ని, ఆదాయం పేరుతో రోడ్డును ఆక్రమించి చేపడుతున్న కమర్షియల్ సెటర్ల నిర్మాణాన్ని నిలుపుదల చేయా లని స్థానికులు కోరుతున్నారు. తక్షణమే కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ ఏసిపి శ్రీధర్ ప్రసాద్ చొరవ తీసుకొని నిర్మాణాన్ని నిలుపుదల చేయాలం టున్నారు. లేనిపక్షంలో నాచారం స్థానికులు ఐక్యంగా ఆందోళన పోరాటాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు.

మృతుని కుటుంబానికి బీఎల్‌ఆర్ ట్రస్ట్ అండ

నవతెలంగాణ-కాప్రా



జమ్మిగడ్డ నెహ్రూ నగర్‌కు చెందిన బలరాం అనే వద్ధుడు అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బీఎల్‌ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు బాధిత కుటుంబానికి కంటెస్టెంట్ కార్పొరేటర్, ట్రస్ట్ సభ్యుడు గూడ ఇంద్రయ్య ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రస్ట్ ద్వారా అనేక సామాజిక ,సేవ కార్యక్రమాలు చేపడుతున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో బీ స్వామి, నవీన్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

శాంతి భద్రతలు కాపాడటమే పోలీసుల ముఖ్య ఉద్దేశం

మంత్రి మల్లారెడ్డి
నవతెలంగాణ-మేడ్చల్

సమాజంలో శాంతిభద్రతలు కాపాడటమే పోలీసుల ముఖ్య ఉద్దేశమని మంత్రి మల్లారెడ్డి అన్నారు. పోలీస్ పటిష్టంగా ఉంటేనే ప్రజలందరూ క్షేమంగా ఉంటారని తెలిపారు. సోమవారం సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మేడ్చల్ పటణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఏసిపి కార్యాలయాన్ని,మున్సిపల్ పరిధిలోని 20వ వార్డులో ఏర్పాటు చేసిన 32సీసీ కెమెరాలను మంత్రి మల్లారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మేడ్చల్ జోన్



డీసీపీ సందీప్,ఏసిపి వెంకట్ రెడ్డిలతో కలసి పంపించారు ప్రారంభించారు.ఈ సంధర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా పోలీస్ పటిష్ట భద్రత,కమాండ్ కంట్రోల్ వంటి ఆధునిక పోలీస్ వ్యవస్థ కేవలం తెలంగాణ రాష్ట్రంలోనే ఉందని అన్నారు.మేడ్చల్ జిల్లా వ్యాప్తంగా నూతనంగా 9పోలీస్ స్టేషన్ లను ప్రారంభించుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిసిపి సందీప్,ఏసిపి వెంకట్ రెడ్డి,జెడ్పీ చైర్మన్ శరత్ చంద్ర రెడ్డి,సీఐ రాజశేఖర్ రెడ్డి,జడ్పిటిసి శైలజవిజయా నందా రెడ్డి,ఎంపీపీ రజిత రాజమల్లా రెడ్డి,మున్సిపాలిటీల చైర్ పర్సన్ లు మర్రి దీపిక నర్సింహా రెడ్డి,మద్దుల లక్ష్మీ శ్రీనివాస్ రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్,కౌన్సిలర్లు,ఆప్షన్ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

ఆలయ 14వ వార్షికోత్సవ వేడుకలను విజయవంతం చేయాలి



● అధ్యక్షులు డాక్టర్ చిల్లా రాజశేఖర్ రెడ్డి
నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ సర్కిల్ రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని పంచశీల కాలనీలో గల పరమేశ్వరి కపర్దీశ్వర 14వ వార్షికోత్సవ వేడుకలు ఈనెల 18న విజయవంతం చేయాలని తెలిపారు. ఆలయంలో ఆలయ కమిటీ సభ్యుల సమావేశం ఏర్పాటు చేశారు . ముందుగా ఆలయ కమిటీ చైర్మన్ కీర్తిశేషులు అనంతుల కరుణాకర్ రెడ్డి, చిత్రపటానికి పూలమాలలు వేసి సభ్యులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు లయన్ చిల్లా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కోసం కరుణాకర్ రెడ్డి చేసిన సేవలను ఎన్నటికీ మరువలేమని గుర్తు చేసుకున్నారు. ఆయన మా మధ్యలో లేకపోవడం ఎంతో బాధాకరమన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తామని అన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు ఆలయాభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ సలహాదారులు ఎల్. నాగరాజు గౌడ్ , లయన్, ఎాడూరు త్రినాథ్ ,మెహర్ బాబు, ఎస్. గట్టారెడ్డి, ఉపాధ్యక్షులు ఐ .వినోద్ బాబు, ప్రధాన కార్యదర్శి కిషోర్ బాబు, కోశాధికారి సలాది సత్యనారాయణమూర్తి, సభ్యులు ఎం. రాజిరెడ్డి ఆలయ ప్రధాన అర్చకులు కిరణ్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు వరం లాంటిది

● మెట్టు గోపాల్ రెడ్డి
నవతెలంగాణ-మేడ్చల్

సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు వరం లాంటిదని వార్డు సభ్యుడు మెట్టు గోపాల్ రెడ్డి అన్నారు.మండల పరిధిలోని రాయిలాపూర్



గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విజయలక్ష్మికి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు ఒక లక్ష 50వేలను సోమవారం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద గౌడ్ చేతుల మీదుగా లబ్ధిదారుడికి అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు మెట్టు గోపాల్ రెడ్డి,మాజీ సర్పంచ్ మెట్టు సురేందర్ రెడ్డి,కో ఆప్షన్ సభ్యులు బొక్క రాజీ రెడ్డి,బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి,నాయకులు విక్రమ్,కృష్ణ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

'ప్రజాసేవ కోసమే రాజకీయాల్లోకి సత్యం శ్రీరంగం'

ఘనంగా జన్మదిన వేడుకలు
నవతెలంగాణ-బాలానగర్

పీసీసీ సభ్యులు డా. సత్యం శ్రీరంగం జన్మదిన సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గంలోని బాలా నగర్ డివిజన్ అధ్యక్షులు మధు గౌడ్, ఓల్డ్ బోయిన్ పల్లి మాజీ అధ్యక్షులు నల్లోల రాజేందర్, అల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు షఫీఉద్దీన్, వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింహా యాదవ్, బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు క్రిష్ణా రాజ్ పుత్, కూకట్‌పల్లి డివిజన్ అధ్యక్షులు మేకల రమేష్, కేపీహెచ్‌బీ డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ శేఖర్ గజానంద్ ల ఆధ్వర్యంలో చీర్స్ ఫౌండేషన్, తార ఫౌండేషన్ అనాధ ఆశ్రమం, వృద్ధాశ్రమాలల్లో, అంగన్ వాడి స్కూళ్లో, టెంపుల్ బస్ స్టాప్ లో కేక్ కట్ చేసి, అనాథ పిల్లలకు, వృద్ధులకు, విద్యార్థులకు పండ్లను, పుస్తకాలను పంపిణి చేసి, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా వైస్ ప్రెసిడెంట్ దుర్గారాణి, మేడ్చెల్ జిల్లా మహిళా వైస్ ప్రెసిడెంట్ జ్యోతి, బంధిగ బాల నర్సింహా, తూము వేణు, జామీర్ హుస్సేన్, సత్యం యాదవ్, ముత్యాలు, మదారి శ్రీను, ఎండీ. జహంగీర్, ప్రకాష్ ముదిరాజ్, తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.



పోచమ్మ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, చింతల్ డివిజన్ పరిధిలోని భగత్‌సింగ్‌నగర్‌లో శ్రీ నల్ల పోచమ్మ ఆలయ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



విగ్రహ ప్రతిష్టపన మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం , సుభాష్ నగర్ 130 డివిజన్ పరిధిలోని ముత్యాల బస్తీలో నూతనంగా నిర్మించిన శ్రీ పోచమ్మ తల్లి ఆలయ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో సోమవారం ఎమ్మెల్యే వివేకానంద్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీ పోచమ్మ తల్లి దీవెనలు ప్రజలందరిపై తప్పక ఉంటా యన్నారు. ఆలయాల అభివృద్ధిలో ఎల్లప్పుడూ ముందుంటానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నవనీత్, విష్ణువర్ధన్ రెడ్డి , కృష్ణ ,శంకర్ ,నాయకులు యూసుఫ్ , ప్రభాకర్, అమరేందర్ రెడ్డి ,కావలి రవి , బైరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



నేరాల నియంత్రణకు నూతన పోలీస్ స్టేషన్‌లు

● ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు
నవ తెలంగాణ, కేపీహెచ్బీ

శాంతి భద్రతల పరిరక్షణలో తెలంగాణ పోలీసులు దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచారని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. సోమవారం అల్లాపూర్ డివిజన్ పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్ లో నూతనంగా నిర్మించిన పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవానికి ఆయన తో పాటు ఎమ్మెల్సీ నవీన్ రావు, సైబరాబాద్ సిపి స్టీఫెన్ రవీంద్ర, ఎసిపి చంద్రశేకర్, అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్, మేడ్చల్ జిల్లామైనారిటీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ గౌసుద్దీన్ లు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతం లో పేద, మధ్య తరగతి ప్రజలకు పోలీస్ స్టేషన్ అందుబాటులో లేనందున చాల ఇబ్బందులకు గురయ్యే వారన్నారు. గతంలో ఏ ప్రభుత్వాలు చేయని విధంగా తెలంగాణ ప్రభుత్వం పోలీస్ శాఖకు పెద్ద పీట వేస్తుందన్నారు. ప్రజలకు భద్రతతో పాటు నేరాల నియంత్రణకు నూతన పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేశామన్నారు. కార్పొరేటర్ మాట్లాడుతూ అల్లాపూర్ డివిజన్ రోడ్లు, డ్రైనేజీలు, మంచినీరు, కరెంటు, ఇంత అభివృద్ధి చెందిందంటే ఎమ్మెల్యే కృష్ణారావు కారణం అని తెలిపారు. బస్తీలో నెలకొన్న సమస్యలన్నిటిని ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సీఐ



ఆంజనేయులు కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు లింగాల ఐలయ్య, కోఆర్డినేటర్ వీరారెడ్డి, అబ్దుల్ రహీం, ప్రధాన కార్యదర్శి పిల్లి తిరుపతి,నాగుల సత్యం, జావెద్ షరీఫ్ బాబా, జ్ఞానేశ్వర్, సంజీవరెడ్డి, సంజీవ, నూర్ ఖాన్, శ్రీనివాస్, మస్తాన్ రెడ్డి, యోగిరాజు, మహిళా అధ్యక్షురాలు పార్వతమ్మ, మహిళా ప్రధాన కార్యదర్శులు ముత్యాల దుర్గ, ఆర్ శివ, శ్రీనివాస్ రెడ్డి, కొండలరెడ్డి, రోణంకి జగన్, ధన్రాజ్, ఆకుల వెంకటేష్, అబ్దుల్ రజాక్, చాంద్ సబ్, సుభాన్, ఎల్లం, నసీర్, కృష్ణ, రమేష్, బాలయ్య, అబ్దుల్ హమీద్, తులసి, సత్యానారాయణ, రాము, అస్లాం, షైక్ రఫిక్, ఆశు, మొయిజ్, కమల్, శ్రీధర్, తెరాస రాజు, శ్యామ్ సుందర్ రెడ్డి, నాగరాజు, చిన్న, మల్లేష్, రామ్ బాబు, మల్లేష్, మహబూబ్, నర్సింహా రెడ్డి, రాజయ్య, జుబైర్, కమ్మరి శ్రీను, సాయిరెడ్డి, అమరేందర్, విష్ణు, కళ్యాణ్ నాయక్, నర్సింహా, గోపాల్ నాయక్, రవీందర్ రెడ్డి, మురళి, యది, రాజు, డెనందం, సలీం, మొయిన్, నిజాం, అమీర్, పార్టీ కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



పాడుతా తీయగా టీ.వీ. కార్యక్రమం నుంచి విఖ్యాత గాయకుడు ఎస్.పీ.బాలసుబ్రహ్మణ్యం మార్గదర్శనంలో ఎదిగిన గాయనీగాయకులతో పాటు మరెందరో వర్ధమాన గాయకుల పాటలతో శ్రీ త్యాగరాయ గాన సభ సంగీత భరితమైంది. బాలసుబ్రహ్మణ్యం 77 వ జయంతి సందర్భంగా ఆయన అభిమాన గాయకులు దళం స్వర నీరాజనం పది గంటల పైగా సాగింది. గీతా మాధురి,శృతి,గాయత్రి,శ్రీదేవి, హారిప్రియ,రవివర్మ,శ్రీనివాస శర్మ, గోవింద్ ఆచార్య, హారి, శీతేజ ఇలా ఎందరో తమ గళా లతో మధురమైన పాటలు పాడారు. సంగీత దర్శకురాలు ఎం.ఎం. శ్రీలేఖ కూడా పాలు పంచు కున్నారు. నూతన సంస్థ డాక్టర్ ఎస్ పీ బి. సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ లోగోను శ్రీలేఖ అవిష్కరించి మాట్లాడారు.

ఎమ్మెల్సీ నవీన్ కుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు



నవతెలంగాణ-బాలానగర్

ఎమ్మెల్సీ నవీన్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్లు ఓల్డ్ బోయిన్పల్లి ముద్దం నరసింహ యాదవ్, బాలానగర్ ఆవుల రవీందర్ రెడ్డి, ఫతేనగర్ పండాల సతీష్ గౌడ్, బేగంపేట మహేశ్వరి తదితరుల కార్పొరేటర్లు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రే జంగయ్య, నియోజకవర్గం మైనార్టీ ప్రెసిడెంట్ ఏజాజ్ బాయ్, ఎస్సీ సెల్ ప్రసిడెంట్ బుర్రి యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కుర్మ నవీన్‌పుట్టినరోజు సందర్భంగా సోమవారం వారి నివాసంలో ఎమ్మెల్సీని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, భౌరంపేట్ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఈ కార్యక్రమంలో పి కరుణాకర్ రెడ్డి , రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుండిగల్



ఎమ్మెల్సీ నవీన్‌రావు పుట్టిన రోజు సందర్భంగా సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కేపి వివేకానంద్. కూకట్‌పల్లిలోని ఎమ్మెల్సీ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛఅందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..



నవతెలంగాణ-దుండిగల్

ప్రభుత్వ విప్, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు సోమవారం శంభీపూర్‌లోని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వివిధ శుభ కార్యాలకు రావాలని ఆహ్వాన పత్రికలను, తమ సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రాలు అం దజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతి నిధులు పార్టీ శ్రేణులు ప్రజలు తది తరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-దుండిగల్

బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్‌ను అరెస్టు చేయాలి

● ఎస్ఎఫ్ఐ డిమాండ్
● రెజ్లర్లకు మద్దతుగా నిరసన
నవతెలంగాణ-సిటీబ్యూరో



బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను వెంటనే అరెస్టు చేసి. కఠినంగా శిక్షించాలని ఎస్ఎఫ్ఐ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. సోమవారం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈసీఐఎల్‌లోని ఈ సంఘం కార్యాలయం వద్ద రెజ్లర్లకు మద్దతుగా నిరసన తెలిపారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు బ్యాగారి వెంకటేష్ మాట్లాడుతూ దేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకొచ్చిన రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడుతూ మహిళలను అగౌరవపర్చడం దుర్మార్గమన్నారు. ఈ విషయంపై పీఎం మోడీకి రెండేండ్ల క్రితమే క్రీడాకారులు విన్నవించిన కనీసం చర్యలు తీసుకోకపోవడం దారుణమని మండిపడ్డారు. బేటి బచావో బేటి పడావో అంటే మహిళలకు కనీసం రక్షణ కల్పించకుండా ఇబ్బందులకు గురి చేయడమేనా అని వెంకటేష్ ప్రశ్నించారు. దేశంలో క్రికెట్ క్రీడాకారులు, సినీరంగానికి చెందినవారు మద్దతు తెలుపున్నారని గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే బ్రిజ్ భూషణ్ పై చర్యలు తీసుకోవాలనీ, లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వంశీ, భగత్, సన్నీ, శివ , నాయకులు కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

రాజ్యాంగ సంస్కృతి ప్రజలకు చేరువ చేసే సాహిత్యం రావాలి

- సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్. వీ.రమణ



నవతెలంగాణ-కల్చరల్

నేటి సాహిత్యం రాశి లో మిన్నగా వాసి లో చిన్న గా ఐపోతోందని నాటి సాహిత్యం ప్రజలకు ప్రేరణ సందేశం అందించేదిగా ఉండేదని సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఎన్. వీ.రమణ అన్నారు. రాజ్యాంగ సంస్కృతిని ప్రజలకు చేరువ చేసే విధంగా సాహిత్య రావాల్సిన అవసరం ఉందని ఇనాక్ ఆ దిశ గా అంబెడ్కర్ అణగారిన వర్గాలకు కల్పించిన హక్కుల పై అవగాహన కలిగించే సాహితీ సేద్యం చేస్తున్నారని ప్రశంసించారు. తెలుగు విశ్వవి ద్యాలయం లోని ఎన్. టీ.ఆర్. కళా మందిరంలో ప్రముఖ సాంస్కృతిక సంస్థ యువ కళా వాహిని నిర్వహణ లో ప్రముఖ సాహితీవేత్త శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం విశ్రాంత ఉపాధ్యక్షుడు ఆచార్య కొలకలూరి ఇనాక్ జీవన సాఫల్య పురస్కారం స్వర్ణ కంకణ ప్రదానోత్సవం సభ జరిగింది. ముఖ్య అతిథిగా జస్టిస్ రమణ స్వర్ణ కంకణం ఇనాక్ ముంజేతికి ధారణ చేయగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విశ్రాంత ప్రధాన కార్యదర్శి కాకి మాధవ రావు ప్రశంసా పత్రం, పూర్వ మంత్రి మండలి బుధ ప్రసాద్ శాలువా మాలలతో సత్కరించారు. అనంతరం జస్టిస్ రమణ మాట్లాడుతూ పేద అణగా రిన కుటుంబం నుంచి కన్నీళ్లు, తిరస్కారాలు, వివక్షతల మధ్య తల్లి ప్రేమ ప్రేరణ తో ఉన్నత స్థాయికి ఎదిగిన ఇనాక్ సాహిత్యం నిత్య సంఘర్షన, సాంఘీక ఆర్థిక అసమానత లపై సంధించిన అస్త్రాలని అభినందించారు. ఇనాక్ చెప్పుకొన్నట్టుగానే ఆయన అక్షరాలే ఆయన అశ్రువులు అని అభివర్ణిం చారు. తెలుగు గ్రంధీకం నుంచి వ్యవహారిక భాష గా మార్పు చెందుతున్న తరుణం లో ఇనాక్ సాహిత్య సృష్టి జరిగిందని జస్టిస్ రమణ గుర్తు చేశారు అధ్యక్షత వహించిన ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కే.వీ.రమణ మాట్లాడుతూ ఇనాక్ ఎస్వీ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుని గా సామర్థ వంతం గా పనిచేశారని గుర్తు చేశారు. ఒక సాహితీ మూర్తి కి స్వర్ణ కంకణ బహుకరణ అరుదు అని అట్టి అరుదైన కార్యక్రమం చేపట్టిన సారిపల్లి కొండలరావు సహృదయత తెలుపుతోందని కొనియాడారు సారిపల్లి కొండలరావు సభను ప్రారంభించగా కాకి మాధవ రావు, వోలెటి పార్వతీశం, బుద్ధ ప్రసాద్ లు ఇనాక్ ప్రతిభను వివరించారు లంక లక్ష్మి నారాయణ స్వాగతం పలికిన కార్యక్రమానికి తొలుత మిత్ర, సురేఖ,వినోద్ బాబు తదితరులు పాడిన పాటలు ఆకట్టుకున్నాయి

వినాయక్ నగర్ డివిజన్‌లో
విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు

- రోడ్డు ఆక్రమిత
- నిర్మాణాలకు టౌన్ ప్లానింగ్ అధికారులు ఊతమిస్తున్నారని ఆరోపణలు



నవతెలంగాణ- నేరేడ్ మెట్

మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలు విచ్చల విడిగా కొన సాగుతున్నప్పటికీ పట్టించుకునే నాథుడే లేడు. ముఖ్యంగా వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని జెకె కాలనీలో రోడ్డు ఆక్రమిత నిర్మాణం చేపడుతున్న పట్టిం చుకునే నాథుడే కరువయ్యాడు. అక్రమ నిర్మాణాలపై ఎన్ని ఫిర్యాదులు వచ్చినా తమకేమీ పట్టనట్లు మల్కాజిగిరి సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు వ్యవహరిస్తు న్నారని విమర్శలు వెల్లువెత్తుతు న్నాయి. వినాయక్ నగర్ డివిజన్ పరిధి లోని పలు కాలనీలలో అక్రమ భవన నిర్మాణాలు టౌన్ ప్లానింగ్ అధికారుల అండ దండలతో యదేచ్ఛగా కొనసా గుతుందని బహిరంగ ఆరోప ణలు వినపడుతున్నాయి. అధికారులే అక్రమ నిర్మాణదారులకు అండగా నిలుస్తుండడం విమర్శలకు దారి తీస్తోంది. దీంతో అక్రమ నిర్మాణాలకు సంబంధించి ఎన్ని ఫిర్యాదులు చేసినా ప్రయోజనం లేకుండా పోతుందని, వీటికి సంబంధించి సర్కిల్ కార్యాలయంలో ఏ ఒక్క అధికారి కూడా స్పందించలేని పరిస్థితులు నెలకొన్నాయన ఫిర్యాదు దారులు అధి కారుల తీరు పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలు పర్యవేక్షించి చర్యలు తీసుకోవాల్సిన అధికారులు పట్టించుకోక పోవడంలో అంతర్యమేమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు సిబ్బంది పెద్దఎత్తున చేతివాటాన్ని ప్రదర్శించ డం వల్లే చర్యలు తీసుకోవడంలో విముఖత వ్యక్తం చేస్తున్నారని ఆరోపణలున్నాయి. రోడ్డు ఆక్రమించి తమ ఇష్టమొచ్చినట్లు బహుళ అంతస్థుల భవనాలు నిర్మించుకుంటున్నా అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇంత జరుగుతున్న సర్కిల్,జోనల్ కార్యాలయాల ఉన్నతాధి కారులు కూడా ఎందుకు స్పందించడం లేదని స్థానికులు నిలదీస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల జీహెచ్ఎంసీ ఆదా యానికి కూడా గండిపడుతోందని స్థానికులు వాపోతున్నారు. అక్రమ నిర్మాణదారుల వద్ద టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులకు పెద్ద ఎత్తున ముడుపులు ముడుతున్నాయని, దీంతో సర్కిల్ కార్యాలయంలో ఒక్క అధికారి కూడా స్పందించని దుర్భర పరిస్థితులు నెలకొన్నా యని పలువురు ఆరోపిస్తున్నారు.

-చైన్ మెన్లదే రాజ్యం...!

మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో చైన్ మెన్ లదే ఇష్టారాజ్యంగా మారింది.వీళ్ళు ఆడిందే ఆట పాడిందే పాటగా మారింది. ముడుపులు ముట్ట చెబితే చాలు. టౌన్ ప్లానింగ్ నిబంధ నలను తుంగలో తొక్కి భవన యజమానులు వారికనుకూ లంగా అక్రమ నిర్మాణాలు కొనసాగిస్తున్నారంటే చైన్ మెన్ ల అండదండలే అన్నది బహిరంగ రహస్యం. క్షేత్ర స్థాయిలో టౌన్ ప్లానింగ్ అధికారులు పర్యటించక పోవడం వల్లనే సర్కిల్ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలు ఊపందుకు న్నాయని ,అవి చైన్ మెన్ లు, అధికారుల అవినీతికి కేరాఫ్ అడ్రస్ మారాయని విమర్శలు వినపడుతున్నాయి. అక్రమ నిర్మాణాలను గుర్తించి నోటీసులు ఇవ్వవలసిన చైన్ మెన్ లు వాళ్లతో చేతులు కలిపి లంచాలు తీసుకొని కనీసం నోటీసులు కూడా ఇవ్వకుండా మేనేజ్ చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారని విమర్శలు వస్తున్నారు ఈ విషయమై జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలపై చర్యలు చేపట్టడంతో పాటు అవినీతిపరుల భరతం పట్టాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయంపై నవతెలంగాణ విలేకరి టౌన్ ప్లానింగ్ అధికారులను వివరణ కోరగా మొత్తం న్యాక్ ఇంజనీర్స్ టాస్క్‌ఫోర్స్ వారు చూసుకుంటున్నారని సమాధానం ఇచ్చారు.



శాసన మండలి సభ్యులు కె. నవీన్ రావు పుట్టిన రోజు సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్‌తో కలిసి బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

నవతెలంగాణ -కాప్రా

తెలంగాణ తొలి తరం సాహితీ కళాకారుడు కేశవ దాసు

- చైర్మెన్ జీ. దేవీ ప్రసాద్



నవతెలంగాణ -కల్చరల్

కొత్తగూడెం ప్రాంతం లోని పల్లెలో పుట్టిన చందాల కేశవ దాసు తెలుగు నాట సాహితీ సినీ నాటక రంగాల్లో ఎదిగిన తొలి తరం కళా కారుడు అని బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ జీ. దేవీ ప్రసాద్ అన్నారు. శ్రీ త్యాగరాయ గాన సభ లోని కళా సుబ్బారావు కళా వేదిక పై గాన సభ నిర్వహణ లో జరుగుతున్న శతాబ్ది పూర్వ మహనీయులు యాదిలో భాగంగా చందాల కేశవ దాసు యాది లో పేరిట సంస్మరణ సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న దేవీ ప్రసాద్ మాట్లాడుతూ కేశవ దాస్ నాటక కర్తగా నటుడు గా కవి గానే కాక తెలంగాణ నైజాంకు వ్యతిరేకం గా పోరాట యోధుడు గా సంస్కరణ ఉద్యమ శీలిగా పేరు పొందారన్నారు. ఆయన ప్రతిభకు రావలసిన గుర్తింపు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సాహితీ వేత్త తంగిరాల చక్రవర్తి మాట్లాడుతూ పౌరాణిక నాటకాలకు పరాబ్రహ్మ పరమాత్మ ప్రారంభ ప్రార్ధన గీతం కేశవ దాసు రాసిందే నన్నారు. తెలుగు సినిమా తొలి పాటల రచయిత కేశవ దాసు కనక తార నాటకం నాటి సామాజిక నేపథ్యంను ప్రతిబింబిస్తుందన్నారు. గాన సభ అధ్యక్షుడు కళా జనార్దన మూర్తి అధ్యక్షత వహించిన సభలో రాష్ట్ర వికలాంగుల సంస్థ జాతీయ నాయకుడు కొల్లి నాగేశ్వర రావు పాల్గొనగా చక్రపాణి వందన సమర్పణ చేశారు



కంటోన్మెంట్‌లో కేంద్ర మంత్రి పర్యటన

నవతెలంగాణ-కంటోన్మెంట్

యూపీఏ పరిపాలనలో దేశ ఆర్థిక పరిస్థితి అగమ్యగోచరంగా మారి ప్రపంచంలోని చివరి ఐదు దేశాలలో భారత్ ఒక్కటిగా నిలిచిందని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి తెలిపారు. కంటో న్మెంట్ ప్రాంతంలోని సమస్యలు తెలుసు కునేందుకు కేంద్ర మంత్రి సోమవారం విచ్చే శారు. ఈ మేరకు నామినేటెడ్ సభ్యుడు రామ కృష్ణ ఆధ్వర్యంలో ఆయన కార్యక్రమానికి ముందు కంటోన్మెంట్ వర్క్ షాప్ వద్ద నిర్మాణం లో ఉన్న ఉమెన్స్ వర్కింగ్ హాస్టల్లో పరిశీలిం చారు జరుగుతున్న ఇతర అభివృద్ధిని రామకృష్ణ ను అడిగి అనంతరం క్లాసిక్ గార్డెన్ లో బీజేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బీజేపీ మల్కాజిగిరి పార్లమెంటరీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 2008 నుండి 2014వరకు దేశంలో స్థిరత్వం లేని ప్రభుత్వం, అధికారం ఒకరి చేతులో, అధికారాలు మరొక్కరి చేతులో ఉండడం పరిపాలనలో పారదర్శకత, జవాబు దారీతనం లేకపోవడం కారణంగా దేశం దివాలా తీసిందని పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రపంచ మంతా భారత్ వైపు చూస్తుందని తెలిపారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బీజేపీ మహంకాళి జిల్లా అధ్యక్షుడు శ్యాంసుందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కాగా కేంద్రమంత్రి కి ఈ సందర్భంగా కంటోన్మెంట్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రతినిధులు ఉద్యోగులకు ఇండ్ల పట్టాలు ఇవ్వాలని, కారుణ్య ఉద్యోగాల నియామకం చేయాలని కోరారు. అలాగే పలువురు మహిళలు అనేక సమస్యల పైన కేంద్రమంత్రికి వినతి పత్రాలు అందజేశారు.

నేడు కరెంటు పోతే ఆశ్చర్యం..

- ఎమ్మెల్యే దానం నాగేందర్



నవతెలంగాణ -బంజారాహిల్స్

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఖైరతాబాద్ నియోజకవర్గంలో సోమవారం అన్ని విద్యుత్ కార్యాలయాల్లో, ట్రాన్స్కో భవనంలో ఉత్సవాలు నిర్వహించారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ తెలంగాణ సీఎండి ప్రభాకర్ రావు,రకుమా రెడ్డిలను సత్కరించి అనంతరం ప్రసంగించారు. ఒకప్పుడు విద్యుత్తు రావాలని ఎదురుచూసే ప్రజలు నేడు విద్యుత్తు పోయిందంటే ఆశ్చర్యపడే విధంగా 24 గంటల విద్యుత్తును ప్రజలకు అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు జూబ్లీహిల్స్ డివిజన్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్, సోమాజిగూడ కార్పొరేటర్ సంగీత యాదవ్,వెంకటేశ్వర కాలనీ డివిజన్ మన్నే కవిత,గ్రంధాలయ చైర్మన్ ప్రసన్న వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు..!

- అధికారులు, పాలకులు పట్టించుకోవడం లేదని ఆరోపణలు



నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

కోట్ల రూపాయలు విలువచేసే ప్రభుత్వ భూమి లో యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా అధికారులు ,పాలకులు పట్టించుకోవడం లేదని నాగారం మున్సిపల్ ప్రజలు పేర్కొంటున్నారు. నాగారం మున్సిపాల్టీ 7 వ వార్డు పరిధిలోని నాగారం నుండి చర్లపల్లి కి వెళ్లేదారిలో సర్వే నంబర్ 291లో ప్రభుత్వ భూమి ఉంది. పక్కన ఉన్న పట్టా భూమి సర్వే నంబర్ వేసుకుని ప్రభుత్వ భూమిలో

కొందరు దర్జాగా స్థలం ఆక్రమించి యద్దేచ్ఛగా అక్రమ నిర్మాణం చేపడుతున్నట్టు ఆరోపణలు వస్తున్నాయి. ప్రభుత్వ భూములను కాపాడాలని ఓవైపు ప్రభుత్వ యంత్రాంగం ఎంత చెప్పినా తమకు ఎవరైనా ఫిర్యాదు చేస్తేనే స్పందిస్తామన్నట్లుగా రెవెన్యూ యంత్రాంగం వ్యవహరిస్తుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని పక్క సర్వే నెంబరు వేసి నిర్మాణాలు చేపడుతున్న మున్సిపల్ అధికారులు కానీ , రెవెన్యూ యంత్రాంగం స్పందిం చడం లేదని అంటున్నారు. దాదాపు కోటి రూపాయల విలువైన ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అవుతోందని వారు చెబుతున్నారు. మున్సిపల్ అధికారులు , రెవెన్యూ యంత్రాంగం కబ్జా గురవుతున్న ప్రభుత్వ భూమిని కాపాడి భవిష్యత్తు అవసరాల కోసం కేటాయించాలని ప్రజలు కోరుతున్నారు. 291 సర్వే నెంబర్ లో కొంత స్థలాన్ని విద్యుత్ శాఖ అధికారుల కార్యాలయానికి కేటాయించారు. రోడ్డు కు పక్కన మిగులు ఉన్న భూమిలో అక్రమార్కులు నిర్మాణాలు చేపట్టడం ప్రభుత్వ భూమి కబ్జా చేయడమేనని స్థానికులు పేర్కొంటున్నారు. అక్రమార్కులు కబ్జా చేసి నిర్మాణం చేస్తున్న ప్రభుత్వ భూమిని రెవిన్యూ అధికారులు , మున్సిపల్ అధికారులు కాపడాల్సిందిగా ప్రజల కోరుతున్నారు.



ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు సోమవారం ఎమ్మెల్సీ నవీన్ రావును వారి నివాసంలో కలిసి పుట్టినరోజు శు భాకాంక్షలు తెలిపారు. కార్పొరేటర్ రావుల శేషగిరి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ,గాజులరామారం డివిజన్ పార్టీ అధ్యక్షులు విజయ్ రామ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుండిగల్



హైదరాబాద్ కోకాపేట్‌లో సోమవారం జరిగిన బీఆర్ఎస్ పార్టీ నూతన భవన శంకుస్థాపన కార్యక్రమంలో సీఎం కేసీఆర్ తో కలిసి పాల్గొన్న ప్రభుత్వ విప్, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుండగల్

బిజినెస్



ఎస్‌బీఐ ఐదో స్టార్టప్ బ్రాంచ్ ప్రారంభం

హైదరాబాద్ : దేశంలోనే అతిపెద్ద విత్త సంస్థ ఎస్‌బీఐ తన ప్రత్యేకమైన ఐదవ స్టార్టప్ బ్రాంచ్‌ను హైదరాబాద్‌లో తెరిచింది. మాదాపూర్ సమీపంలో ఏర్పాటుచేసిన ఈ శాఖను సోమవారం ఎస్‌బీఐ చైర్మెన్ దినేష్ ఖారా లాంచనంగా ప్రారంభించారు. స్టార్టప్‌ల అన్ని రకాల అవసరాలను తీర్చేలా ఈ బ్రాంచీని రూపొందించామని దినేష్ ఖారా తెలిపారు. కొత్త శాఖ ఏర్పాటు సందర్భంగా స్టార్టప్ ఔత్సాహికవేత్తలతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగాల కల్పనలో కీలక పాత్ర పోశిస్తున స్టార్టప్‌ల పట్ల తాము అంకితభావన్ని కలిగి ఉన్నామన్నారు. ఈ శాఖ స్టార్టప్ విత్త, విత్తయేతర అవసరాలను తీర్చనున్నాయని వెల్లడించారు. మరిన్ని యూనికర్న్‌ల వృద్ధికి మద్దతును అందించనుందన్నారు. ఈ సందర్భంగా కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్)లో భాగంగా నాలుగు సంస్థలకు రూ.50 లక్షల చొప్పున అందించారు.

వారంలో రూ.80వేల కోట్ల డిపాజిట్లు

- బ్యాంక్‌ల్లో రూ.2వేల నోట్ల జమ

న్యూఢిల్లీ : రూ.2వేల నోట్లను ఉపసంహరించుకుంటున్నట్టు ఆర్‌బీఐ ప్రకటించిన వారం రోజుల్లోనే రూ.80,000 కోట్ల విలువ చేసే ఈ పెద్ద నోట్లు బ్యాంక్‌ల్లో జమ అయ్యాయి. ఈ కరెన్సీ మార్పిడికి నాలుగు నెలలు సమయం ఉండటంతో రూ.3.6 లక్షల కోట్ల మొత్తం కూడా తిరిగి బ్యాంక్‌లకు రావొచ్చని ఆ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఆర్‌బీఐ గణంకాల ప్రకారం.. రూ.2వేల నోట్ల డిపాజిట్లతో మే 26 నాటికి దేశంలోని మొత్తం నగదు చెలామణి రూ.34.41 లక్షల కోట్లకు తగ్గింది. వచ్చే కొన్ని వారాల్లో మరింత తగ్గొచ్చని అంచనా. తమ వద్ద రూ.14,000 కోట్ల డిపాజిట్లు, రూ.3,000 కోట్ల విలువ చేసే రూ.2వేల నోట్ల మార్పిడి జరిగిందని ఎస్‌బీఐ చైర్మెన్ దినేష్ ఖారా ఇటీవల తెలిపారు. పెద్ద నోట్లు మొత్తం తమ వద్ద రూ.80వేల కోట్ల మేర డిపాజిటు అయ్యే అవకాశం ఉందని ఆ బ్యాంకింగ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. మొత్తం కరెన్సీలో 10-15 శాతం వరకు రూ.2వేల నోట్లు వాటా కలిగి ఉన్నాయి.

కియా సెల్టోస్ ఐదు లక్షల యూనిట్ల అమ్మకాలు

న్యూఢిల్లీ : కియా ఇండియాకు చెందిన ఎస్‌యూవీ సెల్టోస్ కేవలం 46 నెలల్లో ఐదు లక్షల యూనిట్ల అమ్మకాల మైలురాయిని చేరినట్టు వెల్లడించింది. ఆగస్ట్ 2019లో భారత్‌లో తమ ప్రయాణాన్ని ప్రారంభించినట్టు ఆ కంపెనీ తెలిపింది. స్వల్ప కాలంలోనే రికార్డ్ అమ్మకాలతో దేశంలో గర్వకారణంగా నిలిచినట్టు పేర్కొంది. ఇది వినియోగదారుల నమ్మకం, మనస్సును దోచుకుందని అభిప్రాయపడింది. మిడిల్ ఈస్ట్, ఆఫ్రికా, మధ్య దక్షిణ అమెరికా, మెక్సికో, ఆసియా పసిఫిక్ ప్రాంతం సహా సుమారు 100 విదేశీ మార్కెట్స్‌కు ఎగుమతి చేస్తున్నట్టు తెలిపింది.

బజాజ్ ఫైనాన్స్‌తో టయోటా కిర్లోస్కర్ ఒప్పందం

బెంగళూరు : బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు టయోటా కిర్లోస్కర్ మోటార్ (టీకేఎం) వెల్లడించింది. టయోటా వాహనాన్ని కొనుగోలు చేసే ప్రక్రియను మరింత సౌకర్యవంతంగా, వినియోగదారులకు అందుబాటులోకి తీసుకురావడానికి, మెరుగైన రిటైల్ ఫైనాన్స్ ఎంపికలను అందించడానికి ఈ భాగస్వామ్యం దోహదం చేయనుందని తెలిపింది. బజాజ్ ఫినాన్స్ తమ ఖాతాదారులకు సమగ్ర ఆర్థిక పరిష్కారాలను అందించడానికి ముందుకు వచ్చిందని వెల్లడించింది. దేశంలోని 89 కీలక ప్రదేశాలలో ఫినాన్సింగ్ సేవలను అందించనుందని పేర్కొంది.

భారత్‌లో వర్జిన్ అట్లాంటిక్ విస్తరణ


బెంగళూరు : భారత్‌లో తన సేవలను విస్తరిస్తున్నట్టు విమానయాన సంస్థ వర్జిన్ అట్లాంటిక్ వెల్లడించింది. లండన్ హీత్రూ నుండి బెంగళూరుకు రోజువారీ విమానయానంతో వినియోగదారులకు గతంలో కంటే ఎక్కువ ఎంపికలను అందిస్తోన్నట్లు తెలిపింది. 2019 నుండి వర్జిన్ అట్లాంటిక్ భారత్‌లో తమ సామర్థ్యాన్ని 250 శాతం పెంచినట్టు పేర్కొంది. బ్రిటన్, భారత్ మధ్య ప్రతీ ఏడాది దాదాపు 500,000 సీట్లను అందిస్తూ.. దేశం పట్ల తమ నిబద్ధతను చాటుతున్నట్టు తెలిపింది. వర్జిన్ అట్లాంటిక్ 2023 అక్టోబర్ 28వ తేదీ నుంచి లండన్ హీత్రూ నుంచి దుబాయ్ వరకు సీజనల్ శీతాకాల సేవలను, 2024 జూన్ 3వ తేదీ నుండి మాంచెస్టర్ నుండి లాస్ వెగాస్ వరకు సీజనల్ సమ్మర్ సర్వీస్, 2022 మే 13వ తేదీ నుండి సావో పాలోకు రోజువారీ సేవలను ప్రారంభిస్తున్నట్టు ప్రకటించింది.

స్టోన్‌లామ్ నుంచి వినూత్న ఆర్కిటెక్చరల్ ఉత్పత్తులు

హైదరాబాద్ : ఇంటీరియర్‌లలో మూడు మిల్లీమీటర్ సన్నని స్లాబ్‌ల కోసం భారతదేశంలో మార్కెట్ లీడర్‌గా ఉన్న స్టోన్‌లామ్ ఆర్కిటెక్చరల్ మెటీరియల్స్ పరిశ్రమలో విప్లవాత్మక మార్పులను తీసుకొస్తున్నట్టు వెల్లడించింది. అత్యాధునిక మూడు మిల్లీమీటర్ల సన్నని పింగాణీ స్లాబ్‌లతో, హోటళ్లు, వాణిజ్య ప్రాంగణాలు, నివాస సముదాయాలు, హాస్పిటాలిటీ ప్రదేశాలలో సహా విస్తృత శ్రేణి భవనాలలో బాహ్య ఫసడ్స్ క్లాడింగ్ కోసం స్టోన్‌లామ్ విభిన్నమైన పరిష్కారాన్ని అందిస్తుందని స్టోనెక్స్ గ్రూప్ మార్కెటింగ్ చీఫ్ సుశాంత్ పాఠక్ తెలిపారు. ఈ స్లాబ్‌లు ఆల్గే, శిలీంధ్రాలు, మోల్డ్, బ్యాక్టీరియా పెరుగుదలకు నిరోధకతను కలిగి ఉంటయని, థర్మల్ షాక్‌కు విశేషమైన ప్రతిఘటనను ప్రదర్శిస్తాయన్నారు.

అస్సాం ప్రభుత్వంతో 3F ఆయిల్ పామ్ భాగస్వామ్యం..

నవతెలంగాణ-హైదరాబాద్ :దేశంలోనే అతిపెద్ద సమగ్రమైన ఆయిల్ పామ్ ప్లాంటేషన్ ప్రాసెసింగ్ కంపెనీ, 3F ఆయిల్ పామ్, అస్సాం రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి ఈరోజు నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్ - ఆయిల్ పామ్ (NMEO-OP) కింద ఆయిల్ పామ్ యొక్క ప్లాంటేషన్ వేడుకను నిర్వహించింది. గౌరవనీయులైన అస్సాం వ్యవసాయ మరియు ఉద్యానవన శాఖ మంత్రి శ్రీ అతుల్ బోరా సమక్షంలో, బోకనాల, బాగినడి బ్లాక్, లఖింపూర్ వద్ద ఈ కార్యక్రమం జరిగింది. అస్సాం వ్యవసాయ శాఖ, జిల్లా పరిపాలన, లఖింపూర్ మరియు 3F ఆయిల్ పామ్ అస్సాంలో NMEO-OP కింద మొదటి ఆయిల్ పామ్ ప్లాంటేషన్‌గా గుర్తించబడ్డాయి. ఈ కార్యక్రమం ద్వారా వ్యవసాయ కమ్యూనిటీలను ఉద్ధరించడం మరియు వంట నూనెలలో భారతదేశం యొక్క స్వావలంబనకు దోహదం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. ఇది ఆయిల్ పామ్ ప్లాంటేషన్ రంగం అభివృద్ధి మరియు పురోగతికి ప్రభుత్వ నిబద్ధతను నొక్కి చెబుతుంది



'మార్గదర్శి' నిధుల దారి మళ్లింపు కేసుపై సుప్రీంలో విచారణ

న్యూఢిల్లీ : మార్గదర్శి చిట్ ఫండ్స్ నిధుల దారి మళ్లింపు కేసుపై సుప్రీం కోర్టు విచారణ చేపట్టింది. ఈ కేసులో సంస్థ యజమానులు, ఉద్యోగులకు వ్యతిరేకంగా ఎలాంటి చర్యలు తీసుకోవద్దన్న తెలంగాణ హైకోర్టు ఉత్తర్వుల పై స్టే ఇవ్వాలని ఏపీ ప్రభుత్వం పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌ను సోమవారం సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ అనిరుధ్ బోస్, జస్టిస్ రాజేష్ బిందాల్ విచారణ జరిపారు. హైకోర్టు ఉత్తర్వులపై స్టే ఇవ్వాలన్న అభ్యర్థనను పరిశీలన చేస్తామన్న సుప్రీంకోర్టు.. మార్గదర్శి చిట్‌ఫండ్స్ సహా ప్రతివాదులకు కోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను జూలై 18కి వాయిదా వేసింది. అంతవరకూ తెలంగాణ హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులన్నీ అమల్లో ఉంటాయని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది.

వచ్చే ఐదేండ్లలో... 100 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి

రూ. 50 వేల కోట్ల టర్నోవర్

- 4 వేల మెగావాట్ల విద్యుదుత్పత్తి
- 8 కొత్త గనులు...
- దశాబ్ది ఉత్సవాల్లో సింగరేణి లక్ష్యాలు వెల్లడించిన సీఎమ్‌డీ ఎన్ శ్రీధర్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

సింగరేణి కాలరీస్ సంస్థ గడచిన 9 ఏండ్లలో అద్భుత ప్రగతి సాధించిందనీ, అదే ఒరవడిని కొనసాగిస్తూ వచ్చే ఐదేండ్ల లక్ష్యాలను నిర్ధారించుకున్నామని ఆ సంస్థ సీఎమ్‌డీ ఎన్ శ్రీధర్ తెలిపారు. వచ్చే ఐదేండ్లలో వంద మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి, 4 వేల మెగావాట్ల థర్మల్ విద్యుదుత్పత్తి, 8 కొత్త గనులు ప్రారంభించి రూ. 50 వేల కోట్ల టర్నోవర్ సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. హైదరాబాద్ సింగరేణిభవన్‌లో సోమవారం సింగరేణి ఉత్సవాలను ఆయన ప్రారంభించారు. తెలంగాణ అమరవీరులు, సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్‌కు నివాళులు అర్పించారు. తెలంగాణ తల్లి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత సంస్థ సాధించిన ప్రగతిని వివరించారు. ఇతర రాష్ట్రాల్లోకీ సంస్థ విస్తరిస్తున్నదని తెలిపారు. ఒడిశా రాష్ట్రంలో చేపట్టిన నైనీ బ్లాక్ నుంచి ఈ ఏడాది బొగ్గు ఉత్పత్తి ప్రారంభిస్తున్నామనీ, వచ్చే ఏడాది నుంచి 10 మిలియన్ టన్నుల బొగ్గును అక్కడ ఉత్పత్తి చేస్తామన్నారు. వ్యాపార విస్తరణలో భాగంగా ఇప్పటికే 1,200 మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రాన్నీ, 224 మెగావాట్ల సోలార్ విద్యుత్తును కూడా రాష్ట్ర అవసరాలకు అందిస్తున్నా మన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉద్యోగులు, అధికారులకు సన్మానం చేశారు. ఎస్‌సీడబ్ల్యుఏ విభాగంలో డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీమతి సీహెచ్ నాగమణి, సెక్యూరిటీ గార్డు ఉబయదుల్లా, అధికారుల విభాగంలో డీజీఎం చక్రధర్‌రావు, ఎస్వోఎం కష్టాచారిలను సన్మానించారు. ఈ సందర్భంగా రూపొందించిన డాక్యుమెంటరీ, ప్రగతి పుస్తకంతో పాటు ప్రముఖ కవి, సింగరేణి ఉద్యోగి జయరాజు రాసిన గీతాన్ని సీఎమ్‌డీ ఆవిష్కరించారు.

ప్రపంచ సమస్యల పరిష్కారానికి అంతర్జాతీయ సహకారం అవసరం

కేంద్ర మంత్రి భగవంత్ ఖుబా

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఆరోగ్యపరంగా ప్రపంచం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అంతర్జాతీయ సహకారం అవసరమని కేంద్ర రసాయనాలు, ఎరువులశాఖ మంత్రి భగవంత్ ఖుబా తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లో నిర్వహించిన మూడవ జీ 20 ఇండియా హెల్త్ వర్కింగ్ గ్రూప్ సమావేశంలో ఆయన ప్రారంభోపన్యాసం చేశారు. పరిశోధన - అభివృద్ధి భాగస్వామ్యం కోసం అంతర్జాతీయ ఆరోగ్య సంస్థలు, వాటాదారులు పరస్పర సమన్వయంతో పని చేయాలని సూచించారు. అప్పుడే వనరుల కేటాయింపు సులభమవుతుందని చెప్పారు. నిధులు, వైద్య సరఫరాలు, సిబ్బంది, సమాచారం వంటి వనరులను ప్రభావవంతంగా, సమర్థవంతంగా పంపిణీ చేసేందుకు అవకాశం ఉంటుందని వివరించారు. కార్యక్రమంలో నీతిఆయోగ్ సభ్యులు (ఆరోగ్యం) డాక్టర్ వి.కె.పాల్, కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి, ఐసీఎంఆర్ డీజీ డాక్టర్ రాజీవ్ బహల్, ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఏఐ) సీఈవో జి.కమల వర్ధనరావు, కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ అదనపు కార్యదర్శి లవ్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

పురపాలనలో పౌరభాగస్వామ్యం

అప్పుడే సత్ఫలితాలు సాధ్యం

- ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో మంత్రి కేటీఆర్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

పురపాలనలో పౌరభాగస్వామ్యం పెరిగితేనే సత్ఫలితాలు సాధ్యమవుతాయని రాష్ట్ర పురపాలక, ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి కే తారకరామారావు అన్నారు. పర్యావరణ పరిరక్షణలో తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో ఉన్నదని సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్మెంటల్ సంస్థ తెలిపిందని వివరించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సోమవారంనాడిక్కడి అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఆస్కీ)లో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తొమ్మిదేండ్ల క్రితం హైదరాబాద్ నగరం గురించి, రాష్ట్ర భవిష్యత్తు గురించి, పాలనా దక్షత గురించి అనేక అనుమానాలు వ్యక్తం అయ్యాయనీ, కానీ నేడు రాష్ట్రం దేశానికే దిక్సూచిగా నిలిచిందని చెప్పారు. హైదరాబాద్ నగరం గ్లోబల్ సిటీగా మారాలంటే మరింత శ్రమించాల్సి ఉందన్నారు. ఆ దిశగా తమ ప్రభుత్వం పనిచేస్తున్నదని తెలిపారు. పురపాలనలో ఆస్కీ తమతో కలిసి పనిచేస్తున్నదనీ, మంచి సలహాలు, సూచనలు ఇస్తున్నదని ప్రసంసించారు. "ఇల్లు మాత్రమే నాది. నగరం నాది కాదు" అనే బాధ్యతా రాహిత్యం ప్రజల్లో ఉన్నన్ని రోజులు ఎన్ని నిధులు ఖర్చుపెట్టినా నగరం సంపూర్ణంగా మారదని మంత్రి అభిప్రాయపడ్డారు. అందుకే పురపాలనలో పౌరుల భాగస్వామ్యాన్ని తప్పనిసరి చేయాలనీ, అప్పుడే మార్పు సాధ్యమవుతుందన్నారు. రెడ్యూస్, రీసైకిల్, రీయూజ్ అనే ట్రిపుల్ ఆర్ మంత్ర ఉన్నదనీ, దాన్ని విస్తృతంగా ఆచరణలోకి తీసుకురావాలని చెప్పారు. రాష్ట్రంలో భారీ ఎత్తున మొక్కలు నాటి, వాటిని కాపాడుకునేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేశామనీ, ప్రతి గ్రామానికి ఒక నర్సరీ పెట్టి, చెట్ల పెరుగుదలకు అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకున్నామన్నారు. పట్టణ, పంచాయతీరాజ్ చట్టంలో గ్రీన్ బడ్జెట్ ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రజల అవసరాల మేరకు ప్లాస్టిక్ ప్రత్యామ్నాయలు అందుబాటులోకి వచ్చిన వెంటనే పూర్తిస్థాయిలో ప్లాస్టిక్ నిషేధించడం సాధ్యమవుతుందని వివరించారు. డ్రై రిసోర్సెస్ సెంటర్ల ద్వారా మహిళా సంఘాలు గౌరవప్రదమైన ఆదాయాన్ని పొందుతున్నాయనీ, రాష్ట్రంలో ఈ సెంటర్ల ద్వారా రూ.6 కోట్లకు పైగా ఆదాయాన్ని స్వయం సహాయక సంఘాలు అర్జించాయని తెలిపారు. హైదరాబాద్ నగరంలో ఉత్పత్తి అయ్యే వెట్ వేస్ట్ ద్వారా దాదాపు రూ.200 కోట్లకు పైగా ఆదాయం వస్తున్నదని చెప్పారు. నగరం పెరుగుతున్న కొద్దీ చెత్త సేకరణతో పాటు దాన్ని రీసైకిల్ చేసే వ్యవస్థలు మరింత పెరగాల్సిన అవసరం ఉన్నదని అభిప్రాయపడ్డారు. హైదరాబాద్ నగరంలో మరో రెండు కన్‌స్ట్రక్షన్ మేనేజ్‌మెంట్ అండ్ రీసైకిల్ ప్లాంట్లను నెలకొల్పనున్నట్టు తెలిపారు. పురపాలికల్లో చెత్త నుంచి గ్యాస్ వెలికితీసి వంటకి, వాహనాలకు ఉపయోగించే కార్యక్రమాలను త్వరలో ప్రారంభించనున్నామన్నారు. 141 పురపాలికల్లో 178 కోట్ల రూపాయలతో బయో మైనింగ్ ప్రారంభించామనీ, మానవ వ్యర్థాల నిర్వహణ ప్లాంట్లను కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. వంద శాతం వృధా నీటిని రీసైకిల్ చేస్తున్న నగరంగా త్వరలో హైదరాబాద్ నిలుస్తుందన్నారు. సోలార్ ఉత్పత్తిలో దేశంలో రెండో స్థానంలో ఉన్నామని చెప్పారు. కార్యక్రమంలో ఆస్కీ చైర్మెన్ కే పద్మనాభయ్య, డైరెక్టర్ వీ శ్రీనివాసచారి, సీడీఎమ్ఏ డైరెక్టర్ డాక్టర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్‌నెట్ ప్రతి ఒక్కరి ప్రాథమిక హక్కు!

- కేఎఫ్ఓఎన్ ప్రాజెక్టు ప్రారంభించిన పినరయి విజయన్
- 20 లక్షల కుటుంబాలకు ఉచిత ఇంటర్‌నెట్

తిరువనంతపురం : దేశంలో ఇంటర్‌నెట్‌ను ప్రాథమిక హక్కుగా గుర్తించిన మొట్టమొదటి రాష్ట్రం కేరళ సోమవారం ప్రతిష్టాత్మకమైన కెఎఫ్ఓఎన్ (కేరళ ఫైబర్ ఆప్టిక్ నెట్‌వర్క్) ప్రాజెక్టును ప్రారంభించింది. డిజిటల్‌పరంగా గల తేడాలను రూపుమాపి, రాష్ట్రం లోని దారిద్ర్య రేఖకు దిగువున గల కుటుంబాలన్నిం టికీ ఉచితంగా ఇంటర్‌నెట్ సౌకర్యాన్ని కల్పించేం దుకు ఈ ప్రాజెక్టు ఉద్దేశించబడింది. దేశంలో సామాజిక, రాజకీయ అభివృద్ధికి కేరళ రాష్ట్రం ఇప్పటికే ఒక ప్రామాణికతను నిర్దేశించింది. తాజాగా దేశ డిజిటల్ పరివర్తనలో కూడా ముఖ్యమైన మైలురాయిని చేరుకుంది. 30వేలకు పైగా ప్రభుత్వ సంస్థలకు విశ్వసనీయమైన, భద్రతతో కూడిన ఇంటర్‌నెట్ అనుసంధానతను అందించడం ఈ ప్రాజెక్టు లక్ష్యంగా వుంది. పరిమితి లేని కమ్యూని కేషన్ సౌకర్యాలు అందించడం, ఈ-ప్రభుత్వ సేవల ను మరింత సమర్ధవంతంగా అందచేయగలగడం కూడా లక్ష్యాలుగా వున్నాయి. ఇది కాకుండా అదనంగా, ఆర్థికంగా వెనుకబడిన దాదాపు 20 లక్షల కుటుంబాలకు ఉచితంగా ఇంటర్‌నెట్ సదుపా యాన్ని అందజేయడమే కాకుండా, అవసరమైన డిజిటల్ సాధనాలతో, అవకాశాలతో వారికి సాధికారతను కెఎఫ్ఓఎన్ కల్పిస్తోంది.

ప్రజల కలల సాకారం :సీఎం విజయన్

ఈ ప్రాజెక్టును ప్రారంభించిన అనంతరం ముఖ్యమంత్రి పినరయి విజయన్ ప్రసంగించారు. కెఎఫ్ఓఎన్ ప్రారంభంతో ఎన్నాళ్లగానో ప్రజలు కన్న కల నెరవేరిందని, పైగా ఎల్‌డీఎఫ్ ఇచ్చిన హామీ సాకారమైందని తెలిపారు. బాధ్యతాయుతమైన పాలనకు ఇది మరొక ఉదాహరణ అని వ్యాఖ్యానిం చారు. అన్ని కుటుంబాలకు, ప్రభుత్వ కార్యాలయా లకు బ్రాడ్‌బ్యాండ్ ఇంటర్‌నెట్ అందడమే ఈ ప్రాజెక్టు లక్ష్యమని చెప్పారు. దారిద్ర్య రేఖకు దిగువున గల 20లక్షల కుటుంబాలకు ఉచిత ఇంటర్‌నెట్ సదు పాయం అందుతుందని, మిగిలినవారికి సబ్సిడీ రేట్లకు ఇస్తామని చెప్పారు. ఇప్పటికే 17,412 ప్రభుత్వ కార్యాలయాలకు, 2105 ఇళ్లకు ఇంటర్‌నెట్ ఇచ్చారు. కోవిడ్ అనంతర కాలంలో కొత్త రకమైన పని సంస్కృతి ఆవిర్భవించిందని విజయన్ పేర్కొన్నారు. ఇంటి నుంచి పనిచేయడం, ఇంటికి సమీపంలో పని చేయడం, ఇంటికి దూరంగా పని చేయడం వంటి వర్కింగ్ పద్ధతులు సర్వసాధారణ మయ్యాయి. మన యువత ఇంటర్‌నెట్ నుండి మరిన్ని ప్రయోజనాలు పొందాలంటే దేశంలో ప్రతిచోటా మరింత మెరుగైన ఇంటర్‌నెట్ సేవలు అందాలని అన్నారు. దీనికి కేఎఫ్ఓఎన్ ప్రాజెక్టు మంచి పరిష్కారమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

విద్యుత్ విజయాలు ముఖ్యమంత్రి కేసీఆర్ సృష్టే

మంత్రి జగదీష్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

విద్యుత్ విజయాలు ముఖ్యమంత్రి కేసీఆర్ సృష్టేనని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జి.జగదీష్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని సోమవారం హైదరాబాద్ రవీంద్రభారతిలో విద్యుత్ విజయాలపై నిర్వహించిన విద్యుత్ ప్రగతి సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాలంలో ఉద్యమించిన వారే...నేడు హారతులు పడుతున్నారని చెప్పారు. విద్యుత్ విజయాలకు వినియోగదారులే న్యాయనిర్ణేతలని అన్నారు. తెలంగాణ ఏర్పడితే చీకట్లు కమ్ముకుంటాయన్న సీమాంధ్ర పాలకుల అపోహలను పటాపంచలు చేశారని మంత్రి గుర్తుచేశారు. కార్యక్రమంలో రెడ్కో చైర్మన్ సతీష్ రెడ్డి, ఇంధన శాఖా ప్రత్యేక కార్యదర్శి సునీల్ శర్మ తదితరులు మాట్లాడారు.

ప్రజాసమస్యలను బీఆర్ఎస్ సర్కారు పక్కదారి పట్టిస్తుంది

మహిళల పట్ల నిర్లక్ష్యం

- రాజస్థాన్ కాంగ్రెస్ ఎమ్మెల్యే కృష్ణ పూనియా

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం ఆర్భాటపు ప్రచారాలతో ప్రజా సమస్యలను పక్కదారి పట్టిస్తున్నదని కాంగ్రెస్ నేత, రాజస్థాన్ కాంగ్రెస్ ఎమ్మెల్యే కృష్ణ పూనియా విమర్శించారు. మహిళల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని చెప్పారు. సోమవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్, ఎమ్మెల్యే సీతక్క, కార్పొరేటర్ విజయారెడ్డితో కలిసి ఆమె విలేకర్లతో మాట్లాడారు. తెలంగాణ ప్రజలు ఏం సంతోషంగా ఉన్నారని దశాబ్ది ఉత్సవాలు చేస్తున్నారని ప్రశ్నించారు. పేపర్ లీకేజీని పక్కదారి పట్టిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ఏం తప్పు చేసిందని బంగాళాఖాతంలో కలపాలని కేసీఆర్ అంటున్నారో అర్థం కావడం లేదన్నారు. 2014లో ఏర్పడిన బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క మహిళకు కూడా మంత్రివర్గంలో స్థానం కల్పించలేదన్నారు. మహిళలపై దాడులు పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో చైన్ స్నాచింగ్, సైబర్ దాడులు ఎక్కువయ్యాయని విమర్శించారు.



మద్యాన్ని నియంత్రించడంలో సీఎం కేసీఆర్ ప్రభుత్వం విఫలమైందన్నారు. తెలంగాణలో ఇప్పటి వరకు మహిళలకు కొత్త పింఛన్లు ఇవ్వలేదని చెప్పారు. కల్యాణలక్ష్మి పథకంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కమీషన్లు తీసుకుంటున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటై కాంగ్రెస్ అధికారంలోకి రాకుండా అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు. ధరణి పోర్టల్ వల్ల రైతులకు ఎదురవుతున్న ఇబ్బందులను కేసీఆర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించాలని కోరారు. వీఆర్వో వ్యవస్థను తీసేసి కేసీఆర్ రెవెన్యూ వ్యవస్థను భ్రష్టుపట్టించారని సీతక్క విమర్శించారు. క్రీడాకారులను డబ్ల్యూఎఫ్ఐ మాజీ అధ్యక్షులు బ్రిజ్‌భూషణ్ ఇబ్బంది పెట్టినా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. ఒలింపిక్ గేమ్స్‌లో పతకాలు గెలిచిన క్రీడాకారులను కేంద్రం గౌరవించడం లేదని చెప్పారు.

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ధరణి రద్దు : మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ధరణి పోర్టల్‌ను రద్దు చేస్తామని మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ చెప్పారు.ధరణి తెచ్చి పెడుతున్న చిక్కులతో రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వడగండ్ల వానతో నష్టపోయిన రైతులకు రూ.10వేల నష్టపరిహారాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌పై సీఎం కేసీఆర్ నిర్మల్ లో చేసిన వ్యాఖ్యలను కిసాన్ కాంగ్రెస్ జాతీయ నేత కోదండ రెడ్డి ఖండించారు. మద్యం కుంభ కోణంలో కూరుకుపోయిన ఎమ్మెల్సీ కవితను రక్షించేందుకు సీఎం కేసీఆర్ కాంగ్రెస్‌పై విమర్శలు చేస్తున్నారని పార్టీ సీనియర్ ఉపాధ్యక్షులు జి నిరంజన్ ఎద్దేవా చేశారు.

టీపీసీసీ లింగ్విస్టిక్ మైనార్టీ విభాగం చైర్మెన్‌గా ప్రేమలత

టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి అనుమతిమేరకు కాంగ్రెస్ లింగ్విస్టిక్ మైనార్టీ విభాగం చైర్మెన్‌గా ప్రేమలత అగర్వాల్‌ను నియమిం చారు. ఈమేరకు సోమవారం పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ ప్రకటనలో పేర్కొన్నారు.

రక్షణ రంగంలో పారిశ్రామిక సహకారానికి ప్రణాళిక సిద్ధం !

- వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేసుకోవడంపై భారత్, అమెరికా రక్షణ మంత్రుల చర్చలు

న్యూఢిల్లీ : అత్యంత ఉన్నత సాంకేతికత రంగాల్లో సహకారం దిశగా రాబోయే ఐదేండ్లలో విధానపరమైన దిశను నిర్దేశించగల రక్షణ రంగ పారిశ్రామిక సహకారానికి ఒక ప్రణాళికను భారత్, అమెరికా సోమవారం రూపొందించాయి. అలాగే కొత్త సాంకేతికతల సహ అభివృద్ధి, సహ ఉత్పత్తికి గల అవకాశాలను కూడా గుర్తించాలని నిర్ణయించాయి. ప్రస్తుతం భారత్‌లో పర్యటిస్తున్న అమెరికా రక్షణ మంత్రి లాయిడ్ ఆస్టిన్, రాజ్‌నాథ్ సింగ్ మధ్య జరిగిన సమావేశంలో ఈ అంశాలు చర్చకు వచ్చాయి. ఈ నెలాఖరులో ప్రధాని మోడీ అమెరికాలో పర్యటిస్తున్న నేపథ్యంలో ఆస్టిన్ పర్యటన జరుగుతోంది. సరఫరా చైన్‌లను నిర్మించడానికి గల మార్గాలను కూడా ఇరువురు మంత్రులు అన్వేషించారు. కొత్త సాంకేతికతలను కలిసి అభివృద్ధిపరచడానికి, ప్రస్తుతమున్న అలాగే కొత్త సాంకేతిక వ్యవస్థలను కలిసి ఉత్పత్తి చేయడానికి అవకాశాలను ఇరు పక్షాలు అన్వేషిస్తాయని రక్షణ మంత్రిత్వ శాఖ విడుదల చేసిన ప్రకటన పేర్కొంది. ఇరు దేశాలకు చెందిన రక్షణ స్టార్టప్‌ల మధ్య సహకారాన్ని మరింత పెంచేందుకు కూడా ఆలోచిస్తున్నాయి. ఈ లక్ష్యాలను సాధించే దిశగా ఇరు పక్షాలు కలిసి రక్షణ రంగ పారిశ్రామిక సహకారానికి ఒక ప్రణాళికను ఆమోదించాయని ఆ ప్రకటన తెలిపింది. రాబోయే ఐదేళ్లలో దిశా నిర్దేశాన్ని ఈ ప్రణాళికే రూపొందిస్తుంది. ద్వైపాక్షిక రక్షణ సహకార అంశాలపై గణనీయంగా ఇరు పక్షాలు చర్చలు జరిపాయి. ముఖ్యంగా పారిశ్రామిక సహకారాన్ని బలోపేతం చేయడానికి గల మార్గాలను గుర్తించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాయి. ఆదివారం సాయంత్రం సింగపూర్ నుండి రెండు రోజుల పర్యటన నిమిత్తం భారత్ వచ్చిన ఆస్టిన్‌కు తొలుత త్రివిధ దళాల గౌరవ వందనం లభించింది. వ్యూహాత్మక ప్రయోజనాలు, విస్తృత భద్రతా సహకారంతో సహా పలు రంగాల్లో రక్షణ రంగ సహకారాన్ని పెంపొందించడంపైనే చర్చలు కేంద్రీకృతమైనట్లు రాజ్‌నాథ్ సింగ్ ట్విట్టర్‌లో తెలిపారు. స్వేచ్ఛా, పారదర్శకమైన, నిబంధనలకు కట్టుబడి వుండే ఇండో-పసిఫిక్ ప్రాంతానికి భారత్-అమెరికా భాగస్వామ్యం చాలా కీలకమని ఆయన వ్యాఖ్యానించారు. మరిన్ని రంగాల్లో అమెరికాతో మరింత కలిసి పనిచేసేందుకు ఎదురుచూస్తున్నామని, తద్వారా తమ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని సంఘటిత పరుచుకుంటామని చెప్పారు.

19న హరితోత్సవం

- రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలి :పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈనెల 19న ప్రత్యేక హరితోత్సవం నిర్వహిస్తున్నట్టు అటవీ, పర్యావరణ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి చెప్పారు. సచివాలయంలో హరితోత్సవం పోస్టర్‌ను అటవీ శాఖ అధికారులతో కలిసి సోమవారం మంత్రి ఆవిష్కరించారు. తొమ్మిదేండ్లుగా హరితహారంలో భాగంగా అమలు చేస్తున్న ప్రత్యేక కార్యక్రమాలు, విజయాలను వివరించే రెండు పోస్టర్లను అటవీ శాఖ తయారు చేసింది. కోట్లాది మొక్కలు నాటడం, రహదారి వనాలు, పల్లె ప్రకృతి వనాలు, అర్బన్ పార్కుల ఏర్పాటు, అటవీ పునరుద్ధరణలో భాగంగా అడవుల పెంపకం కోసం చేపట్టిన కార్యక్రమాలను పోస్టర్లలో పొందుపర్చారు. దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ప్రతి గ్రామం, పట్టణం, ప్రభుత్వ కార్యాలయాల్లో హరితహారం విజయాలను ప్రదర్శించేందుకు అటవీ శాఖ ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్టు మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి వివరించారు. ఈనెల 19న హరితోత్సవం సందర్భంగానే తొమ్మిదో విడత హరితహారం ప్రారంభమౌతుందన్నారు. ప్రతి ఒక్కరూ పాల్గొని మొక్కలు నాటాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ ఏర్పాటు ఎంత ప్రత్యేకమో, రాష్ట్ర ఆవిర్భావం తర్వాత సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న పథకాలు అంతే విశిష్టతను కలిగి ఉన్నాయని వివరించారు. 33 శాతం పచ్చదనం సాధన కోసం అమలు చేస్తున్న తెలంగాణకు హరిత హారం జాతీయ స్థాయి ప్రశంసలు అందుకుంటున్నదని చెప్పారు. ఈ పథకానికి దక్కుతున్న ప్రతి అవార్డు, గుర్తింపులో అందరి భాగస్వామ్య ముందని అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పచ్చదనం పెంపునకు అందరూ పునరంకితం కావాలని మంత్రి పిలుపునిచ్చారు.

దరఖాస్తులలో వివరాలు సరిచేసుకోండి

- ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థులకు టీఎస్ఎల్‌పీఆర్‌బీ చైర్మెన్ విజ్ఞప్తి

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థులు తమ దరఖాస్తులలో ఏదైనా పొరపాటు ఉన్నా.. సరిదిద్దుకోవాలని రాష్ట్ర పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు చైర్మెన్ వి.వి శ్రీనివాస్‌రావు తెలిపారు. టీఎస్ఎల్‌పీఆర్‌బీకి చెందిన అధికారిక వెబ్‌సైట్‌లో అభ్యర్థుల దరఖాస్తులను పొందుపర్చటం జరిగిందనీ, ఆరో తేదీ నుంచి 8వ తేదీ వరకు అభ్యర్థులు ఏవేనీ మార్పులుంటే సరిదిద్దుకోవాలని ఆయన సూచించారు. ఈ సమయం మించితే మరోసారి అవకాశం ఇవ్వబోమని స్పష్టం చేశారు. అలాగే, తుది పరీక్షకు సంబంధించి కొందరు అభ్యర్థులు రీ కౌంటింగ్, రీవాల్యూయేషన్ కోసం దరఖాస్తు చేసుకున్నారనీ, ఎస్సై, కానిస్టేబుల్‌ల పోస్టులకు సంబంధించి మొత్తం 3,58,000 మంది తుది రాత పరీక్షను రాయగా అందులో 0.38 శాతం మంది అభ్యర్థులు ఇందుకోసం దరఖాస్తు చేసుకున్నారని ఆయన చెప్పారు. దీనికి సంబంధించిన ఫలితాలను మంగళవారం (6న) తమ అధికారిక వెబ్‌సైట్‌లో ఫలితాలను వెల్లడించనున్నామని తెలిపారు. కాగా, తుది రాత పరీక్షలో అర్హత సాధించిన ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థులు తమ కులధ్రువీకరణ పత్రాలతో పాటు ఇతర అవసరమైన పత్రాలను కూడా వెరిఫికేషన్ కోసం సిద్ధం చేసుకోవాలనీ, ఈ వెరిఫికేషన్ ఎప్పుడు ప్రారంభించేది త్వరలోనే ప్రకటిస్తామని ఆయన తెలిపారు.

జకార్తా రౌండ్ 10 - 2023 గులావిట్ జకార్తా ఇ-ప్రిక్స్ రిపోర్ట్ లో వెర్లిన్ విజయం

నవతెలంగాణ-హైదరాబాద్ : ఏబిబి ఎఫ్ఎస్ఐఏ ఫార్ములా ఈ ప్రపంచ ఛాంపియన్షిప్ ఇండోనేషియాకు తిరిగి రావడంతో జకార్తాలో వెర్లీన్ గెలిచాడు. గత సీజన్ అరంగేట్రం తరువాత జేక్ డెన్నిస్ రెండవ స్థానంలో నిలిచాడు, అయితే ప్రారంభ రేసు కదలిక కోసం వెర్లీన్లో నిరాశను మిగిల్చాడు. మాక్సిమిలియన్ గుంథర్ రేవు ఆదివారం జరిగే డబుల్-హెడర్లో రెండవ రేసుతో జకార్తా యొక్క సీరింగ్ హీట్లో మూడవ స్థానంలో నిలిచాడు. 2023 - గులావిట్ జకార్తా -ప్రిక్స్ డబుల్-హెడర్లో పాస్కల్ వెర్లీన్ యొక్క కూల్ అండ్ కలెక్ట్ చేసిన డ్రైవ్, అతని హ్యూయర్ పోర్స్చే ఫార్ములా టీమ్ను తిరిగి జట్ల ఛాంపియన్షిప్లో అగ్రస్థానానికి చేర్చింది

సోలార్ రూఫ్‌టాప్ ప్యానెల్‌లను ఏర్పాటు చేయనున్న వెస్ట్ లైఫ్ ఫుడ్‌వరల్డ్

నవతెలంగాణ-హైదరాబాద్ : ప్రపంచ పర్యావరణ దినోత్సవం 2023ని పురస్కరించుకుని, పశ్చిమ, దక్షిణ భారతదేశంలోని మెక్ డొనాల్డ్ రెస్టారెంట్‌ల యజమాన్యం మరియు నిర్వాహక సంస్థ అయిన వెస్ట్ లైఫ్ ఫుడ్‌వరల్డ్ లిమిటెడ్ (గతంలో వెస్ట్ లైఫ్ డెవలప్‌మెంట్ లిమిటెడ్) 2024 ఆర్థిక సంవత్సరంలో తన కొత్త మూడింట ఒక వంతు రెస్టారెంట్లలో రూఫ్‌టాప్ సోలార్ ప్యానెల్‌లను క్రమంగా అమర్చనుంది.. పునరుత్పాదక ఇంధన వినియోగాన్ని పెంచే సంస్థ లక్ష్యంలో ఈ చర్య ఒక భాగం. గత రెండేళ్లలో, వెస్ట్ లైఫ్ తో 19.58 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను ఆదా చేయడం ద్వారా 16,308 టన్నుల కార్బన్ పాద ముద్రను తగ్గించుకుంది. ఇది 749,086 మొక్కలను నాటడానికి సమానం. వెస్ట్ లైఫ్ పునరుత్పాదకేతర వనరులపై ఆధారపడటం తగ్గించడం, విద్యుత్‌ను ఆదా చేయడం, వందలకొద్దీ టన్నుల %జ్ఱ%2 విడుదలను తగ్గించడం దాని కార్యాచరణ సామర్థ్యాలకు మంచి సూచన. ఇది శీతోష్ణస్థితి మార్పుల ప్రమాదాన్ని తగ్గించడంలో మరింత సహాయపడుతుంది